
శ్రీదత్తాత్రేయ

తంత్రవిద్య




-బ్రహ్మశ్రీ యమ్.సత్యనారాయణ సిద్ధాంతి

దత్తాత్రేయ తంత్రవిద్య

రచన :
యమ్. సత్యనారాయణ సిద్ధాన్తి
జ్యోతిషాగమ వాస్తు పండిట్
శ్రీ విద్యా జ్యోతిష కేంద్రమ్,
H.No. 1-35-39, మల్లాదివారి వీధి.
నాజర్‌పేట, తెనాలి-522 201

ప్రకాశకులు :
మోహన్ పబ్లికేషన్స్
అజంతా హోటల్ ఎదురుగా, కోటగుమ్మం.
రాజమండ్రి - 533 101.



విషయ సూచిక

ఓమ్ శ్రీ శివాయ గురవే నమః!

ఉపోద్ఘాతము

శ్లో॥ ధర్మాణాం కామ మాశ్రయంతి కామ మర్థస్య సంస్థితం।

నతు ధర్మార్థ కామాని మోక్ష ప్రాప్తిశ్చ దుర్లభమ్॥

భారత భూమి- కర్మ భూమి! భారతీయులు- కర్మిష్ఠులు!! "ధర్మార్థ కామ-మోక్షములు" అనే చతుర్విధ పురుషార్థ సిద్ధికి- నిరంతరమును పాటు బడుచు, అందలి భాగములు గానే... ఎల్లరు కర్మల నాచరింపు చున్నారు. ధర్మ సిద్ధికి- వర్ణోచిత కర్మ కాండలను; అర్థ సిద్ధికి- వృత్తి-ఉద్యోగాది కర్మలను; కామ్య సిద్ధికి- యజ్ఞ, వ్రత, పూజ, జపాదులను; మోక్ష సిద్ధికి- తపో, యోగ, క్రతు కృత్యములను నెఱపుచు... నిత్య జీవితములో... కర్మలకు ప్రాధాన్యత నిచ్చుట వలన... భారతీయులు- 'కర్మాచరణాసక్తులు'గా పేరును పొంది యున్నారు.

"కామము" అనగా... కోరిక, ఇచ్ఛ, తలంపు! వీటి నాశ్రయించి ధర్మము నెలకొని యున్నది. కోరికలతో (కామముతో) నిండిన మనో చిత్తములు గలిగిన మానవులు- "సర్వే జనాః కాంచన మాశ్రయంతే" యను విధముగా అర్థము నాశ్రయించక తప్పదు. అందు వలన... కామము- అర్థము నాధారముగా గొని యున్నది. ఈ ధర్మార్థ కామములు లేక... మోదమునకు నిలువ తావు లేదు. ఇట్టి పురుషార్థ చతుష్టయ సమ్మిళిత మైన హిందూ సంస్కృతి యందు.... ప్రధానమై నట్టిది.... "మూడవ పురుషార్థ మగు కామ మ"ని చెప్పక తప్పదు. అందు వలననే... ఎన్ని గ్రంథములు రచింప బడినను, ఎందఱెందఱు పురాణోపన్యాసము లిచ్చినను... కామ ప్రాధాన్యత కొట్టవచ్చినట్లు కనిపిస్తూనే ఉంటుంది.

కలిలో.... మానవుల యొక్క 'కామితాభీష్టములు' నెఱవేఱుటకు సులభమైన మార్గముల ద్వారా పరమేశ్వరు డెన్నియో విధానములను తన శిష్యులకు సవిస్తరముగా దెలిపి, అవి... లోకము నందు ప్రచార మగు నట్లు

జేసినాడు. మానవుల అభీష్ట సిద్ధికి... 'ఈశ్వర వాణి' యొక "కల్ప వృక్ష మ"ని జెప్పక తప్పదు. ఈ విధముగా... శంకరు డెటింగించిన 'ఫల కామిక'మైన సిద్ధ విధానములు- నేడు 'తంత్రము'లుగా ప్రసిద్ధి నంది యున్నవి.

శ్లో॥ తంత్రాణా ముత్తమం జ్ఞేయం కామికానాం చ కామితం।
సద్య స్సిద్ధి మవాప్నోతి దత్త తంత్ర మితీరితమ్॥

మనుష్యుల కోరికలను- 'శీఘ్రము'గా సిద్ధింప జేయుటకు..... తంత్రములు 'ఉత్తమ మై'నవి. అందులో..... వెను వెంటనే ఫలించ గలవి..... "దత్తాత్రేయుల వారికి ఈశ్వరుడు బోధించిన తంత్రములు" యని పేర్కొన బడినవి. ఎందు కనగా.... ఇతర తంత్రముల యందు దెలుప బడని తంత్ర రహస్యములను కూడా... దత్త దేవుని కా పరమేశ్వరుడు బోధించి యుండుట వలన మరియు ఇందలి తంత్రములు- ఆచరణకు 'సులభ సాధ్యము'లుగా నుండుట వలన... 'దత్త తంత్రము'లు విశిష్టత్వము నందినవి.

సంస్కృత లిపి యందు... "దత్తాత్రేయ తంత్ర రహస్యము, దత్త తంత్ర పటలము" యను రెండు గ్రంథములు మాత్రము... కనిపించు చున్నవి. ఇంకను... 'దత్తాత్రేయు'ని పేరు మీద బహు గ్రంథము లున్నప్పటికీ... అవి యన్నియు మొదట సూచించిన రెండు గ్రంథముల యొక్క సార సంభూతమే అయి ఉన్నవి. షట్కర్మల యొక్క విధానములే గాక.... ఇంద్ర జాలములు, కౌతుకములు, రసవాద క్రియా విశేషములు, అరిష్ట పరిహారములు, అభీష్ట సిద్ధికి మార్గములు, శాంతిక-పౌష్టిక కర్మలు మొదలగు విషయము లెన్నియో సమగ్రముగా బోధించ బడినవి.

ముప్పది రెండు పటలము(అధ్యాయము)లుగా దెలుప బడిన అపార తంత్ర వాహిని యగు ఆ ఉద్గ్రంథములను తెలుగున ప్రచురించుట బహు వ్యయ-ప్రయాసలతో కూడిన పని ఐనను... "భారతీయుల పురాతన సంస్కృతీ విజ్ఞాన వైభవ మిట్టిది" అని నేటి నవ నాగరికులకు, పాశ్చాత్య వ్యామోహ పరులకు- "దెలియ జెప్ప వలె న"నెడు 'ఆకాంక్ష'తో... మూల గ్రంథముల కొఱకు ప్రయత్నించి, ఎట్టకేలకు... మన ప్రాచీన గ్రంథ భాండాగారములం

దా గ్రంథము లుండుట దెలిసి, మిక్కిలి ప్రయాసతో... వాటిని పరిశీలించితిని. కానీ... "ఆ గ్రంథస్థము లైన విశేష విషయములను- యథా తథముగా యనువదించిన... నేటి కాలమున పాఠకుల కర్థము గావ"ని దలంచి, అందలి ప్రతి విషయము నందునూ... సారవంతము లైనటువంటి వాటిని మాత్రమే స్వీకరించి, అన్ని 'విషయము'లను సమీకరింపుచూ... విధి-విధానములను సైతము దెల్పుచూ, గ్రంథస్థ విషయ భావార్థము ప్రస్ఫుటమగు రీతిగా మూల గ్రంథము నందలి సంస్కృత శ్లోకములను తెలుగు పాఠకులకు తేట తెలుగున సమకూర్చ గలిగి నాడను.

"జాగ్రదా సర్వ కాలేషు ప్రమాదో మపి ధీమతా" యను విధముగా... పండితులై, అన్ని వేళల యందును జాగ్రత్తను గలిగి, మెలకువగా తమ కార్యములను పూర్తి చేయు చున్నను... ఎక్కడో యొక చోట- విఘ్నమో? ప్రమాదమో?? వాక్య పూరణ శబ్దార్థ పద భంగమో వాటిల్లక తప్పదు. అట్టి వాటిని- 'ఉత్తమ గుణ సంస్కారము' గల వారు లెక్కింపక... భావములనే ప్రధానముగా గ్రహింపు చుండెదరు. అదే విధముగా... ఈ "దత్తాత్రేయ తంత్ర విద్య" యను గ్రంథము నందు.... భావ ప్రాధాన్యత కొఱకు కొన్ని తావులం దన్య గ్రంథముల యందలి- 'పద-శబ్దాదులను స్వీకరించి, స్వతంత్రముగా వ్యవహరించుట వలన... ఏవైన లోపములు దొరలినచో... విజ్ఞులైన పాఠకులు మన్నింతురు గాక!

మన 'జనప్రియ పబ్లికేషన్స్, తెనాలి-522 201' వారు "మరిన్ని ఉత్తమ గ్రంథములు ప్రచురించాలి" అని ఆశిస్తూ... ప్రియతము లైన పాఠక మహా శయుల వద్ద సెలవు తీసికొను చున్నాను................ ఇట్లు ....

మీ

—M. సత్యనారాయణ సిద్ధాంతి

కొన్ని ముఖ్య సూచనలు

మంత్ర, యంత్ర, తంత్రములు మూడును- పరస్పర సంబంధిత ములై యున్నప్పటికీ... తంత్రములు- స్వతంత్రించి, 'ఫలితము'లను కలిగించుటలో సమర్థములై యున్నవి. ఈ తంత్ర విద్యలు- కేవలము మనో నిగ్రహము, ఆత్మ స్థైర్యములపై ఆధారపడి; ఓషధులు, లోహ, పాషాణ, గైరిక ధాతువులు మొదలుగా గల వస్తు సంచయముల కలయిక వలన... సిద్ధిని కలుగ జేయు చుండుటచే... తంత్ర సాధకులు- సమయోచిత మైన బుద్ధి కుశలత, ఆలోచనా శక్తి, ధైర్య-సాహసములు గలవారై యుండుట... ఎంతేని అవసరము!

భౌతికముగా ఆలోచించి నప్పుడు... కొన్ని వృక్ష మూలికలు- అతి దుర్గమ ప్రదేశముల యందు తప్ప లభించవు. కొన్ని వృక్షములపై క్షుద్ర జీవములగు పెను బాములు, రాబందులు, గుడ్ల గూబలు, మండ్ర గబ్బలు మొదలగునవి నివాస మేర్పఱచు కొని ఉంటాయి. ముందు చూపు లేకుండ... అట్టి ప్రదేశములకు ఓషధీ పరిగ్రహణము కొఱ కేగిన... అనుకోని ఆపదల పాలు గావలసి వచ్చును. అదే విధముగా... కొన్ని ఓషధులను గైకొను నప్పుడు... వాటి స్పర్శ చేత; వాటి నుండి స్రవించు పాలు, సొన మొదలగునవి తగులుట వలన... అనేక శరీర వికారములు, బాధలు కలుగ గలవు. మరియు రస పాషాణాదులను కలుపు నప్పుడు, మర్దించు నప్పుడు... ప్రాణాపాయ ప్రదమైన విష వాయువులు జనించ గలవు. అట్టి అనూహ్య విషయముల యందు సాధకులు కడుంగడు జాగరూకులై యుండుట చాల ముఖ్యము!

జలస్థము లైన ఓషధుల కొఱకు- నీటిని సరిగా గమనించక నీటి యందు దిగ రాదు. కొన్ని సందర్భములలో... జలముల యందు కనిపించని ఊబి లుంటాయి. జల గర్భముల యందు 'సుడు' లుండి, ప్రమాదమును కలుగ జేయ గలవు. పొదలలో పయనించు నప్పుడు... మెలకువ చాల అవసరము! పొదల మాటున క్రూర జంతువులు, క్రిమి-కీటకాదు లుండ వచ్చును. పొదల యందు గల తేనె టీగలు కదలిన చాల ప్రమాదము!

ఓమ్ శ్రీ శివాయ గురవే నమః

దత్తాత్రేయ తంత్ర విద్య

ప్రథమ పటలము

తంత్ర విశేషములు

శ్లో॥ సిందూరా స్త్రినేత్రైః పృథుతర జఠరో హస్త పద్మం దధానం।

దంతం పాశాంకుశేష్ట్వా నురుతర విలస ద్బీజ పూరాభిరామం॥

బాలేందు ఖ్యాతి మౌళీ కరిపతి వదనా దాన పూర్ణార్ద్ర గండో।

భోగేంద్రై ర్భూషితాంగో ర్జయతు గణపతిం రక్త వస్త్రాంగ రాగః॥

శ్లో॥ జగ దుత్పత్తి కర్త్రేచ స్థితి సంహార హేతవే।

పాపానాం చ విముక్తాయ దత్తాత్రేయ నమోஉస్తుతే॥

సర్వ లోక హితంకరు డైన పరమేశ్వరుడు- తన భక్తుల 'హితము'ను గోరి, అనేకానేకము లైన మంత్ర-యంత్ర-తంత్ర రహస్యములను బోధించి యున్నాడు. పరమేశ్వర ప్రోక్తము లైన తంత్రములలో.... 'దత్తాత్రేయ తంత్రము' జగద్విఖ్యాతి నంది యున్నది.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల యొక్క అంశచేత... ఋషి దంపతు లైన అత్రి-అనసూయలకు సద్యో సంజాతు డైన దత్త దేవుడు- యోగ నిష్ఠాతుడై, సకల విద్యలను తన బాల్యము నందే గ్రహించ గలుగుటయే గాక; తాను గ్రహించిన... 'విద్యా రహస్యము'లను- లోకోప కారార్థమై ప్రకటించి, కారణ

జన్మ మైనాడు. 'దత్త భగవానుని లీల'లు- అత్యద్భుతములు! తన 'దివ్య' తపశ్శక్తితో.... పరమేశ్వరుని సాక్షాత్కరింప జేసికొని, ఆయన వలన.... అనేకము లైనట్టి- 'మంత్ర-యంత్ర- తంత్ర రహస్యము'లను దెలిసికొని, లోకమునకు వెల్లడించిన సద్ గురు మూర్తి! అందు వలననే... ఆ దివ్య పురుషుని "గురు దత్తాత్రేయుడు" అని సంబోధించుట జరిగినది.

దత్తాత్రేయు డనుగ్రహించిన విద్యలలో.... మంత్ర పునశ్చరణా విధులు, యంత్ర ప్రస్తారోద్దీపనా పద్ధతులు, తంత్ర సాధనా మర్మములు- అనేకములు గలవు. ముఖ్యముగా... మానవులకు- కలి యుగములో.... సర్వ సిద్ధులను చేకూర్చి; శీఘ్ర ఫల ప్రదములై, 'అభీష్ట సిద్ధి' నివ్వ గలవి... 'తంత్ర సాధన'లై యుండుట వలన.... 'అతి ముఖ్యము' లైన కొన్ని తంత్రములను దెలియ జేయు చున్నాము.

శ్లో॥ యంత్రం మంత్ర సమాయుక్తం మంత్రం తంత్రైశ్చ శోభితం।
మంత్ర యంత్ర విహీనాస్తు తంత్రం సిద్ధికరం భవేత్॥

(ద॥ తం॥ ర॥)

యంత్రములు- మంత్ర గర్భితములై నప్పుడే... ఫల సిద్ధి నివ్వ గలవు. మంత్రములు- 'తంత్ర' సమ్మిళితములై నప్పుడే.... ఫలించ గలవు. కానీ.... తంత్రములు మాత్రము... మంత్ర, యంత్రములతో నిమిత్తము లేకుండా.... అప్పటి కప్పుడే... 'అభీష్ట సిద్ధి'ని చేకూర్చ గలవు. యంత్రము- 'ఇచ్ఛా శక్తి'కి చిహ్నము! మంత్రము- 'జ్ఞాన శక్తి'కి సంకేతము! తంత్రము- 'క్రియా శక్తి'కి మూలము! ఇట్టి శక్తి త్రయాత్మకమైన కామ్య విద్యలో... క్రియా శీలత కలిగిన తంత్రములు స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి, సాధకుల కందుబాటునం దుండుట వలన... విశిష్టత్వము నంది యున్నవి.

యోగ్యతలే-అయోగ్యతలు

శ్లో॥ శాంతో వినీతః శుద్ధాత్మా శ్రద్ధవాన్ ధారణ క్షమః।
సమర్థశ్చ కులీనశ్చ ప్రాజ్ఞః సచ్చరితో ధనీ॥
దేవ తోపాసక శ్శాంతో విషయే ష్వతి నిస్పృహః।
అనిద్రశ్చ సముద్యోగీ బుద్ధిమాన్ పరతోష కృత్॥

"శాంతము, పరిశుభ్రము, సద్భావనలు గల హృదయము; శ్రద్ధ, దేని నైనను..... గ్రహించ గలిగి, జ్ఞాపక ముంచు కొన దగిన శక్తి; ఓర్పు, సమర్థత, నేర్పు, ఉత్తమ గుణములు, సుదూర దృష్టి, మంచి ప్రవర్తన, ధన సమృద్ధి, దేవతోపాసన, విషయములు (అనగా... సంసార సంబంధము లైనమోహ-ప్రేమానుబంధములు), అరిషడ్వర్గములు మొదలైన వాటిని వదలి వేయుట (వాటి యందు ధ్యాస లేకుండుట); అధిక కాలము- నిద్ర జెందుట మాని, స్వల్ప నిద్ర కలిగి యుండుట; కార్యములం దుత్సాహము, ధైర్యము, వాక చక్యము కలిగి యుండుట; యోచనా శక్తి, ఇతరులు సంతోషించు విధముగా సంభాషించి చరించుట" యను విషయములు ఎవరి యందు మూర్తీభవించి యుండునో... అట్టి వారే ఈ విద్యలను సాధన చేయుట కర్హులు!

శ్లో॥ క్రోధీ కుష్ఠీ మహా రోగీ మలినో నిర్ఘృణో జడః।
బుద్ధి హీనో నిందకశ్చ లోలుపో విషయాతురః॥
దాంభికో గర్వ సంయుక్తః పాపాత్మా దుష్ట చారిణః।
ఘాతీ పర ద్రోహ కర్తా పర ద్రవ్యాప హారకః॥
అజితాత్మా వేద బాహ్యః పర దార రతస్సదా।
పర దోషారోప కశ్చ కృపణశ్చా జితేంద్రియః॥
వేద దేవ ద్విజానాం చ యతి తీర్థ గవామపి।
సూర్య చంద్ర వహ్ని ర్ద్వేష్టా యోగ్యతా నతు సాధకే॥

"కోపమును కలిగి యుండుట, కుష్ఠు, క్షయ, అపస్మారము మొదలగు దీర్ఘ రోగములు; మలినముగా నుండుట, దయ లేక పోవుట, మూర్ఖత్వము, దుష్ట తలంపులు, ఇతరులను దూషించుట; నిరంతరము... స్త్రీల యందు, వారి సాంగత్యము నందు ధ్యాసను కలిగి యుండుట, అరిషడ్వర్గములను- గలిగి యుండుట; ప్రగల్భములు పలుకుట; గర్వము, పాప బుద్ధి, ఇతరుల కపకారము-ద్రోహము చేయుట; హింసా ప్రవృత్తి, ఇంద్రియ నిగ్రహత్వము- లేకుండుట; అతి నిద్ర, బద్ధకము, చాపల్యము, వ్యభిచారాసక్తులను కలిగి యుండుట, వేద విరుద్ధములు ఐన పనుల నాచరించుట, సురాపానము, దొంగ బుద్ధిని కలిగి యుండుట, ఇతరులపై దోషారోపణ లొనర్చుట, తన్ను తాను గొప్పగ పొగడు కొనుట, కఠినత్వము; వేద-వేదాంగములను, దేవతలను, బ్రాహ్మణులను, యతులను, శాస్త్రములను- తిరస్కరించుట, నిందించుట; సూర్య-చంద్రులు, అగ్ని- వీరి యందు ద్వేష భావమును కలిగి యుండుట" అను గుణములు గల వారు- ఈ తంత్ర విద్యా సాధనకు 'యోగ్యత' లేని వారై, అనర్హు లగు చున్నారు.

సదా బ్రహ్మ చర్యము, సత్య వాక్పాలన, బుద్ధి సూక్ష్మత, సర్వ భూత దయా పరత్వము, సహనము, గురు-దేవతా-పితరుల యందు... భక్తి-శ్రద్ధలు, వినయ-వివేకములు గలిగిన ఉత్తము లెవ్వ రైననూ... ఈ విద్యా సాధనకు ఉపక్రమించిన- ఫల సిద్ధి నంద గలరు. తద్విరుద్ధ ధర్మములు గల వారి కీ విద్య "సిద్ధింప ద"ని దత్త వచనము!

గురుని ఆవశ్యకత

శ్లో॥ గురు ర్బ్రహ్మా గురు ర్విష్ణు ర్గురు ర్దేవో మహేశ్వరః।
న గురో రధికః కశ్చిత్ త్రిషు లోకేషు విద్యతే॥

సృష్టి-స్థితి-లయముల కాధార భూతులు- త్రిమూర్తులు! అట్టి బ్రహ్మ-విష్ణు-మహేశ్వరుల యొక్క సమిష్టి తేజమే- గురువు! సద్ గురువున కన్నా నధికులు- మూడు లోకముల యందునను లేరు. కావున... ఏ విద్యలను సాధించు వారి కైనా గురువు- చాల అవసరము! గురువు లేని విద్య- "అడవిన గాచిన వెన్నెల" వంటిది.

"ఆచార్యః ప్లావితా తస్య జ్ఞానం ప్లవ ఇహోచ్యతే"

అని తెలియ జేయు చుండుట వలన... "విఘ్నములు, అజ్ఞానములు" యను అనేక అలలతో కూడిన విద్యా సాగరము నందు "జ్ఞానము"అనునది తెప్ప వంటిది. దానిని నడిపించు వాడు- గురువు! కావున... గురువు యొక్క అనుగ్రహమును పొందిన వాడు- ఏ విద్యలయం దైనను... శీఘ్ర సిద్ధి నంద గలడు. అదియను గాక...

శ్లో॥ దేశి కాజ్ఞా వినా దత్త స్వేష్ట క్రియాం కరోతియః।

తంత్రస్య తస్య తేజాంసి హరతే భైరవః స్వయమ్॥

(ద॥ తం॥ ర॥)

"గురువు యొక్క ఆజ్ఞ లేకుండా (గురూపదేశము లేకుండా...) తనకు ఇష్ట మైన విధముగా(పుస్తకములను జూచి గానీ, ఇతరుల వలన విని గానీ) ఈ 'తంత్ర క్రియ'లను చేసిన యెడల..... అందలి శక్తిని, సాధకునిలో నిబిడీ కృత మైన తేజమును- భైరవుడు హరించ గలడ"ని దత్త దేవునికి ఈశ్వరుడు చెప్పినట్లు దెలియు చున్నది.

శ్లో॥ సిద్ధ్యంతి సర్వ కార్యాణి గురు శుశ్రూషయా ప్రియే।

యద్య దాత్మ హితం వస్తు ర్లభ్యతే నాత్ర సంశయః॥

గురుని యందు- నిర్మల మైన భక్తి గలిగి, శుశ్రూష యొన గూర్చిన... కోరిన కోరికలు తప్పక సఫలీ కృతములు కాగలవు. గురువు అనుగ్రహము లభించిన యెడల... 'చింతామణి' వలె- ఇహ లోకపు సుఖములు (కామ్య ములు), కల్ప వృక్షము వలె- స్వర్గ లోక సుఖములును లభ్యము కాగలవు.

శ్లో॥ అనేక శాస్త్ర బహు వేది తవ్యం

అల్పశ్చ కాలో బహవశ్చ విఘ్నాః

తత్సార భూతం సముపాసి తవ్యం

హంసో యథా క్షీర మివాంబు మిశ్రమ్॥

ఈ లోకము నందు... తెలిసికో దగినవి, అనుభవ నిదర్శనములలో... ఆచరణీయముగా నుండ దగినవి నైన విద్యా మర్మము లనేకము లున్నవి. కానీ... కాలము మాత్రము... బహు కొలది గానే యున్నది. అందునా... అనేక విఘ్నములు కలుగు చుండ గలవు. కావున... హంస- పాల యందలి నీటిని విడ గొట్టి, పాలను మాత్రమే గ్రహించు విధముగా... గురు దత్త మైన విద్యలను మాత్రమే సాధన యొనర్చిన... వెను వెంటనే ఫలించ గలవు. ఎందు వలన యనగా... అంతకు పూర్వము- గురు వీ విద్యలను అనుభవ పూర్వకముగా గ్రహించి యుండి, తన శిష్యునికి- 'సులభ సాధ్యము' లైన విధానములను ఉపదేశించుట వలన... సాధన తేలిక కాగలదు.

మంత్రములు-వాటి ఆవశ్యకత

తంత్రములు- బహుముఖముగా నున్నవి. ఏ తంత్రమున కైనను... మంత్రము యొక్క ఆవశ్యకత లేకపోయి నప్పటికీ... కొన్ని సందర్భములలో తంత్రమునకు ఆధార భూతము లైన- వస్తువులను, ఓషధులను- శక్తి వంత మొనరించుటకు... మంత్రములు ప్రాధాన్యత వహించి యున్నవి.

తంత్ర శాస్త్రమునకు సంబంధించి నంత వఱకు... మంత్రములు ఐదు విధములుగా పేర్కొనబడినవి. అవి :

1] అధిష్ఠాధీన మంత్రములు :-

ఇవి... తంత్ర ప్రక్రియలకు సంబంధించిన ఓషధులు, వస్తువులు, విశేషములయం దధివసించి యుండు దేవతలకు సంబంధించినవి. ఇవి... ఆ దేవతా ప్రసన్నత కొఱకు ఉపయోగ పడు చుండ గలవు.

2] ఉచ్చాటన మంత్రములు :-

ఇవి... ఓషధుల యందు ఆవహించి యున్న... వ్యతిరేక శక్తులను, విఘ్నములను పాఱ ద్రోలుటకు నిర్దేశింప బడి యున్నవి.

3] దిగ్బంధన మంత్రములు :-

ఇవి... ఓషధుల యందు గల సహజ శక్తిని- ఆ ఓషధి నుండి దాటి పోకుండా చేయుట కుపకరించ గలవు.

4] జీవికా మంత్రములు:-

ఇవి... ఓషధుల యందు, ఇతర వస్తువుల యందు నిబిడీకృత మైన- స్వతః శక్తిని ఉద్దీపింప జేసి, సాధనకు అనుకూల మొనర్చుట కుద్దేశింప బడి యున్నవి.

5] రక్షా మంత్రములు :-

భూమ్యంతరిక్ష మహోత్పాతముల వలన కలిగెడు- అనే కానేక దుష్ట శక్తుల నుండి, దుర్నిమిత్తముల నుండి, అద్భుత దర్శనముల నుండి సాధకుని రక్షింప గలవి.

ఈ మంత్రములు- క్రియా సందర్భములను యనుసరించి... ఆ యా తావుల యందు సూచింప బడి యున్నప్పటికీ... వీటిని ఉపయోగించ దగు విధానము. పలుకవలసిన పద్ధతి మొదలగు విషయములను 'గురు దేవు'ని వలన తెలిసికొని, సందర్భోచితముగా నుపయోగించు కొనుట యుక్తము!

తంత్రము లన్నియు... సాక్షాత్ పరమేశ్వరుని ముఖ కమలము నుండి భాషింప బడినవి. వీటి అన్నింటికీ మూలము, గురువు- ఆ పరమేశ్వరుడు! అందు వలన... ప్రణవ యుక్త మైన 'పంచాక్షరీ మంత్రము'ను- ప్రతి దినము జపించుట చాల అవసరము! 'ఈశ్వరాను గ్రహము' లేనిదే... ఈప్సితములు నెఱ వేఱుట దుర్లభము!

పై విధము గానే... ఈ తంత్రాల కధి దేవత- దత్తాత్రేయుల వారు! వారిని నిత్యము స్మరించి, పూజించుట సాధకుని కర్త వ్యము! తంత్ర విద్యల యందు... శీఘ్ర సిద్ధిని కలిగించే దత్తాత్రేయ మంత్రము నుపదేశము నంది, క్రమ బద్ధముగా జపించని వారికి- తంత్ర విద్యలు సిద్ధించవు. దత్తాత్రేయుని మంత్రము- బహు గొప్పది. దీనిని... నిత్యము అనుష్ఠింపుచూ... యెల్ల వేళల యందున- మానసికముగా మనన మొనర్చు చుండినచో... వాక్శుద్ధి, బుద్ధి ప్రకాశము, ఆత్మ శక్తి, ధైర్యము, బ్రహ్మ తేజము, శత్రు నాశనము, తంత్ర సిద్ధి చేకుఱ గలవు.

దేశ-కాల-పాత్రతలు

దేశము

మంత్ర-యంత్ర- తంత్ర శాస్త్రముల నభ్యసించెడి వారు (సాధకులు)- ముఖ్యముగా... 'దేశ-కాల-పాత్రత'లను- గుర్తించ వలసి యున్నది. తంత్ర విద్యల యందు... వీటి ప్రాధాన్యత చాల అధికము! "దేశ మ"నగా... సాధన కుపక్ర మించెడు స్థలము లేదా సాధనాంశము లైన ఓషధులు, వస్తువులు- జన్మించిన లేదా నెల కొని యున్న ప్రదేశము! ఏ విధానమున కే ప్రదేశము చెప్పబడి యున్నదో... ఆ ప్రదేశము నందే... ఆ తంత్రము సఫలీ కృత మగును గానీ... అన్య స్థలముల యందు కానేరదు.

కాలము

"కాలము" యనగా... ప్రకృతి సిద్ధ మైన- సంవత్సర-అయన-మాస-పక్ష-వార-తిథి-అహో రాత్రముల యందు కొన్ని కొన్ని ఒకటిగా కూడినట్టి సమయము! మరియు షట్కర్మల ననుసరించి... ప్రతి దినము "ఏ కర్మ కే కాలము" యనునది నిర్ణయించ బడి యున్నది. అనగా... మొదట తెలిపిన విధముగా... తిథి-వార-నక్షత్రాదుల కలయికచే నేర్పడిన దిన మందు... తిరిగి షట్కర్మలలో తా మే కర్మ కొఱకు ఈ తంత్ర ప్రక్రియ నలుపుచున్నారో... ఆ కర్మకు దెలుప బడిన కాలము నందే ఆ క్రియ ఫల వంత మగును గాని... కేవలము తిథ్యాది యోగములచే కలిగిన దిన మందు గల ప్రతి సమయము... ఫల వంతము కాదు.

పాత్రత

"పాత్రత" అనునది సాధకునికి సంబంధించినది. షట్కర్మల యందు గానీ లేదా ప్రత్యేక విషయముల యందు గానీ... 'సాధకుడు' ప్రవర్తించ వలసిన- విధి విధానము, ఆచరింప వలసిన తతంగములు, వేష-భాషలు మొదలగునవి పాత్రతగా గుర్తెఱుంగ దగి యున్నది. పాత్రత లోపించినచో...

దేశ-కాలములు; కాల నియమము దప్పిన... దేశ-పాత్రములు; దేశ బాహ్య మైన కాల-పాత్రలు సాధన యందు మిక్కిలి వ్యర్థములు! కావున... సాధకులు దేశ-కాల-పాత్రములను సరిగా అవగాహన జేసికొని, ఆ యా సందర్భముల యందు చిత్త రీతిని ప్రవర్తించుట ముఖ్యము!

నిధి-ధ్యాన-సమాధులు

ఇవి గాక... "నిధి, ధ్యానము, సమాధి" యనెడు మూడు ఉపావస్థలు గలవు. దేశ గ్రాహ్య మైన ఓషధులను, వస్తు సముదాయములను- అవసర సమయము వఱకు.. 'భద్ర పఱచ దగు ప్రదేశము'నకు- "నిధి" యని పేరు (ఈ ప్రదేశములను- గుఱించి సందర్భోచితముగా ముందుముందు దెలియ జేయ బడును)! అవసర మైనప్పుడు ఆ యా ద్రవ్యములను ఉపయో గించుటకై... ముఖ్య కాలమును భావన జేయుట- "ధ్యానము" అన బడును. కాల భావన జేయ బడిన చిత్తమును... కార్య సిద్ధి కలుగు వఱకు స్థిరముగా నుంచుట- "సమాధి" యన బడును.

దేశ-కాల-పాత్రములు- పట్టుదల, ఓరిమి గల వారికి ఆచరణ సాధ్య ములు! కానీ... ఉపావస్థ లైన- నిధి, ధ్యానము, సమాధులు- ఎంతటి వారి కైనను ఆచరణకు దుస్సాధ్యములై యుండ గలవు. అందు వలన... సాధకులు నిరంతర మభ్యాస మొనర్చుచూ... నిధి, ధ్యానము, సమాధులను సుసాధ్య మొనర్చు కొనవలసి యున్నది.

"భ్రమ, సిద్ధి" అనునవి రెండూ... సాధనావసానము నందు ప్రతి వారికీ కలుగు చుండ గలవు. వీటిని గుర్తించుట... బహు దుర్లభము! దృగ్గోచర మైన విషయము- యథార్థతకు భిన్నముగా నుండుట భ్రమ! యథార్థ స్థితికి వేఱై యున్న విషయము- 'ఊహించిన విధముగా నుండుట'యూ భ్రమా విశేషమే!! "యథార్థత- యథార్థముగా నుండుటను... సిద్ధి" యని... పెద్దలు చెప్పు చున్నారు. ఇట్టి తారతమ్యములను గమనించుటకు... గురు దేవుని- కృప, దైవిక బలము, స్వానుభవములే తోడ్పడ గలవు గానీ... వ్యక్తీకరించుటకు వీలు పడదు.

షట్కర్మలు-ఫల విశేషములు

ప్రతి వారికినీ... ఇహ జీవితము నందున- సుఖోప భోగముల నందు టకు... పరమేశ్వరు డాఱు కర్మలను విధించి యున్నాడు.

1] వశ్య కర్మ :-

దీని వలన... స్త్రీ, పురుష, రాజ, సర్వ జన, మృగ, పశు, పక్షి, జంతు జాలములను; దేవ, మానుష, గంధర్వ, యక్ష, రాక్షసాదులను; భూత, ప్రేత, పిశాచాది దుష్ట గ్రహములను; నిధి, నిక్షేపాది సంపదలను... తన కనుకూల మగు నటుల చేసికొన వచ్చును.

2] ఆకర్షణ కర్మ :-

దీని వలన... సృష్టి లోని- ప్రతి జీవినే గాక... పైన దెలిపిన విధముగా... దేవ, గంధర్వ, యక్ష, రాక్షసాదులను; మరియు దుష్ట గ్రహములను, అష్ట ఐశ్వర్యములను కూడా... తన సమీపమునకు రప్పించుకొన వచ్చును.

3] స్తంభన కర్మ :-

దీని వలన... ప్రకృతి యందలి- పంచ భూతాత్మకము లైన... జీవాజీవ పదార్థముల నన్నిటినీ, శరీరాంతర్గతము లైన ఇంద్రియా ద్యవయవములను, అస్త్ర-శస్త్రాదులను, దుష్ట గ్రహములను, చివరకు... 'ప్రకృతి ధర్మము'లను కూడా కదలిక లేని విధముగా (నిశ్చలముగా) నుంచ వచ్చును.

4] విద్వేషణ కర్మ :-

దీని వలన... ప్రకృతి యందలి- అన్యోన్యాను రాగమును మరియు పరస్పరము ఏకీకృత మైన వ్యక్తులకు మరియు వస్తు, జంతు, భూత జాలము లకు- పరస్పరము విరోధమును జనింప జేయ వచ్చును.

5] ఉచ్చాటన కర్మ :-

దీని వలన... ప్రకృతి యందలి దేని నైనను... అది యుండిన స్థానము నుండి- బహు దూర ప్రాంతములకు వెళ్ళ గొట్ట వచ్చును.

6] మారణ కర్మ :-

దీని వలన... ప్రకృతి యందలి ఏ జీవ పదార్థము నైనను, ఏ జీవికల నైనను- నిర్జీవ మగు నట్లు చేయ వచ్చును.

షట్కర్మల ఉపావస్థలు

వశ్య కర్మలో... "1] మోహనము, 2] శాంతికము, 3] పౌష్టికము, 4] సిధ్యము" యనునవి కలవు.

ఆకర్షణ కర్మలో..... "1] క్షోభము, 2] జృంభణము, 3] ఆతురము, 4] పీడనము" యనునవి కలవు.

స్తంభన కర్మలో... "1] దీపనము, 2] ముగ్ధము, 3] మూఢము, 4] నిశ్చలము" యనునవి కలవు.

విద్వేషణ కర్మలో... "1] ఉద్రేకము, 2] ఆవేశము, 3] ప్రతీ కారము, 4] ప్రభంజనము" అనునవి కలవు.

ఉచ్చాటన కర్మలో... "1] చంచలము, 2] చపలము, 3] గమాగమము, 4] భయము లేదా ఉన్మాదము" అనునవి కలవు.

మారణ కర్మలో... "1] జాడ్యము, 2] కృశత్వము, 3] అపస్మారము, 4] మరణము" యనునవి కలవు.

ఈ ఇరువది నాలుగు ఉపావస్థలు- ఆ యా కర్మల యందు... వాటి పేరులకు తగిన ఫలితములను కలిగి యుంటవి. ప్రధాన కర్మల యందలి 'ఆచరణ, పటుత్వము (బలము)' ననుసరించి; సాధకుని యొక్క- వాసనా విశేషము ననుసరించి దానికి... తగిన విధముగా ఈ ఉపావస్థలు సంభవించ గలవు. కావున... సాధకులు- వీటి యొక్క ధర్మములను... 'గురువు' ద్వారా గ్రహించి, 'కార్య సిద్ధి'కి కావలసిన సాధనా విధానముల నాచరించిన... సిద్ధి నంద గలరు.

ముఖ్య క్రియా విశేషములు

దత్తాత్రేయుల వారికి- పరమేశ్వరుడు బోధించిన 'తంత్ర విద్య'లో... సద్యస్సిద్ధికి 'క్రియా విశేషము'లు కొన్ని చెప్పబడి యున్నవి. ఈ క్రియలను- సాధకులు తప్పక అచరించ వలసి యున్నది.

శ్లో॥ ద్రవ్యానాం పంచ శుద్ధిం చ సంకల్పం పంచ పూజనం।
అనుజ్ఞాం బంధనం చైవ సంగ్రాహ్యం కర్మ సాధనమ్॥
సర్వ తంత్రేషు కర్తవ్య మే తత్క్రియా విశేషతః॥

(ద॥ తం॥ ర॥)

"పంచ శుద్ధులు సంకల్పము, పంచ పూజలు, అనుజ్ఞ, దిగ్బంధనము, పరిగ్రహణము, కర్మసాధన" యను ఏడు క్రియలను... సాధకులైన వారలు- ప్రతి తంత్ర కర్మ యందు విశేషముగా పాటించ వలసి యున్నది.

1] పంచ శుద్ధులు :-

1] విమలీ కరణ, 2] క్షాళన, 3] మార్జన, 4] తప్తము, 5] స్థిరీకరణ.

తంత్ర రహస్యముల యందు దెలుప బడిన ద్రవ్యములను- "శుభ్ర పఱచుట (మలిన రహితముగా), నీటిచే కడుగుట, నీరు చల్లుట, ఎండించుట లేదా కాల్చుట, స్థిర పఱచుట" అనునవి ఐదును పంచ శుద్ధు లగు చున్నవి. ఈ క్రియలు- ఆ యా తంత్ర భాగముల యందు... తంత్ర భేదముల నను సరించి సంభవించును.

2] పంచ పూజలు:-

"గంధ, పుష్ప, ధూప, దీప, నైవేద్యము ల"ను- 'ప్రధాన వస్తువు లకు గానీ, 'ఓషధు'లకు గానీ సమర్పించ వలెను. ఇందు... గంధమును:- పృథ్వీ భూత బీజములను ఉచ్చరింపుచూ... సమర్పించ వలెను. అదే విధముగా... పుష్పమును:- 'ఆకాశ భూత బీజోచ్చారణ' చేతనూ; ధూపమును:- 'వాయు భూత బీజోచ్చారణ' చేతనూ; దీపమును:- 'అగ్ని భూత బీజోచ్చారణ' చేతనూ; ధూపమును:- 'వాయు భూత బీజోచ్చారణ' చేతనూ; దీపములను:- 'అగ్ని భూత బీజోచ్చారణ' చేతనూ; నైవేద్యమును:- 'జల భూత బీజోచ్చారణ' చేయుచూ... నర్పించ దగి యున్నది. "లం, హం, యం, రం, వం" అనునవి వరుసగా... పృథ్వి, ఆకాశ, వాయు, అగ్ని, జల భూత బీజములుగా దెలియ వలయును.

3] సంకల్పము :-

మానవులు- అనేక కార్యక్రమములను కలిగి, అనేకమైన పనులను చేస్తుంటారు. ఒక నిర్ణీత మైన సాధనా కార్యక్రమమును ప్రారంభించుటకు ముందు- ఆ సాధనను దేని కొఱకు చేయు చున్నారో... ఆ విషయమును దృఢముగా మనస్సు నందు నెలకొలుపు కొనుటయే సంకల్పము! ఇట్టి దృఢ సంకల్పమును కలిగి యున్నందుకు సాక్షి నున్నది- భగవత్స్వరూప మైన ప్రకృతి మాత్రమే! అందు వలన... అనంత మైన కాలము నందు అప్పటి సంభవించిన అంశలను, ప్రకృతి మాత యొక్క రూప-పరిణామములను

ధ్యానించి(ఉచ్ఛరించి)న తరువాత... తానెందు కొఱకు తం[illegible]
బూను కొనినదీ... 'వాక్యము'ల ద్వారా ఉచ్ఛరించి, ఆ విషయమున...
మనస్సు నందు దృఢముగా స్థిర పఱచుకో వలెను. అటు పిమ్మట... విఘ్న
నాశనము కొఱకై... గణపతికి, జయసిద్ధి కొఱకై... దుర్గకు, ఆత్మ జ్ఞాన సిద్ధికై...
గురువునకు ప్రణామముల నర్పించి; తదుపరి... కార్యమున కుపక్రమించ
వలెను.

4] అనుజ్ఞ :-

ప్రతి సాధన యందు... గురు దేవుని అనుజ్ఞను గ్రహించుట సాధకులకు ప్రథమ చర్య! అదే విధముగా... తాను ఏ విషయమును గుఱించి సాధింప దలచెనో... ఆ సంబంధ మైన దేవత లేదా వస్తు-ద్రవ్యాదులు, ఓషధీ-ద్రుమ-లతాదులకు కూడా నమస్కరించి; అనుజ్ఞ కొఱకై... అర్థించ వలసి యున్నది.

5] బంధనము :-

తంత్ర సాధనల యందు- కొన్ని సందర్భములలో... ఓషధీ శక్తులను, వస్తు-ద్రవ్యాదుల తేజస్సును చలితము కాకుండా బంధించ వలసి ఉంటుంది.
ఈ బంధన క్రియ- మూడు విధములుగా దెలుపబడి యున్నది.

1] ప్రత్యేక సూత్రముల ద్వారా బంధించుట- సూత్ర బంధము.

2] మంత్రముల ద్వారా బంధించుట- మంత్ర బంధము.

3] కొన్ని ప్రత్యేక క్రియల ద్వారా బంధించుట- క్రియా బంధము! ప్రాప్తింపు జరుప దలచిన కార్యము ననుసరించి ఈ మూడు బంధములు ప్రాప్తింపు చుండ గలవు.

6] సంగ్రాహ్యము :-

కావలసిన ఓషధులను, వస్తువులను తగు ప్రమాణములో గొని వచ్చుట 'సంగ్రాహ్య మ'గును. ఇది నాలుగు విధములు! అవి :-

1] గురు గ్రాహ్యము:- తన గురువు- 'సంపాదించి' యుంచిన దానిని... అవసర నిమిత్తము సాధకుని-కిచ్చుట!

2] స్వయం గ్రాహ్యము:- సాధకుడే- 'స్వయము'గా వాటిని సంపాదించి తెచ్చుట!

3] మంత్ర గ్రాహ్యము:- తన మంత్ర శక్తి వలన... ఆకర్షణ మొనరించి సంపాదించుట!

4] పర గ్రాహ్యము:- ఇతరుల ద్వారా తెప్పించుట!

ఇందు గురు గ్రాహ్యము, స్వయం గ్రాహ్యములు- శ్రేష్ఠములు! మంత్ర గ్రాహ్యము- మధ్యమము!! పర గ్రాహ్యము- నిరుపయోగము!!!

7] కర్మ సాధన :-

శాస్త్ర చోదితము లైన విధానముల ద్వారా... తన 'ప్రయోజనము'ను- సాధించ బూనుట! ఇవి రెండు విధములు! అవి :

1] ఏకత్వము : సాధకుడు ఇతరుల సహాయము నపేక్షించక తా నొక్కడే నిర్వహించు కొనుట.

2] భిన్నత్వము : సాధకుడు- తనకు నమ్మకము గలిగిన ఇతర వ్యక్తుల సహాయమును కూడ పొంది సాధించుట! భిన్నత్వము శీఘ్ర సిద్ధికి విఘాత కారణ మగును. కావున... సాధకుడు- అన్ని విషయముల యందున... తా నొక్కడే సాధించుటకు బూను కొనుట చాల మంచిది.

శుభాశుభ కాలము

ఏ పనుల కైనను... "మంచి కాలము, శుభ సమయము" అనునది చాల అవసరము! అనుకూల మైన కాలమును- అంది పుచ్చుకొనుట సాధకుని కర్తవ్యము!! "అనుగత కాలము, వర్తమాన కాలము" అని కాలము నందలి భేదములు రెండు! "అనుగత కాల మ"నగా... సాధకుడు- 'జన్మించిన' సమయము ననుసరించి వివిధ దశలలో అనేక విధములుగా సాగు చుండెడి గ్రహ దశా కాలములు! వీటిని... 'జ్యోతిష' శాస్త్ర రీత్యా గుర్తెఱుంగ వలసి యున్నది. "వర్తమాన కాల మ"నగా... ప్రస్తుత సమయములో నడచే కాలము! ఈ కాలము- సంవత్సరము, ఆయన, ఋతు, మాస, పక్ష, తిథి, వార, నక్షత్రములు; అహో రాత్ర్యాత్మకము మరియు ద్వాదశ రాశ్యాత్మకమునై యుండును. ఇట్టి కాలము నందు- ఏ 'తంత్ర కర్మ'కు... ఏ యే వార- నక్షత్రాదులు, తిథులు 'యోగ్యము'లై యున్నవో తెలిసికొని; యోగ్య మైన కాలము నందే... తంత్ర సాధన కుపక్రమించుట చాల అవసరము!

శ్లో॥ "మధు మాసే భవే త్సౌఖ్యం మాధవే ధన సంగ్రహః।
సర్వ వృద్ధి శ్రావణేతు కార్తికే జ్ఞాన సంభవః॥
ఆశ్వీయుజే ఉ ష్ట సిద్ధిశ్చ మార్గశీర్షే శుభం భవేత్।
మాఘే మేధా వివృద్ధిస్స్యా త్ఫాల్గుణే సర్వ సంపదః॥"

అని తెలియుట వలన... చైత్ర-వైశాఖములు; శ్రావ ణాశ్వయుజములు; కార్తీక-మార్గ శిరములు; మాఘ-ఫాల్గుణములు- తంత్ర సాధనకు యోగ్యమైన మాసములుగా నిర్ణయించ బడి యున్నవి. ఇవి గాక... మిగిలిన మాసములు, అధిక మాసము, క్షయ మాసము; "మౌఢ్యే గురు శుక్రయోః" అని యుండుట వలన... గురు, శుక్రులు- అస్తంగతులై యున్న సమయములు... సాధనకు నిషేధించ బడినవి.

శ్లో॥ ద్వితీయా చ తృతీయా చ పంచమీ చ సప్తమీ శుభా।
దశమీ చోభయే శుక్ల త్రయోదశ్యాం శుభం భవేత్॥
సౌమ్య వారా స్సుఫలదా క్రూరా విఫలదా భవేత్॥

శుక్ల పక్ష, కృష్ణ పక్షముల యందుగల- విదియ, తదియలు; పంచమి, సప్తమి, దశమి మరియు శుక్ల పక్షము నందలి- త్రయోదశి తిథులు; సోమ, బుధ, గురు, శుక్ర వారములు- సాధనకు ఉప యుక్తములు! మిగిలినవి- దూష్యములు!

శ్లో॥ బ్రాహ్మం తిష్యతి ప్రవిష్టా శ్చాద్యంతం చోత్తరా త్రయం।
హస్తా త్రయ మనూరాధా శతభిషా ప్రశస్యతే॥

"అశ్విని, రోహిణి, మృగశిర, పుష్యమి, ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, అనూరాధ, ఉత్తరాషాఢ, శ్రవణము, శతభిషము, ఉత్తరా భాద్ర, రేవతి" అను పదు నాలుగు నక్షత్రములు- సాధనా యోగ్యములు! మిగిలినవి పనికి రావు.

శ్లో॥ స్థిరేవ వైష్ణవం ప్రోక్తం శైవం తథా చరే శుభం।
శాక్తేయం ద్వి స్వభావేతు లగ్నా దీనాం ప్రశస్తకమ్॥

"వైష్ణవ సంబంధ మగు 'తంత్ర కర్మ'ల యందున- వృషభ, సింహ, వృశ్చిక, కుంభములు; శైవ సంబంధిత కర్మల యందు- మేష, కర్కాటక, తుల, మకరములు; శక్తి సంబంధ మైన 'తంత్ర కర్మ'ల యందు- మిథున, కన్య, ధనుర్మీనములు" అను లగ్నములు వర్తించు కాలము ఆ యా కర్మల యందు శీఘ్ర సిద్ధి నొసంగ గలవు.

శ్లో॥ వశ్యం చ భార్గవే గేహే ఆకర్షణం గురు ర్గృహే।
మందే చోచ్చాటనం కార్యం తదన్యం భౌమ గేహకే॥

(ద॥ తం॥ ర॥)

వశ్యము, మోహనములకు సంబంధించిన తంత్రములను- ఏ యోగ్య మైన దినమున దైనను... వృషభ, తులా లగ్నములు గల కాలము నందు జరుప వలెను. అదే విధముగా... ఆకర్షణ తంత్రములను- ధనుర్-మీన లగ్నములు గల కాలము నందు; 'ఉచ్చాటన కర్మ'లను- మకర-కుంభ లగ్నములు గల కాలము నందు; మిగిలిన 'స్తంభన, విద్వేషణ, మారణ కర్మ'లను- మేష, వృశ్చిక లగ్నములు గల కాలము నందు జరుపుట విశేష ఫల సిద్ధికి హేతువు కాగలదు.

పైన తెలిపిన కాల నియమము లన్నియు యోగ్యములై యున్నను... ఆ సమయమునకు... వార-నక్షత్ర-లగ్న త్యాజ్యములు- అనగా... వర్జ్యము. దుర్ముహూర్తము కలిగి యుండిన యెడల... ఆ కాలము- 'విష యుక్తము కాగలదు. 'కర్మ' ఫలించదు. కావున... అన్ని విధములుగా కాలము యొక్క మంచి-చెడ్డలను బాగుగా విచారించి; అనుకూల మైనట్టి 'యోగ్య కాలము నందే... సాధన కుపక్రమించుట చాలా మంచిది.

(వర్జ్య-దుర్ముహూర్తముల కాలములు క్యాలెండర్ నందు చూప బడి యుండును.)

శుభాశుభ శకునములు

శివ సంకల్పమునకు విరుద్ధముగా... మానవ సంకల్పము ఫలించదు. ఎన్ని విషయములను గ్రహించి నప్పటికీ, శాస్త్ర శోధన మెంతగా గావించి

నప్పటికీ... భగవ న్నిర్ణయమును దెలిసి కొనుట దుర్లభము! భక్తులు చేయు సకల కార్యములు- ఆ భగవంతుని ఆజ్ఞలే ఐనప్పటికీ... "అహము" అనే భావనతో- 'మానవుడు' తల పెట్టే కార్యములు... "అతనికి మంచి నిచ్చునా? చెడుగా పరిణమించునా?" అను విషయమును ఆ పరమేశ్వరుడు- ఎప్పటి కప్పుడు... 'దుర్నిమిత్తములు, అత్యద్భుత దర్శనము'ల ద్వారా సూచిస్తూనే ఉంటాడు. అట్టి సూచనలను జాగరూకతతో గ్రహించి, ప్రవర్తింపు చుండిన... అన్ని వేళల యందును- క్షేమము కలుగ గలదు. ఇలాంటి సూచనలను- ముఖ్యముగా... ప్రతి దినము నిద్దుర నుండి మేల్కాంచిన వెంటనే మరియు కార్యార్థమై... బయలు దేరు నప్పుడు, ముఖ్య విషయములను... చర్చించు సమయముల యందు, సాధనల కుపక్రమించు వేళ, తంత్ర వినియోగముల యందు... బాగుగా పరిశీలించి, పాటించుట అత్యవసరము!

మంగళ వాయిద్య ఘోషలు, ఘంటిత నాదములు, ముత్తైదువ, కన్నె పిల్ల, తెల్లనైన కోడి, గోమాత, పుష్పములు, దేవ-బ్రాహ్మణులు, పాలు-నీళ్ళు గల భాండములు, 'వేద ఘోష', వెండి, బంగారము, రత్నములు, భార్య, తల్లి, సోదరి, 'గురువు', బ్రహ్మచారి, సుగంధ ద్రవ్యములు, నూతన వధూ-వరులు, శవము- వీటిని కనుట, వినుట, ఎదురు వచ్చుట వలన- పనులు శీఘ్రముగా నెఱవేఱి, విజయము లభించ గలదు. ఇంకను... కుడి కన్ను- కుడి అవయవ భాగములు అదరుట శుభ సూచకము! మబ్బులు క్రమ్మని చంద్ర బింబము, పొగ లేక మండు చున్న అగ్ని, నవ్వులతో ఆడుకొనే- పసి పిల్లలు, మంగళ గీతములు, జయ జయ ధ్వానములు ఇవి... 'కార్య సిద్ధి'ని సూచించ గలవు.

శంఖారావములు, డమరుక శబ్దములు, డప్పుల మ్రోతలు, విధవలు, భర్త వదలి వేసిన స్త్రీలు, గొడ్రాలు; నలుపు-ఎఱుపు రంగు గల- పశు, పక్షి, జంతువులు; దున్నలు, బల్లులు, కూర గాయలు, ఒంటి బ్రాహ్మణుడు, మంగలి (పాదితో), నీచులు, కులటలు, 'సన్యాసి-సాధువు'లు, దేశ సంచారి, మట్టి పాత్రలు, కల్లు కుండలు, కట్టెమోపు, నూనె, బొగ్గులు, ఇనుము, బూడిద, రాజ భటులు, దూది, ఉప్పు, చినుగుల వస్త్రములు; జుట్టును విరబోసికొని

యున్న-భార్య, తల్లి, సోదరి, ఇతర స్త్రీలు; రైలు బండి కూత, గాడిద, పాము, కసాయి వాడు, బలి పశువులు, శక్తి దేవత (గ్రామ దేవత), విష జంతువులు- వీటిని దర్శించుట... అశుభ ప్రదము!

బయలు దేరు సమయము నందు- తుమ్ము శబ్దము వినిపించుట, పిల్లి ఎదురు వచ్చుట; పసి పిల్లలు, భార్య ఏడ్చుట; ఇతరులు- "వెళ్ళ వద్ద" నుట, "ఎక్కడి క"ని ప్రశ్నించుట, ఎదురు దెబ్బ తగులుట, పై పంచె- జారి పడుట, ముఖ్య వస్తువులను- మఱచి పోవుట, 'పాద రక్ష'లు తెగి పోవుట; తనను జూచి- గురు పత్ని నవ్వుట, నక్క లఱచుట, కుక్కలు మొఱుగుట; రక్తము, ఆయుధములు, మైల బట్టలు కనిపించుట వీటి వలననూ... విఘ్నములు, ఆపదలు సంభవించ గలవు.

"ఆకాశము- మేఘావృత మగుట, జడి వానలు కురియుట, పిడుగు పడుట, తన కెదురుగా ఆకాశములో ధూమ్ర వర్ణముగా మబ్బులు గ్రమ్ముట, పగలే చీకట్లు క్రమ్ముట, తోక చుక్కలు రాలుట, వడ గండ్లు పడుట, గాలి దుమారము రేగుట, కనులకు మసక ఏర్పడుట, ఒడలు తిరుగుట, వాంతి యగుట; లఘు శంక, తెలియని భీతి కలుగుట, మనసులో సంశయము జనించుట, వస్తువులు- జారి పడుట, పక్షులు- తన్నుట, కాలు- జాఱుట, భార్య "వల ద"నుట, గురువులు "రమ్మ"ని కబు రంపుట, ఇనుప గొలుసులు శబ్దము చేయుట, పసి పిల్లలు- కాళ్ళకు చుట్టు కొనుట" యను పరిస్థితులు సంభవించిన... కార్యములు ఫలించక అనేక కష్ట-నష్టముల నంద గలరు.

ఎడమ కన్ను, ఎడమ భాగము నందలి అవయవములు- అదరిన... కీడు కలుగును. ఇతరుల తుమ్ము- ఆపదలను కలిగించ గలదు. ఇతరులు తుమ్మి, చీదిన యెడల... తప్పక 'మరణము' కలుగును. పిల్లి, సర్పము, దున్నపోతు ఇవి ఎదురైన... ఆకస్మిక ప్రమాదము లుండ గలవు.

కార్యార్థి యైన వేళ... 'అనూహ్యము'గా- పూవులు రాలిన యెడల... విజయము కరతలామలకము కాగలదు. కావున... ఈ 'శుభాశుభములగు అనూహ్యము లైన సూచనల ద్వారా... మంచి-చెడులను తెలిసికొని, ఉచిత రీతిని ప్రవర్తించుట శ్రేయోదాయకము!

తంత్రాధికార (దత్త) మంత్రము

ఓం శ్రీ గురు దత్తాత్రేయాయ నమః మమ- సకల మంత్ర, యంత్ర, తంత్రాధికార సిద్ధ్యర్థం సర్వేషాం తంత్రాణాం సద్యః ఫల సిద్ధ్యర్థం సహ కుటుంబానాం ఆత్మ రక్షణార్థం శ్రీ దత్త గురు మహా మంత్ర జపమ్ కరిష్యే॥

అస్యశ్రీ దత్తాత్రేయ మహా మంత్రస్య। బ్రహ్మ ఋషిః (ముఖే)। గాయత్రీ ఛందః (శిరసే)। శ్రీ దత్తాత్రేయ పరమాత్మా దేవతా (భ్రూమధ్యే)। ఓం ఇతి బీజం (హృదయే)। హ్రీం శక్తిః (లింగే)। నమః ఇతి కీలకం (పాదయోః)। శ్రీ దత్త గురు దేవతా ప్రసాదేన సకల మంత్ర, యంత్ర, తంత్ర సాధనాధికార ప్రాప్యర్థం జపే వినియోగః॥

కరన్యాసము	అంగన్యాసము
ఓం హ్రాం అంగుష్ఠాభ్యాం నమః	హృదయాయ నమః
ఓం హ్రీం తర్జనీభ్యాం నమః	శిరసే స్వాహా
ఓం హ్రూం మధ్యమాభ్యాం నమః	శిఖాయై వషట్
ఓం హ్రైం అనామికాభ్యాం నమః	కవచాయ హుం
ఓం హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః	నేత్ర త్రయాయ వౌషట్
ఓం హ్రః కరతల కరపృష్ఠాభ్యాం నమః	అస్త్రాయ ఫట్

ఓం భూర్భువ స్సువరో మితి దిగ్బంధః॥

ధ్యానము :

శ్లో॥ జగ దుత్పత్తి కర్త్రే చ స్థితి సంహార హేతవే।
మూర్తి త్రయ స్వరూపాయ దత్తాత్రేయ నమో ఽస్తుతే॥
గురు ర్బ్రహ్మ గురు ర్విష్ణు ర్గురు ర్దేవో మహేశ్వరః।
గురు స్సాక్షా త్పర బ్రహ్మ తస్మైః శ్రీ గురవే నమః॥

(పంచ పూజలను జరుప వలెను)

మూల మంత్రము:- ఓం హ్రీం పర బ్రహ్మ పరమాత్మనే। ఉత్పత్తి స్థితి ప్రళయ కరాయ। బ్రహ్మ హరి హరాయ త్రిగుణాత్మనే ఓం ఆం హ్రీం క్రోం సర్వ కౌతుకాని దర్శయ దత్తాత్రేయా నమః॥ శ్రీం హ్రీం క్లీం సర్వ తంత్రాణి సిద్ధిం కురు కురు స్వాహా॥

జపానంతరము... తిరిగి ధ్యానమును, పంచ పూజలను జరిపి; కర న్యాసము, అంగ న్యాసము పూర్వము వలెనే ఆచరించి "భూర్భువ స్సువరోమ్॥ ఇతి దిగ్విమోకః" అని చెప్పుకో వలెను. తరువాత... "ఏ తత్ఫలం శ్రీ గురు దత్త చరణార్పణ మస్తు" అని ఉదకమును వదలి నమస్కరించ వలెను.

ఈ మంత్రమును- గురూప దేశము ద్వారానే గ్రహించి, సాధనకు ముందుగ... పదివేల పర్యాయములు జపించిన... తంత్ర సాధనాధి కారము కలిగి, సాధకులు ఆచరించు సకల తంత్ర కర్మలు- శీఘ్ర ఫల సిద్ధిని ఇవ్వ గలవు. మంత్రానుష్ఠాన సమయము నందు... బ్రహ్మ చర్యాది పునశ్చరణ నియమములు అవసరము! అవి... గురు గ్రాహ్యము!

పంచ భూత బీజాక్షరములు

శ్లో॥ ఒకారం హ్రస్వ దీర్ఘం చ అకారం బిందు సంయుతం।
జ ఞ ణ నమ క్షచ్చ ఆకాశ బీజ మే వ చ॥
ఏతా న్యాకాశ బీజాని దారిద్ర్య కష్ట వ్యాకులమ్॥

"ఒ, ఓ, అం, జ, ఞ, ణ, న, మ, శ, క్ష"యను పది వర్ణములు- ఆకాశ భూత సంబంధ మైన బీజాక్షరములు! ఇవి... దారిద్ర్యమును, కష్ట ములను, వ్యాకులత్వమును కలిగింపు చుండ గలవు.

శ్లో॥ ఖఛఠథ ఫర్శ్చైవ ఇకారం హ్రస్వ దీర్ఘకం।
ఐ స వర్ణ సమాయుక్తం అగ్ని సంజ్ఞ ముదాహృతమ్॥
దశానా మగ్ని బీజాని దుఃఖార్తి మరణ ప్రదమ్॥

"ఖ, ఛ, ఠ, థ, ఫ, ర, ఐ, స, ఇ, ఈ" యను పది వర్ణములు- అగ్ని భూత సంబంధ మైన బీజాక్షరములు! ఇవి... దుఃఖమును, ఆర్తిని, తాపమును, మరణమును కలిగింపు చుండ గలవు.

శ్లో॥ ఏకచట తపశ్చైవ అకారం హ్రస్వ దీర్ఘకం।
యష వర్ణ సమాయుక్తం వాయు బీజ ముదాహృతమ్॥
దశానాం వాయు బీజాని కష్ట దుఃఖ మతి భ్రమమ్॥

"ఏ, క, చ, ట, త, ప, య, ష, అ, ఆ" యను పది వర్ణములు- వాయు భూత సంబంధ మైన బీజాక్షరములు! ఇవి... కష్టమును, దుఃఖమును, చిత్త చాంచల్యమును కలిగింపు చుండ గలవు.

శ్లో॥ ఔ ఘ ఝ ఢ ధ భ శ్చై వ ఋకారం హ్రస్వ దీర్ఘకం।
వ ళ వర్ణ సమాయుక్తం జల బీజ ముదాహృతమ్॥
దశానా మంబు బీజాని సంతోష సుఖ సౌఖ్యదమ్॥

"ఔ, ఘ, ఝ, ఢ, ధ, భ, వ, ళ, ఋ, ౠ" యను పది వర్ణములు- జల భూత సంబంధ మైన బీజాక్షరములు! ఇవి... సంతోషమును, సుఖమును, సౌఖ్యమును కలిగింపు చుండ గలవు.

శ్లో॥ గజడ దబల శ్చైవ ఉకారం హ్రస్వ దీర్ఘకం।
ఓ హ వర్ణ సమాయుక్తం పృథ్వీ బీజ ముదాహృతమ్॥
దశానాం భూమి బీజాని అర్థ సంపత్ సుఖావహమ్॥

"గ, జ, డ, ద, బ, ల, హ, ఓ, ఉ, ఊ" యను పది వర్ణములు- భూ భూత సంబంధమైన బీజాక్షరములు! ఇవి... ధనము, గృహ-ధన-ధాన్యాది సంపదలు, సుఖమును కలిగింపు చుండ గలవు.

ఇతి తంత్రాచరణ విధిః సమాప్తః॥

ద్వితీయ పటలము
వశీకరణ విధానములు

శ్లో॥ సభా వశ్యం మహా తంత్రం శ్రుణు విప్ర సుశోభితం।
కాంస్య భాజన మానీయ శుద్ధం భస్మాదిభిః కృతమ్॥
జాజీ కాష్ఠేన విలిఖే ద్రోచనా చందనేన చ।
సభా నామ లిఖే న్మధ్యే వర్తులం వేష్టయే త్తతః॥
గోరోచనం తత్ర విన్యస్య సహ దేవీ రసై ర్యుతం।
మర్దనం సప్త రాత్రాణి తిలకం ధారయే న్నరః॥
యో ధారయేత్తం శిరశి భృవో ర్మధ్యే గళేథవా।
కింకరా ఇవతే సర్వే వశీ భూతా స్సదేవహీ॥

ఒక కంచు పాత్రను- మలినము (చిలుము) లేని విధముగా మంచి భస్మాదులచే- చక్కగా తోమి; 'రోచనము', 'చందనము'లచే తయారు చేయ బడిన రసములో... 'జాజి పుల్ల'ను ముంచి- ఆ పాత్ర మధ్య భాగము నందు సభా నామమును వ్రాసి, చుట్టూ... చక్రము వలె మూడు వర్తులములను లిఖించిన పిమ్మట... ఆవు యొక్క 'రోచనము'ను- దానియం దుంచి, "సహ దేవి" యను ఓషధి యొక్క- 'రసము'ను పోసి, ఏడు దినములు (రాత్రులు) మర్దించిన పిమ్మట... ఆ 'తిలకము'ను- స్థిర మనస్కుడై... శిరము నందున, లలాటము నందు, కంఠము నందు ధరించి; సభ లోనికి వెళ్ళిన... అచ్చటి వా రందఱూ సాధకునికి వశ వర్తులు కాగలరు.

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి తంత్రం వై ఓషధీ యుతమ్।
రాజ వశ్య కరం శ్రేష్ఠం జన వశ్య కరం తథా॥
రోచనా కుంకుమే నైవ మాతంగీ రస సంయుతం।
అనామికా రక్త మిశ్రం తిలకం కారయే న్నరః॥

కామ బీజం తథా లిఖ్య పుష్యార్క సప్తమీ తిథే।
భ్రూమధ్యే ధారయే న్నిత్యం జన రాజ వశంకరమ్॥

గోరోచనము, కుంకుమ పువ్వులను కలిపి; సప్తమి నాడు గల పుష్యార్క యోగము నందు గొని దెచ్చిన... మర్ల మాతంగి ఆకుల రసముతోటి నూరిన తరువాత... దీనిలో తన ఉంగరపు వ్రేలి (అనామిక) యొక్క రక్తమును కూడ కలిపి, "క్లీం" అనే 'బీజాక్షరము'లను వ్రాసి, దానిని భద్ర పఱచు కొని; ప్రతి దినము... లలాటము నందు- 'తిలకము'లా ధరింపు చుండిన... అధికారులు (రాజులు), సర్వ జనులు వశవర్తులు కాగలరు. ప్రజ లందఱూ సాధకుని అభిమానించి, గౌరవించు చుండెదరు.

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి నర వశ్యం సుసాధనం।
యఇచ్ఛే న్మనుష్యం కర్తుం యావజ్జీవం హి మానవః॥
సంగృహ్య శివ నిర్మాల్యం రోచనే నైవ మిశ్రితం।
హస్తార్కే మర్దనం కృత్వా గవా క్షీర సమన్వితం॥
అంత్యే చ మిశ్రితం రక్తం అనామికా సముద్భవం।
శిరోగ్రే ప్రక్షిప్తే ద్మానీ యావజ్జీవ వశంకరమ్॥

హస్తార్క యోగము నాడు- 'శివ నిర్మాల్యము'ను (బిల్వపత్రములను) గొని వచ్చి, గోరోచనమును కూడా జత పఱచి; ఆవు పాలతో... మెత్తగా మర్దన చేసిన తరువాత... తన కుడి చేతి- ఉంగరపు వ్రేలి యొక్క రక్తమును కూడ గలిపి, ఏ మనుష్యుని శిరముపై నుంచ బడునో (మౌనముగా) ఆ సాధ్య మనుష్యుడు- సాధకునికి 'యావజ్జీవితము' వశ్యుడై... చెప్పినట్లు చేయుచు యుండును.

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి తంత్రం మృత్యు వశంకరం।
తథా స్వజీవ రక్షార్థం ప్రాణ రక్షాకరం పరమ్॥

శుక్ల ప్రతిపదార్థభ్య యావ త్పర్వణీ పర్యంతం।
నింబ వృక్షం సమారుహ్యా రహస్యం తంత్ర సాధనమ్॥
ఉత్తరార్థే శరత్కాలే బ్రాహ్మీ ముత్థాయ మానవః।
సమీప్య నింబ వృక్షస్య కృత్వా ప్రదక్షిణ త్రయమ్॥
వృక్ష శాఖా సమాసీన ముదఙ్ముఖం ప్రయత్నతః।
ముష్టి మాత్రం పరి గృహ్యా కోమలై ర్నింబ పల్లవైః॥
శివ మంత్రం హృదిర్ధ్యాత్వా భక్షయే త్తస్య పల్లవైః।
పశ్చాత్త తన్మృత్యు ర్గచ్ఛేత్ రక్షకేవ న సంశయః॥

శరదృతువు నందు రెండవ మాస మగు- కార్తీక మాసములో... శుద్ధ పాడ్యమి నాడు మొదలు పెట్టి, అమావాస్య వఱకు ఈ 'తంత్ర సాధన'ను- పరులకు తెలియ కుండ... రహస్యముగ చేయ వలెను. ప్రతి దినము బ్రాహ్మీ ముహూర్తము నందు మేల్కాంచి; పాద ప్రక్షాళనను చేసి, ఊరి బయట గల వేప చెట్టు వద్దకు జేర వలెను. అటు పిమ్మట... ఆ వృక్షమునకు- ముమ్మారు ప్రదక్షిణ, నమస్కారములు గావించిన తరువాత... చెట్టు నెక్కి, ఉత్తర దిశగా ప్రాకిన కొమ్మ మీద- ఉత్తర ముఖము గానే కూర్చొని, బహు 'లేత' వగు వేప చిగుళ్ళను తన గుప్పిడి నిండా కోసి, పంచాక్షరీ మంత్రమును- మానసికముగా జపించి, ఆ వేప చిగుళ్ళను- నోటిలో వేసికొని, బాగా నమలి మ్రింగ వలెను. ఆ తదుపరి... ఇంటికి తిరిగి వచ్చి, తన కార్యక్రమములను జూచుకొన వలెను. ఈ ప్రకారముగా... తంత్ర సాధనను నిర్విఘ్నముగా కొనసాగించిన ఎడల... సాధకులకు- 'మృత్యువు' వశ మగును. అనగా... అతనికి మృత్యు భయము ఉండదు. అతనికి గల గండ దోషములు, అప మృత్యు దోషములు అన్నీ అంతరించి; పూర్ణాయుర్దాయ వంతు డగును.

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి మోహనం పరమాద్భుతమ్।
మోహితో ఋణ దాత్రుశ్చ అర్థార్థే సర్వ మానవాః॥

కస్తూరీ కుంకుమం చైవ జటా మాంసీ ఉసీరకం।

కర్పూరం రోచనం గ్రాహ్యాం శ్వేత గుంజా ఫలం తథా॥

రంభా స్తంభ రసే నైవ మర్దనం కారయే త్సుధీః।

పాత్రేషు స్థాపితం సర్వం మృదా వస్త్రం చ బంధయేత్॥

అమార్కే దాహయే ద్యామం శుద్ధ భస్మం చ కారయేత్।

ప్రత్యహం ధారయే ద్భస్మం మోహనం పరమాద్భుతమ్॥

కస్తూరి, కుంకుమ పువ్వు, వస, జటామాంసి, ఉసిరిక కాయ, పచ్చ కర్పూరము, గోరోచనము, తెల్ల గురువెంద ఫలములు... వీటిని సమమైన భాగములుగా గొనివచ్చి; అరటి బోదెల రసముతో మెత్తగా మర్దన గావించిన పిమ్మట... ఆ ముద్దను- ఒక మట్టి మూకుడు నందు బెట్టి, పైన మఱొక మూకుడును బోర్లించి, ఆ రెండింటినీ కలుపుతూ... మట్టి (బురద) పూసిన గుడ్డలను బాగుగా చుట్టి, అఱిన తరువాత... అమావాస్య ఆదివారము (రాత్రి) నాడు- పిడకల మధ్యలో నుంచి, మూడు గంటల వఱకు పుటమును వేసి 'సాంగ శీతలము'గా నైన పిదప... ఆ మూకుడు నందు గల శుద్ధ భస్మమును భద్ర పఱచుకొని; ప్రతి దినము లలాటమున ధరింపు చుండిన... సర్వ జనులు సాధకుని చూచి నంత మాత్రముననే... మోహితులు కాగలరు. అప్పు డిచ్చిన వారు అడుగ లేరు. సాధకుడు ఎవరి నేది అడిగిననూ... వా రది సమకూర్చ గలరు.

శ్లో॥ బ్రాహ్మీ దూర్వాచ కస్తూరీ క్షీరేణ యో జయే త్సుధీ।

లలాటే తిలకం ధృత్వా మోహనం సర్వ జీవినామ్॥

శుక్ర వారము నాడు... మండూక పర్ణి చెట్టు యొక్క వేరు, తెల్ల గఱిక చిగుళ్ళను దెచ్చి; కస్తూరి సహితముగా... ఆవు పాలతో మర్దించి, లలాటము నందు 'తిలకము'గా ధరించిన యెడల... అన్ని జీవులను మోహింప జేయ గలరు.

శ్లో॥ బిల్వ మూలం యథా గ్రాహ్యాం అంగుళీ రక్త మిశ్రితం।

పుష్యార్కే తిలకం కృత్వా మోహితా సర్వ మానవాః॥

పుష్యార్క యోగము నాడు ఉత్తర దిశగా ప్రాకి యున్న మారేడు చెట్టు వేరును- శాస్త్రీయముగా గొని వచ్చి; తన యొక్క ఉంగరపు వ్రేలి రక్తమునం దఱుగ దీసి, తిలకముగా ధరించిన ఎడల... సాధకుని జూచి, సర్వ జనులు మోహితులు కాగలరు.

శ్లో॥ శ్వేతార్క మూల మాదాయ యోషా రజసి మిశ్రితం।
పర్వార్కే తిలకం ధృత్వా నర నారీ వశంకరమ్॥

అమావాస్య-ఆది వారము నాడు... తెల్ల జిల్లేడు వేరును (ఉత్తరముగా సాగినది) విధ్యుక్తముగా గ్రహించి తెచ్చి, నూతనముగా రజస్వల యైన కన్యక మణి యొక్క రజస్సు నందు చాది; తిలకముగా ధరించిన యెడల... స్త్రీలు, పురుషులు గూడ మోహితులై వశ మంద గలరు.

శ్లో॥ హస్తార్కే సహదేవీం చ సమూలం చూర్ణయే న్నరః।
ఖానే పానే ప్రదాతవ్యం వశీకరణ ముద్భుతమ్॥

'హస్తార్క యోగము' ఏర్పడిన దినము నందు... సహ దేవి వృక్షమును సమూలముగా గొని వచ్చి, 'నీడ'ను ఎండించి, చూర్ణమును గావించి, శుభ్ర పఱచిన తదుపరి... ఆహారము నందున గానీ, పానీయముముల యందున గానీ కలిపి ఇచ్చిన యెడల... వానిని ఉపయోగించిన వారు- సాధకునికి వశ వర్తులై యుండ గలరు.

శ్లో॥ గౌర సర్షప మాదాయ ఏరండ తైల మిశ్రితం।
వికీర్య కోప సమూహైః శాంతిం కరోతి నిశ్చయమ్॥

ఎఱుపు వర్ణము గల 'అవాల'ను- ప్రయత్న పూర్వకముగా గొని వచ్చి, ఆముదము నందు మిశ్రిత మొనర్చి, మూలము నష్టోత్తర శతము పునశ్చరణ గావించి, కోపముగా నున్న వారిపై చల్లిన యెడల... వారు కోపమును విడిచి, శాంతించ గలరు. సాధకుని ఆజ్ఞల ననుసరింప గలరు.

శ్లో॥ మయూర శిఖీ మాదాయ గురు పుష్యే విధానతః।
సాధ్య నామ సమాయుక్తం ధారణం కంఠ దేశకే॥

గురు పుష్య యోగము గల దినము నందు- విధ్యుక్తముగా మయూర శిఖిని గ్రహించి దెచ్చి, సాధ్య నామమును జత బఱచి, తాయెత్తు నందుంచి, కంఠము నందు ధరించిన యెడల... 'ఓషధికి జత పఱచిన నామము' గల వ్యక్తులు- సాధకునికి వశము జెంది యుండ గలరు.

శ్లో॥ కర పాద నఖానాం చ మలం తాంబూలం పత్రకే।
భౌమ వారే ప్రదాతవ్యం నారీ వశ్యకరం శుభమ్॥

'చేతి' గోళ్ళు, 'కాలి' గోళ్ళ లోని మలమును- 'మంగళ వారము' నాడు తీసి, తాంబూలమునం దిడి; ఎవరిచే తినిపించ బడునో... ఆ స్త్రీ- సాధకునికి లొంగి, వశ్య పడ గలదు.

శ్లో॥ లవంగం నిక్షిప్తే ల్లింగే రాత్రి త్రయం ప్రయత్నతః।
భౌమ వారే ప్రదాతవ్యం సద్యో వశ్యతి యోషితా॥

వరుసగా మూడు రాత్రులు తన 'లింగాగ్రము' నందు లవంగమును ఉంచిన పిమ్మట... దానిని మంగళ వారము నాడు 'తాంబూలము'నం దిడి, ఏ స్త్రీ చేత తినిపించెదరో... ఆ స్త్రీ తక్షణమే ధన-మాన-ప్రాణాదులతో సహా... సాధకునికి వశ్యము కాగలదు.

శ్లో॥ భూతాంగేషు మలం గ్రాహ్యం సితాద్యా ప్రత్యహం స్మృతం।
తాంబూలే మిశ్రితం దత్వా కామార్తా వశినీ స్త్రియః॥

శుక్ర వారము మొదలు కొని, ప్రతి దినము పంచాంగముల యందలి మలమును గ్రహించి (రోజు కొక్క అంగము); దానిని తాంబూలము నందు కలిపి, తినిపించిన ఎడల... ఆ తాంబూలమును దినిన స్త్రీ- సాధకుని యందు కామ వాంఛ గలదై యుండి, శీఘ్రముగా వశవర్తనురాలు కాగలదు.

శ్లో॥ భాను దర్శ భవేత్కాలే బ్రధ్నం సంగ్రాహ్య ప్లక్షకే।
హస్తే ధారయతే నిత్యం నర నారీ వశంకరమ్॥

అమావాస్య-ఆదివారము నాడు- రాత్రి వేళ యందు... జువ్వి చెట్టుపై నుండు 'బదనిక'ను- 'విధ్యుక్తము'గా గొని వచ్చి, నిత్యము- హస్తము నందు (మణి కట్టునకు) ధరింపుచున్న... సకల స్త్రీ, పురుష వశ్యము కాగలదు.

శ్లో॥ అమాయాం భాను వారే చ న్యగ్రోధ తరు బ్రధ్నకం।
సంగ్రాహ్య ధారయే న్నిత్యం రాజాధికార మోహనమ్॥

అమావాస్య-ఆదివారము నాడు- నిశి రాత్రి యందు... మఱ్ఱి చెట్టుపై నుండు- బదనికను గొని వచ్చి, నిత్యము ధరింపు చుండిన యెడల... రాజులు, అధికారులు- సాధకుని జూచిన తోడనే... మోహితులై యుండ గలరు.

శ్లో॥ పుష్యార్కే శింశుపా బ్రధ్నం గురు పుష్యేతు దాడిమా।
గృహీత్వా రాత్రి కాలే చ ధారయే త్కార్య సాధనమ్॥

పుష్యార్క యోగము నందు- ఇరుగుడు చెట్టుపై గల బదనికను గానీ, గురు పుష్య యోగము నందు- దానిమ్మ చెట్టు మీద గల 'బదనిక'ను గానీ... రాత్రి కాలము నందు గొనివచ్చి, ధూప-దీపాదులచే నర్చించి, ధరించినచో... సాధకులకు- అన్ని విషయముల యందు... కార్య సాధన శీఘ్రముగా నగు చుండును.

శ్లో॥ పుష్యార్కే మాధవీ మూలం అర్కే హస్తార్క యోగకే।
బ్రహ్మార్కే సహదేవీం చ సర్వ లోక వశంకరమ్॥

పుష్యార్క యోగము నందు- తెల్ల గురువెంద చెట్టు వేరును, హస్తార్క యోగము నందు- తెల్ల జిల్లేడు వేరును, బ్రహ్మార్క యోగము నందు- తెల్ల సహదేవి చెట్టు వేరును గొని వచ్చి; ఆ మూడింటినీ కలిపి, కడియ ముగా జేసి, మణి బంధమునకు ధరించిన యెడల... లోకము నందు ఉన్న వా రెల్లరూ వశ్యము కాగలరు (సర్వ జన వశ్యము).

శ్లో॥ తురంగే నవమీ భృగౌ మూలం రుచిక సంజ్ఞికం।
ధారణం జారణం చైవ నర నారీ వశంకరమ్॥

అశ్వినీ నక్షత్రము గలిగిన నవమీ శుక్ర వారము నందు- విధి ప్రకార ముగా గొని వచ్చిన మాదీ ఫలపు చెట్టు యొక్క ఈశాన్య దిశావ్యాపిత మైన వేరును విధిగా పూజించి; ధరించినను లేదా దానిని ఎవరి శిరమునం దైన విడచినను... అట్టి స్త్రీ, పురుషులు సులభముగా వశము కాగలరు.

శ్లో॥ చిత్ర మూలం త్వపా మార్గం సుమనా పుష్ప సంయుతం।
ధారణే ఘ్రాణనే చైవ వశమా యాంతి తత్క్షణాత్॥

చిత్తా నక్షత్రము గలిగిన దిన మందు- చిత్ర మూలమును, ఉత్తర ఫల్గుణీ నక్షత్ర దినమునం దుత్త రేణిని గొనివచ్చి; ఆ రెండింటితో... జాజి పుష్పములను కలిపి ధరింప జేసినను, వాసన చూపించినను... అట్టి వా రెవ రైనా తక్షణమే వశము కాగలరు.

శ్లో॥ పుష్ప పంచక మాదాయ ఏక కాలే చ సాధకః।
మాలే నేకీ కృతం కృత్వా మానినీ మద మోహితమ్॥

తంత్ర శాస్త్రము నందు పుష్ప పంచకముగా పేర్కొన బడిన... "కురవకము, వాసన్తి, కున్దము, నవమాలిక, చామ్పేయము" అను పుష్పములను ఒకే దిన మందు గ్రహించి తెచ్చి; వాటి నన్నింటినీ... మాలగా గట్టి, అభిలషిత యైన స్త్రీకి ధరింప జేసిన... ఆ స్త్రీ మద విహ్వాలయై సాధకుని మోహించ గలదు.

శ్లో॥ భార్గవే భార్గవీ మూలం ఉదీచ్యా మర్క వాసరే।
స్వర్ణేన వేష్టయే ద్గురుం త్రైలోక్య మోహనం శుభమ్॥

శుక్ర వారము నందు- గతిక వేరును, అది వారము నందు- కురు వేరును గొనివచ్చి; పూజించి, బంగారపు తాయెత్తు నందు బెట్టి, గురు వారము నాడు ధరించిన యెడల... త్రిలోకములను మోహింప జేయ గల శక్తి లభించును.

శ్లో॥ వాలుకా మూల మాదాయ సోమ పర్వణి రాహునా।
పూజితా ధారయే న్నిత్యం సర్వ జన వశంకరమ్॥

రాహు గ్రస్తమైన చంద్ర గ్రహణ సమయము నందు- "కూతురు బుడమ" యను చెట్టు యొక్క వేరును (తూర్పుగా ప్రాకిన దానిని)- విధ్యుక్తముగా గొని వచ్చి, పూజించిన పిమ్మట ధరించిన మనుష్యునికి సర్వ జన వశ్యము కలుగును.

శ్లో॥ రోహిణ్యేందు సమా యోగే సంపాదితా పునర్నవా।

కట్యేన బంధితం మూలం స్త్రీణాం భర్తృ వశంకరమ్॥

'రోహిణీ నక్షత్రము'తో కూడి యున్న 'సోమ వారము' నాడు... విధ్యుక్త ముగా గొని రాబడిన గలిజేరు చెట్టు వేరును విధిగా పూజించి, నడుముకు కట్టుకొనుట వలన... స్త్రీలకు- తమ భర్తలు లోబడి యుండ గలరు.

శ్లో॥ సర్పభే భృగు దినే చ గృహీత్వా సురసా మూలం।

శిరోగ్రే నిక్షిప్తే చూర్ణం నారీ భర్తృ వశంకరమ్॥

అశ్లేషా నక్షత్రము కలిగి యున్న శుక్ర వారము నందు... సర్పాక్షి చెట్టు యొక్క వేరును- 'విధ్యుక్తము'గా గొని వచ్చి, నీడను ఎండించి, చూర్ణమును గావించి, ఆ చూర్ణమును- భర్త శిరము పైన చల్లిన యెడల... స్త్రీలకు- తమ భర్త వశ వర్తనుడై యుండ గలడు.

శ్లో॥ శైలూష ఫల మాదాయ ఛాయా శుష్కం చ కారయేత్।

చూర్ణం మధూక సంయుక్తం భోజ్య పానేషు యోజయేత్॥

బాగుగా పండిన మారేడు చెట్టు పండు, ఇప్ప పూవులను గొని వచ్చి; నీడ లోన ఎండించిన పిదప... చూర్ణమును గావించి, అన్న-పానాదుల యందు గానీ, తాంబూలము నందు గానీ... ఆ చూర్ణమును కలిపి, ఇచ్చిన యెడల... వాటిని సేవించిన వారు- దాసుల వలె చరించ గలరు.

శ్లో॥ న్యగ్రోధ బ్రధ్న మాదాయ నిశా పర్వణి భానునా।

స్వమూత్రే స్థాపితే వన్ధా ప్రత్యహ మర్క తప్తితమ్॥

సప్తాహం కారయే ద్విప్రా సూక్ష్మం చూర్ణం చ కారయేత్।

ఖానే పానే ప్రదాతవ్యం వశీకరణ మద్భుతమ్॥

అమావాస్య-ఆది వారము నాడు- రాత్రి నిశీథి సమయములో... మర్రి చెట్టు పైన గల 'బదనిక'ను- ఒంటరిగా గొని వచ్చి, రాత్రి వేళల యందు కంచు పాత్ర యందలి స్వమూత్రమునం దా బదనికను ఉంచి, పగలు

ఎండించుచూ... ఏడు దినములు చేసి, ఎనిమిదవ దినము నందు- దానిని మెత్తగా చూర్ణము గావించి; తినుబండారముల యందు గానీ, పానీయముల యందు గానీ కలిపి సేవింప జేసిన ఎడల... ఎంతటి పతివ్రత లైనను, కుల స్త్రీ లైనను... సాధకునికి- లొంగి పోయి; ధన-మాన-ప్రాణ సహితముగా... జీవితాంతము వశ పడి యుండ గలరు.

శ్లో॥ మాదీ ఫలం చ జంబీరం తైలం స్వమూత్ర మిశ్రితం।
శిరసే మర్దనం కృత్వా భర్తృ వశ్యం న సంశయః॥

మాదీఫల తైలము, నిమ్మ నూనెలను- 'సమ భాగములు'గా బాగుగా కలిపి; అందు... తన మూత్రమును కూడా కలిపి, భర్త యొక్క శిరము పైన మర్దన గావించిన యెడల... నిస్సందేహముగా ఆ స్త్రీకి- భర్త వశ పడి యుండ గలడు.

శ్లో॥ సంభోగే పతనా ద్వీర్యం వామ పాదేన లేపయేత్।
త్రివారం కుర్యాత్ తన్త్రం ధూర్త భార్యా వశంకరమ్॥

సంభోగ సమయము నందు చలించిన తన 'రేతస్సు'ను- గ్రహించి, తన భార్య యొక్క ఎడమ కాలి పాదమునకు లేపన మొనర్ప వలెను. ఈ విధముగా... వారమున కొకసారి చొప్పున మూడు పర్యాయములు గావించిన యెడల... ఎటువంటి గయ్యాళి భార్య యైననూ... తప్పక ఆ భర్తకు లొంగి యుండ గలదు.

శ్లో॥ శుక్లేందు ప్రథమా తిథీ నిశాయా మాద్య యామకం।
పాదాంగుష్ఠ ద్వయం పీడ్యా తస్య నారీ వశం ధృవమ్॥

శుక్ల పక్షము నందలి పాడ్యమీ సోమ వారము నాడు- నిశరాత్రి వేళ మొదటి యామము నందు... ఏ అతివ యొక్క రెండు పాదముల బొటన వ్రేళ్ళు తొక్కబడు చున్నవో... ఆ స్త్రీ- నిశ్చయముగా వశ వర్తను రాలై మెలగ గలదు.

శ్లో॥ సమూలం భృంగ రాజస్య సంగృహ్యా మర్క వాసరే।
గో ఘృతేనాం జనం కృత్వా సప్తాహ మధి వాసితమ్॥

కర్పూరం రోచనం మిశ్రం పూజితా విధివత్ క్రమాత్।

నేత్రాభ్యాం ధారయే ద్దీక్ష్యా వశ్యం జగత్త్రయం ధ్రువమ్॥

'ఆది వారము' నాడు- పగటి వేళ... 'గుంట కలగర చెట్టు'ను- సమూల ముగా గొని వచ్చి, దానిని... నీడలో ఎండించిన పిమ్మట... కాల్చి, మసిని చేసి, ఆవు నేతితో... అంజనము(కాటుక)గా తయారు చేయ వలెను. పిమ్మట... ఆ అంజనమును- ఏడు దినముల వఱకు ఒక పాత్రలో వేసి, మూత బిగించి ఉంచి; 8వ రోజు అందు... పచ్చ కర్పూరము, గోరోచనములను మిళితము గావించి; అటు తరువాత... ఎవ్వరి నైన నుద్దేశించి ధ్యాన నిష్ఠతో పూజ సల్పి, ఆ అంజనమును రెండు కనులకు పెట్టుకొని వెళ్ళగా... అట్టి వారు- చూచి నంత మాత్రముననే (మూడు లోకము లందలి వారు) వశ పడి యుండ గలరు.

శ్లో॥ శక్తి పీఠే అజా రక్తే మిశ్రితం సాధ్య వస్త్రకం।

శమీ శాఖే దృఢం బద్ధ్వా వశ్యం భవతి పర్వణి॥

శక్తి (గ్రామ దేవత) యొక్క దేవాలయము నందు- బలి పీఠము మీద మేకను బలి ఇచ్చినప్పుడు కాఱు రక్తములో 'సాధ్య' వస్త్రమును తడిపి యుంచి, అమావాస్య నాడు- రాత్రి వేళ... ఊరి బయట గల జమ్మి చెట్టు కొమ్మ కా వస్త్రమును గట్టిగా కట్టి రాగా... ఆ వస్త్రము ఎవరిదో... ఆ వ్యక్తి- జీవితాంతము 'సాధకుని'కి వశ పడి యుండ గలడు.

శ్లో॥ పర్కటీ బ్రధ్న మాదాయ అమాయాం భాను వాసరే।

పూజాంతే స్పర్శనే చైవ సాధ్య వశ్యం భవే ద్ధ్రువమ్॥

అమావాస్య-ఆది వారము నాడు- జువ్వి చెట్టుపై నుండు బదనికను గొని వచ్చి, పూజించిన పిమ్మట... దాని నెవ్వరికి తాకించిన... వారు వశ్యులు కాగలరు.

శ్లో॥ జీవన్తికా బదరీ యస్య సంగృహ్యా భృగు రోహిణీ।

పంచ మల సమాయుక్తం దద్యా త్సాధ్య వశంకరమ్॥

రోహిణీ నక్షత్ర యుక్తమై యున్న శుక్ర వారము నాడు- రేగు చెట్టుపై నుండు బదనికను గొని వచ్చి, పంచ మలములతో గలిపి, ఆహార-పానీయము లందిడి, సేవింప జేసిన... అట్టి వారు- శీఘ్రముగా వశ్యము నంద గలరు.

శ్లో॥ గాలవశ్ప మలం గ్రాహ్యం రోచనై స్సహ మర్దితం।

లలాటే తిలకం కుర్యాత్ నర నారీ వశంకరమ్॥

లొద్దుగ చెట్టు యొక్క బంకను గ్రహించి, గోరోచనముతో సహా బాగా మర్దించి; తిలకము జేసి, లలాటము నందు ధరించిన యెడల... స్త్రీ, పురుష లెల్లరు వశ వర్తనులై యుండ గలరు.

శ్లో॥ బర్హిశిఖాం సమూలం గృహీత్వా అర్క పుష్యకే।

స్వర్ణేన వేష్టయే ద్ధార్యం సభా వశ్యకరం ధ్రువమ్॥

పుష్యార్క యోగము సంభవించిన కాలము నందు... మయూర శిఖిని- 'సమూలము'గా గొని వచ్చి, పూజించి, బంగారపు కవచము నందు బిగించి, ధరించిన ఎడల... 'సభా వశ్యము' కలుగును. సభయం దున్న వా రెల్లరు... ముగ్ధులై యుండ గలరు.

శ్లో॥ మయూర శిఖి మాదాయ పుష్యభే గురు వాసరే।

తస్య ధారణ మాత్రేణ ప్రతి వాద వశంకరమ్॥

గురు పుష్య యోగము సిద్ధించిన రోజు... మయూర శిఖిని- పూజించి, విధ్యుక్తముగా గొని వచ్చి, ధరించినచో... తనకు ఎదురు నిలిచి వాదించు వా రెల్లరు శీఘ్రముగా లొంగిపో గలరు.

శ్లో॥ సంబలా ఫేన మాదాయ ఉత్పలై స్సహ మిశ్రితం।

చిత్రా వర్ణ సమాయుక్తం ధూపం దద్యా త్సభాంతరే॥

సంబరేణి చెట్టు యొక్క నురగను- చెంగల్వ కోష్టు, బుడమ ఆకుల చూర్ణముతో సహా కలిపి; సభల యందు ధూపము వేయగా... అచ్చటి సభికు లెల్లరు మంత్ర ముగ్ధులై యుండ గలరు.

శ్లో॥ అంశుమతీ చ కార్పాసీ భగలాణ్డీ ఉసీరకం।

కుర్యా చ్చూర్ణం సమం జ్ఞేయం ధూపోయం శత్రు మోహనమ్॥

వట్టి వేళ్ళు, బొద్ది కూర, పమిడి ప్రత్తి గింజలు, ముయ్యాకు పొన్నచెట్టు పత్రములు... వీటిని నీడలో ఎండించి; మెత్తగా చూర్ణము గావించి, గుగ్గిలము నందు కలిపి, శత్రు సమూహ మున్న చోట ధూపము వేసిన యెడల... ఆ శత్రువు లెల్లరు మోహితులై యుండ గలరు.

శ్లో॥ క్షీరికా క్షీర మాదాయ అశ్విన్యాం పూర్ణిమా తిథౌ।

ఇఙ్గుదీ ఫల యుక్తేన దద్యా ద్వశ్యకరం ధ్రువమ్॥

పాల చెట్టు యొక్క పాలను గ్రహించి తెచ్చి, గార పండ్లచే లేహ్యము గావించి, భోజ్య పదార్థముల యందు గలిపి, తినిపించిన ఎడల... ఎవరైనను తప్పక వశ పడ గలరు.

శ్లో॥ విష్ణు క్రాంతా చ కాష్ఠీలా మృద్వీలా కోకిలా శ్శుభా।

మూలాని వేష్టయే ద్ధార్యం అధికార వశంకరమ్॥

శుభకర మైన తిథి, వార, నక్షత్రముల యందు- విష్ణు క్రాంత, అరటి, ద్రాక్ష, గొలిముడి చెట్ల యొక్క 'వేరుల'ను- విధి పూర్వకముగా గొని వచ్చి; పూజించి, కడియముగా చేసి, దండచేతికి ధరించిన యెడల... (ప్రభుత్వ) అధికారులు వశ మంద గలరు.

శ్లో॥ వికసా కేశవల్లీ చ మూలౌ సంగృహ్యా పర్వణీ।

పూజితా వేష్టయే ద్ధార్యా ప్రభు వశ్యకరం ధ్రువమ్॥

అమావాస్య నిండుగా కలిగి యున్న దిన మందు- మంజిష్ఠ, ఉత్తరేణి చెట్టు వేరులను- విధ్యుక్తముగా గొని వచ్చి; పూజించిన పిమ్మట... కవచము నందుంచి, ధరించిన యెడల... ప్రభువులు తప్పక వశ పడ గలరు.

శ్లో॥ పాఠీ మూలం సమాదాయ నిశాయా మర్క పుష్యకే।

మూలేన శోధయే ద్గ్రాహ్యం సద్యో వశ్యతి పాలకః॥

పుష్యార్క యోగము ప్రాప్తించిన రాత్రి వేళల యందు... చిత్ర మూల మునకు- ఓషధీ దిగ్బంధ నాదు లొనర్చి, ఈశాన్య దిశగా పాటినట్టి వేరును గ్రహించి దెచ్చి, మూలము చేత శోధన-సంస్కారములను జరిపిన పిమ్మట... శరీరము పైన ధరించిన యెడల... పరిపాలకులు- వెను వెంటనే... వశ్యులు కాగలరు.

శ్లో॥ పర్ణా సమూల మాదాయ శర త్పూర్ణేందు యోగకే।
రోచనేన సమాయుక్తం భృత్యు జన వశంకరమ్॥

'శరత్కాలము' నందలి పూర్ణిమా-సోమ వారము నాడు- రాత్రి వేళలో నల్ల గగ్గెర చెట్టును- పూజించి, పశ్చిమ దిశగా పాటిన వేరును- విధ్యుక్తముగా గ్రహించి తెచ్చి, 'గోరోచన యుక్తము'గా కవచము నం దిమిడ్చి, ధరించినచో... వ్యతిరేకముగా నున్న భృత్యులు- వశ్యులు కాగలరు.

శ్లో॥ మూలం గృహీత్వా ఉహి నేత్రీ అమాయా మర్క వాసరే।
కంఠే ధారయితాం శ్రేష్ఠం దాస దాసీ వశంకరమ్॥

'అమావాస్య-ఆది వారము' నాడు- 'సర్పాక్షి చెట్టు యొక్క వేరు'ను విధ్యుక్తముగా గ్రహించి దెచ్చి, పూజించిన పిమ్మట కంఠము నందు ధరించిన యెడల... దాస-దాసీ జనములు అనుకూలురై యుండ గలరు.

శ్లో॥ బిల్వ పత్రే మధుం దత్వా పిపీలికాః బలిం హరేత్।
వారాణి పంచ దశాని శుక్రే లక్ష్మి వశంకరమ్॥

ఐదు మారేడు దళముల యందు- తేనెను ఉంచి, ప్రతి శుక్ర వారము చీమలకు సంతర్పణ గావింపు చుండ వలెను. ఈ ప్రకారముగ... పదు నైదు శుక్ర వారములు జరిపిన యెడల... లక్ష్మి దేవి అనుగ్రహించ గలదు.

శ్లో॥ కాక పక్షం సమాదాయ రక్త వర్ణైశ్చ నేత్రకం।
ప్రత్యహం పూజనం కృత్వా ధన ధాన్య వశంకరమ్॥

'ఎఱ్ఱని రంగు, ఎఱ్ఱని నేత్రము'లు కలిగినట్టి కాకి యొక్క ఱెక్కలను గొని వచ్చి; దీని ఈకలను- ధన స్థానము నందుంచి, ప్రతి దినము పూజింపు చుండిన ఎడల... ధన-ధాన్య సమృద్ధిని కలిగి యుండ గలరు.

("సజీవీ సఫలం భవేత్" యని చెప్పి యుండుట వలన... ఆ కాకి- జీవించి యుండిననే... యోగ క్రియ సిద్ధించ గలదు).

శ్లో॥ ధాన్యాని చ పల్లవా స్యమృతై ర్గంధాష్ట సంయుతం।
తాంబూలం నారికేళం చ పుష్పాక్షత సమన్వితం॥
నూతనం ఘటమా పూర్య మూలేన బంధనం కురు।
సంస్థాప్య పిప్పలా మూలే నిశాయాం భాను పర్వణి॥
అంత్యే ప్రదక్షిణం కృత్వా సచేల స్నాన మాచరేత్।
దారిద్ర్య హరణం తంత్రం ధన ధాన్య వివృద్ధనమ్॥

అమావాస్య-ఆది వారమునా డొక నూతన ఘటమును దెచ్చి, అందు... నవ ధాన్యములను, పంచామృతములు, అష్ట గంధములను; తాంబూలము, కొబ్బరి కాయలను, పుష్పాక్షతలను ఉంచి (పోసి); పూజలు గావించి; పసుపు గుడ్డ చేత మూతను బిగించి, రాత్రి కాలము నందు... ఊరి బయట గల రావి చెట్టు యొక్క మొదలుకు సమీపము నందు పాతి వేసి; ఆ కుండకు, చెట్టుకు 'ప్రదక్షిణ-నమస్కారము'లను గావించి; తిరిగి వచ్చిన తరువాత... కట్టుకున్న వస్త్రములతో సహా... శిరః స్నానము గావించిన యెడల... ఘోర దరిద్ర బాధలు సైతము... అంతరించి, ధన-ధాన్య సంపదలు చేకుఱ గలవు. ఇది... అత్యుత్తమ మైన లక్ష్మీ వశీకరణ తంత్రము!

శ్లో॥ హస్తార్కే రోచనం గ్రాహ్యం గురు పుష్యేతు కుంకుమా।
పుష్యార్కే ఈశ్వరీ శ్వేతా తిలకం ధన వర్ధనమ్॥

హస్తార్క యోగము నందు- గోరోజనమును మర్దించి యుంచి; గురు 'పుష్య యోగము' నందు- 'కుంకుమ పువ్వు'ను జేర్చి, మర్దించి; పుష్యార్క యోగము నందు- తెల్ల ఈశ్వరి వేరును దెచ్చి, పై రెండింటి తోడను చేర్చి, తిలక మొనర్చి; నిత్యము ధరింపు చుండిన యెడల... ధనము వృద్ధి కాగలదు.

శ్లో॥ గ్రామ మధ్యే ఘటం స్థాప్య చతుర్దిక్షుమ వారిణా।

న్యగ్రోధశ్చ జటా మూలం నిక్షిప్య జల భాండకే॥

నివేద యామి దధ్యన్నం ధూప దీప సమన్వితం।

అభిషించే దేక ధారా తజ్జలం వర్ష సంభవమ్॥

ఒక నూతన ఘటమును- గ్రామ మధ్యమము నందుంచి, అందులో- నాలుగు దిక్కుల యందలి నీటిని దెచ్చి పోసి; మర్రి ఊడలు, వేరును కలిపి పూజించి; పెరుగు కలిపిన అన్నమును నివేదన మొసంగి, ధూప-దీపాదుల నిచ్చి, ఆ ఘటము నందలి నీటిని- భూమిపై ఏక ధారగా పోసిన యెడల... మేఘ వశ్యము కలిగి, వర్షములు కురియ గలవు.

శ్లో॥ బకస్య మల మాదాయ అభిజి ద్భాను వాసరె।

గ్రామ శక్తి కర యుగ్మే నిక్షిప్త్వా వర్ష సంభవమ్॥

అభిజిత్ నక్షత్రము'ను కలిగి యున్నట్టి 'ఆది వారము' నాడు- కొంగ యొక్క మలమును గ్రహించి దెచ్చి, గ్రామ దేవత యొక్క రెండు చేతులలో నుంచిన ఎడల... ఆ గ్రామము నందు వర్షములు కురియ గలవు.

శ్లో॥ బ్రాహ్మీ వర్ణాని సంగృహ్య రసం శిలాను లేపయేత్।

తచ్ఛిలా స్థాపే త్క్యాపే వర్షం భవతి నిశ్చయమ్॥

శుభకర మైన తిథి-వారాదులు కలిగిన దిన మందు- సరస్వతి చెట్టు యొక్క ఆకులను దెచ్చి, రసము తీసి, తెల్లని పాషాణమునకు బూసి, జల సంజ్ఞికము లైన రాశుల యందు- ఆ పాషాణమును అనగా... బావి, చెరువు మున్నగు వాటి యందు పాతి వేసిన యెడల... తప్పక వర్షములు సంభవించ గలవు.

శ్లో॥ పిప్పలా నిమ్బ సంయుక్తా గ్రామారామే శుభ స్థితా॥

పూజాంతే ధారణే చైవ దుష్ట మారీ వశంకరమ్॥

గ్రామము యొక్క 'బహిః ప్రదేశము' నందు నెలకొని యుండి, శుభ స్థితి కలిగిన (పెన వేసికొని యున్న) వేప-రావి చెట్లను పూజించి; వాటి యొక్క ఉత్తరపు వైపు వేరులను గ్రహించి దెచ్చి, ధరించిన యెడల... విషూచి, మారి మొదలగు అంటు వ్యాధులు దరి జేర జాలవు.

శ్లో॥ రుద్రాక్ష ఫల మాదాయ తులసీ రస మిశ్రితం।

గంధం విలేపయే ద్గాత్రే మహా మారీ వశంకరమ్॥

రుద్రాక్షను- తులసి ఆకుల రసముతో నఱగ దీసి, గంధ మొనర్చి, ఆ గంధమును- శరీరమునకు లేపన మొనర్చిన యెడల... మహా మారి (పెద్దమ్మ వారు) సైతము వశ పడ గలదు. అనగా... వ్యాధి నివారించ బడ గలదు.

శ్లో॥ బ్రహ్మ దండి చితా భస్మః చెంగల్వ సమ మిశ్రితం।

తస్యాంగే నిక్షిపే ద్భౌమే వశమానంతి తత్క్షణాత్॥

బ్రహ్మ దండి, చెంగల్వ కోష్టు, చితా భస్మము వీటిని సమ భాగములుగా గ్రహించి; మంగళ వారము నాడు ఎవరి శిరముపై జల్లినచో... వారు ఆ క్షణ మందే వశ పడ గలరు.

శ్లో॥ నాగ కేసర చూర్ణాని ఘృతేన పాకయే త్సుధీః॥

ప్రత్యహం ప్రాసయే న్నారీ గర్భ వశ్యకరం ధ్రువమ్॥

నాగ కేసరములను- మెత్తగా చూర్ణించి, ఆవు నేతితో- పాకమును బట్టి, కొంచెము పాత బెల్లమును కూడా కలిపి, బహిష్టు ఐన నాలుగవ రోజు నుండి వరుసగా ప్రతి దినము సేవింపు చుండినచో... స్త్రీలకు- గర్భ వశ్యము జరిగి, సంతాన ప్రాప్తి కలుగును.

శ్లో॥ పత్ర మేకం ఫలాస్త్రన్య గర్భిణీ పయ సాన్వితం।

తాని పీత్వా చ యా వంధ్యా పుత్రిణీ భవతి ధ్రువమ్॥

ఏవం సప్త దినం కృత్వా శోకోద్వేగ వివర్జితం।

పతి సంగయుతా నారీ లఘ్వాహారం ప్రదాపయేత్॥

మోదుగు చెట్టు ఆకును దెచ్చి, గర్భవతిగా నున్న స్త్రీ యొక్క చనుబాలతో మర్దించి, ఋతువతి యైనది మొదలుగా... ఏడు దినముల పాటు సేవించ వలెను. శోకము, ఉద్వేగము (ఆవేశము) లను వీడి; ఈ ప్రకారము... ఓషధిని సేవింపుచూ, భర్తతో సంగమించిన ఎడల... గర్భ వశ్యము జరిగి, సంతానవతి కాగలదు.

శ్లో॥ ఏక మే వతు రుద్రాక్షం సర్పాక్షీం కర్ష మాత్రకం।

ఏక వర్ణ గవాక్షీరం ఋతు కాలే ప్రదాపయేత్॥

ఏవం సప్త దినం కుర్యాత్ వంధ్యా భవతి పుత్రిణీ।

యస్మై కస్మై నదాతవ్యం నాన్యథా మమ భాషితమ్॥

ఒక రుద్రాక్ష పండును- 16 మినుప గింజల ఎత్తు సర్పాక్షిలోన కలిపి, మర్దించి, ఒకే వర్ణము గల ఆవు పాల తో... ఋతు దినము మొదలు ఏడు దినముల వఱకును సేవించిన యెడల... స్త్రీలు- గర్భ వతులై, సంతానమును బడయ గలరు.

శ్లో॥ శీత తోయేన సంపేష్య శర పుంఖీయ మూలకం।

కర్షం పీత్వా లభే ద్గర్భం సా నారీ పతి సంగమే॥

తెల్ల వెంపలి వేరులను-గొని వచ్చి, మెత్తగా నలుగగొట్టి, దీనిని... చల్లని నీటితో... రోజూ 2 తులముల ప్రమాణము సేవింపుచూ, పతితో సంగమించిన యెడల... స్త్రీ-గర్భ వతియై, సంతతిని బడయ గలదు. ఈ ప్రకారము... ఏడు మార్లు చేయ వలెను.

ఇతి వశ్య మోహన విధి స్సమాప్తః॥

తృతీయ పటలము
ఆకర్షణా విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి తంత్రం మిత్ర మాకర్షణమ్।

రక్త చన్దన మిశ్రేణ స్వ రక్తేన చ భూర్జకే॥

మధ్యే నామ లిఖిత్వాతు వర్తులం వేష్టయే త్తతః।

ప్రక్షిప్తే ద్ఘృత మధ్యేతు పూజయే ద్గంధ పుష్పకైః॥

ఇదం తంత్రం మహా గోప్యం ఆకృష్టి స్త్రీదినా ద్భవేత్॥

ఈశ్వరుడు- తన భక్తు డైన దత్తాత్రేయునికి... ఆకర్షణ తంత్ర రహస్య ములను గురించి చెప్పు చున్నాడు.

ఒక భూర్జర పత్రము పైన- తన రక్తముతో కలిసిన... ఎఱ్ఱ చందనముచే- ఆకర్షింప దలచిన మిత్రుని నామమును వ్రాసి, ఆ నామము చుట్టూ... వలయా కారముగా వర్తులమును లిఖించి, ఒక పాత్రలో పత్రము నుంచి, అపత్రము మునుగునట్లుగా ఆవు నెయ్యి పోసిన పిదప... గంధ, పుష్పములతో పూజించిన యెడల... ఆ మిత్రుడు తప్పక ఆకర్షితుడై, తన వద్దకు రాగలడు. అతి రహస్య మైన ఈ తంత్రము- చాల ఉత్తమ మైనది.

శ్లో॥ సంలిఖ్య నామాని చ భూర్జ మధ్యే।

గోరోచనా చందన కుంకుమాదిభిః॥

సంపూజ్య భూర్జం విధివత్ చ పశ్చాత్।

సూత్రేణ సంవేష్ట్య సుపాండు రేణ॥

శ్లో॥ సంతాప యేత్తం ఖదిరస్య వహ్నినా।

దిన త్రయం తంత్ర క్రియం త్రిసంధ్యమ్॥

ఏవం కృతే కర్షణి మాణి భద్రో।

దేశాంత రస్థం మనుజుం చ నూనమ్॥

కుంకుమ పువ్వు, చందనము, గోరోజనముల తోటి చేయ బడినట్టి కల్కముచే... భూర్జ పత్రము పైన- దేశాంతరము నందున్న మనుష్యుని గోత్ర- నామములను లిఖించి, 'విధ్యుక్తము'గా పూజించిన పిదప... ఆ పత్రమునకు- 'తెల్లని దారము'ను చుట్టి, తన శరీరమున కుపయోగించిన 'నలుగు పిండి' యందు దానిని బెట్టి, ఉండగా జేసి, ప్రతి దినమునూ... చంద్ర కట్టె నిప్పుల యొక్క వేడిచే... దానిని వేడిజేయు చుండ వలెను. ఈ ప్రకారము మూడు దినములు లేదా ఏడు దినముల వఱకు జరుపగా... ఎంత సుదూర ప్రాంత ముల యందున్న మనుష్యు డైనను- 'మణి భద్రు'ని శక్తిచే... ఆకర్షింప బడి, సాధకుని సన్నిధికి రాగలడు.

శ్లో॥ సాధ్య నామం లిఖే త్పత్రే పూజయే ద్గంధ పుష్పకైః॥

ప్రక్షిపేత్ లవణ మధ్యే భాండ స్యోదర సంస్థితః॥

ముఖం బద్ధ్వా శరావైశ్చ తాపయే త్ఖది రాగ్నినా।

శత యోజన మాకృష్య నిశ్చయం నర నారీణామ్॥

తన చిటికెన వ్రేలి రక్తము చేత... నొక పత్రము నందు- సాధ్య నామ మును... గోత్ర సహితముగా లిఖించి, గంధ పుష్పాదులచే పూజించిన పిమ్మట... ఒక క్రొత్త కుండ నిండుగా ఉప్పును బోసి, దాని మధ్య... నీ పత్రము నుంచి, మూకుడు బోర్లించి, ఆ కుండ యొక్క మూతిని గట్టిగా బంధించి, పొయ్యి మీద బెట్టి, క్రింద చంద్ర కట్టెల చేత మంట బెట్టుచున్న యెడల... మూడు లేదా ఐదు దినములలో... నూఱు యోజనముల దూరము నందున్న వారు కూడా... శీఘ్రముగా ఆకర్షింప బడ గలరు.

శ్లో॥ ఏరణ్డ పత్ర మాదాయ నిశాయాం భాను పర్వణి।

సాధ్య నామం లిఖే ద్రక్తే స్థాపయే ద్వహ్ని భూమిషు॥

సప్త రాత్రా వధ్యాకృష్య అస్థిరో మతి విభ్రమాః॥

అమావాస్య-ఆది వారము రాత్రి- నిశీధి సమయము లోన... ఆముదపు చెట్టు ఆకును దెచ్చి, దాని మీద తన రక్తముచే సాధ్య నామమును లిఖించి, నిరంతరము... అగ్ని మండెడు ప్రదేశముల యందు, భూమి అడుగున... ఆ పత్రమును పాతి వేసిన యెడల... నిలుకడ లేకుండ దిరుగు చుండిన చపల చిత్తులు ఆకర్షింప బడ గలరు.

శ్లో॥ శ్వేతార్క వృక్ష సమీపే ప్రజ్వాల్య ఘృత వర్తికం।
తాపయే న్నామ వర్ణాని నిశాయాం కర్షణం ధ్రువమ్॥

రాత్రి వేళల యందు... తెల్ల జిల్లేడు చెట్టు వద్ద- ఆవు నేతితో దీపారాధన గావించి, దాని సెగతో... సాధ్య నామాక్షరములను తపింప జేయు చుండిన... దూర ప్రాంతముల యందున్న వారు సైతము ఆకర్షితు లగుదురు.

శ్లో॥ శరీర మలజే పిష్టే నర రూపం వినిర్మితం।
స్వరక్త లిఖితం నామం నిక్షిప్తే ద్గర్భ సంస్థితమ్॥
ధూప దీపైశ్చ పూజా చ తాపయే త్ఖది రాగ్నినా।
నిశాయాం సప్త రాత్రాణి కుర్యా దాకర్షణం భవేత్॥

తన వంటికి బెట్టుకున్న 'నలుగు పిండి'చేత... నొక మనుష్య రూప ప్రతిమను తయారు జేసి, తన రక్తముతో... సాధ్య నామమును లిఖించినట్టి భుజ పత్రి య్యాకును- ఆ ప్రతిమ యొక్క గర్భము నందు ఇమిడ్చి, ధూప-దీపాదులచే పూజించిన పిదప... చంద్ర కట్టెల నిప్పుల యొక్క వేడి వలన- ఆ ప్రతిమను... తపింప జేయ వలెను. ఈ ప్రకారముగా... ఏడు దినముల పాటు రాత్రి వేళల యందు చేసిన యెడల... ఎంతటి 'దూరము' నందున్న స్త్రీ-పురుషు లైనను... తప్పక ఆకర్షితులై, సాధకుని యొద్దకు రాగలరు.

(పురుషులను ఆకర్షించుట కొఱకు... పురుషుల 'ప్రతిమ'లను, స్త్రీల విషయములో... స్త్రీల 'ప్రతిమ'లను చేయ వలెను)

శ్లో॥ పుష్యార్కే గ్రాహయే ప్రాత ర్నిర్గుండీ మూలజం శుభాం।
శుష్కీ కృత్యా చ చూర్ణాని నిక్షిప్తే త్సద్య మాకర్షణమ్॥

పుష్యార్క యోగము నందు- ప్రాతఃకాలములో... శుచి వ్రతులై, వావిలి చెట్టు యొక్క మూలమును గ్రహించి దెచ్చి, దానిని నీడలో బాగా ఎండించిన పిదప... చూర్ణించి యుంచి; ఎవరి శిరము మీద నుంచుదుమో... వారు ఎల్లరు సాధకుని అనుసరించి ఆకర్షితులై రాగలరు.

శ్లో॥ సితాసిత హరి ద్రక్తై ర్వర్ణై లేప చతుర్విధైః।
అంకోలస్య చ వృక్షస్య మూలం పూర్వ దిగాశ్రితమ్॥
కర్పూర మధునా లోఢ్య పూజాం కృత్వా విధానతః।
సాధ్య నామ యతై ర్వస్త్రై ర్వేష్టయే ద్వేద మూలికాః॥
ప్రేతేన సహ చరంతీ శ్మశానే స్థాపితే నవా।
ధన ధాన్య యుతైః రాజ్ఞో ఆకర్ష యతి నిశ్చయమ్॥

"తెలుపు, నలుపు, పసుపు, ఎఱుపు" అను నాలుగు 'వర్ణము'లు గల నాలుగు 'ఊడుగు' చెట్ల యొక్క మూలములను- 'తూర్పు, దక్షిణ, ఉత్తర, పశ్చిమము'ల యందు గల వానిని- 'విధ్యుక్తము'గా గ్రహించి దెచ్చి; వాటిని- పచ్చ కర్పూరము కలిపిన తేనె యందు మూడు మార్లు కడిగి, విధి యుక్తముగా పూజ యొనర్చి, సాధ్య గోత్ర-నామములను లిఖించి యున్న ఎఱ్ఱటి వస్త్రము నందు- వాటిని జుట్టి, 'ప్రేత కళేబరము' ప్రక్కన బెట్టి, శ్మశానమునకు జేరిన తరువాత... వాటిని దీసి; ఆ శ్మశానము నందే వేఱొక స్థలములో పాతి వేసిన యెడల... రాణులు, రాజులు, అధికారు లందఱూ- ధన-ధాన్య సహితముగా ఆకర్షింపబడి, సాధకుని యొద్దకు రాగలరు.

శ్లో॥ కుమ్భీ కాష్ఠం సమాదాయ సాధ్య నామ త్రయం లిఖేత్।
స్థాపితా కన్యకా గృహే తత్కన్యాకర్షతి ధ్రువమ్॥

మూడు మూలలు కలిగి యున్న నాలుగు అంగుళముల టేకు కఱ్ఱను దెచ్చి, కఱ్ఱ యొక్క మూడు వైపుల యందున- సాధ్య నామమును లిఖించి; సాధ్య కన్యక యొక్క స్వగృహము నందు స్థాపించిన యెడల... ఆ కన్యక- సాధకుని యందు ఆకర్షితురాలు కాగలదు.

శ్లో॥ శాల్మలీ కాష్ఠ మాదాయ సాధ్య నామై ర్యుతం శుభం।

గ్రామ మధ్యే ప్రతిష్ఠాప్య దివ్య మాకర్షణం భవేత్॥

అమావాస్య-ఆది వారము నాడు- బూరుగు వృక్షము యొక్క కొమ్మను దెచ్చి, దాని మీద సాధ్య నామమును వ్రాసి, గ్రామ మధ్య భాగములోన పాతి వేసిన యెడల... ఆ గ్రామము నందున్న చిన్న-పెద్ద లందఱునూ ఆకర్షితులు కాగలరు.

శ్లో॥ సమూలం శ్వేత గుంజాయాం ఛాయా శుష్కంచ చూర్ణయేత్।

మూర్ధస్థం నిక్షిప్తే చ్చూర్ణం సద్య మాకర్షణం భవేత్॥

పుష్యార్క యోగము నందు- తెల్ల గురివెంద చెట్టును- సమూలముగా గొని వచ్చి, నీడ లోన ఎండించిన పిదప... చూర్ణము గావించి, ఆ చూర్ణము నెవ్వరి శిరముపై జల్లిన... వా రెల్లరు ఆకర్షితులు కాగలరు.

శ్లో॥ అమాయా మర్క వారే చ శ్వేతార్క మూలమా హరేత్।

ప్రతిమాం కారయే త్కవిం వరదాభయ సంయుతమ్॥

భౌమే చ చతుర్థీం కృత్యా పూజయా చ విధానతః।

హస్తే రాత్రౌ నిశాకాలే ద్వార ముఖేన స్థాపయేత్॥

ప్రవాహ రూపయా నరాః ఆకర్ష యాంతి తద్గృహం।

రహస్యాతి రహస్యత్వం నాన్యథా శంకరోదితమ్॥

అమావాస్య-ఆది వారము నాడు- విధ్యుక్తముగా పూజించిన పిదప... ఉత్తర దిశగా పాఱి యున్న- ముదిరిన తెల్ల జిల్లేడు వేరును గ్రహించి దెచ్చి, దాని తోటి... 'పాశాంకుశ వరదాభయము'లు కలిగి యుండు విధముగా... విఘ్నేశ్వర ప్రతిమను జేయించి; చవితి-మంగళ వారమునం దా ప్రతిమకు- శాస్త్ర విధియుక్తముగా పూజ యొనర్చి, హస్తా నక్షత్రము గలిగిన అర్ధ రాత్రి సమయమునం దా ప్రతిమను ప్రధాన ద్వారమున కెదురుగా భూమి యందు స్థాపించి నట్లైన... ఆ గృహమునకు ప్రవాహ చందముగా జనము ఆకర్షితులగు చుండెదరు. ఇది... అతి రహస్య మైన తంత్రము! శంకరుని వాక్యము! దీని కన్యథాత్వ ముండదు.

శ్లో॥ ఏక వర్ణ గవా క్షీరం తథోష్ట్ర మహిషా అజా॥
కర్పూర మధు నామ యుక్తం సహదేవీ చ మిశ్రితమ్॥
పుష్యార్కే అంజనం కృత్వా ధారయే న్నేత్ర యుగ్మకం।
తస్య వీక్షణ మాత్రేణ సర్వ మాకర్షణం భవేత్॥

ఒకే వర్ణము గలిగి యున్న ఆవు, ఒంటె, గేదె, మేకల యొక్క పాలను గ్రహించి; అందులో... పచ్చ కర్పూరము, తేనె, సహదేవి చూర్ణములను కలిపి; 'పుష్యార్క యోగము' నందు- మర్దించి, 'అంజనము'గా జేసి, కనులకు బెట్టు కొని; మనము నందు దేనిని చింతించిన... ఆ చింతిత మైన సర్వము ఆకర్షించ బడ గలదు.

శ్లో॥ వాయుభే మంద వారే చ సంగ్రాహ్య వట బ్రధ్నకా।
త్రిలోహ వేష్టయే ద్ధార్యాకర్షణం పరమాద్భుతమ్॥

'స్వాతీ నక్షత్రము'తో కూడి యున్న శని వారము నందు- మర్రి చెట్టు మీద నున్న బదనికను గొని వచ్చి, పూజించిన పిదప... త్రిలోహముల యందు ఇమిడ్చి, ధరించిన యెడల... గొప్ప జనాకర్షణ శక్తి లభించ గలదు.

శ్లో॥ చతుర్దశ్యాం పరే పక్షే నిర్జనే చ శివాలయే।
అభిషేకం కుర్యా ద్రాత్రౌ సంపూర్ణ లవ ణాంబుజైః॥
ఏక ధారా విధిం ప్రోక్తం సాధ్యానాం గోత్ర నామకైః।
దిన త్రయం గమిష్యామి సాధ్య మాకర్షణం భవేత్॥

'కృష్ణ పక్షము' నందలి 'చతుర్దశి తిథి'యందున-'నిర్జన ప్రదేశము'ల యందున్న పాడు పడిన శివాలయములో... రాత్రి యంతయు ఉప్పు నీటిచే ఏక ధారగా శివ లింగమును- అభిషేకింపుచూ... సాధ్య వ్యక్తి యొక్క- గోత్ర, నామములను- భావన జేయు చున్న యెడల... మూడు దినములు గడచు సరికి... ఆ సాధ్య వ్యక్తి- ఆకర్షితుడై, సాధకుని సన్నిధికి చేర గలడు.

శ్లో॥ సంగ్రాహ్య మల పిష్ఠంతు స్త్రీయాణాం స్నాన కర్మణి।
స్త్రీ రూప ప్రతిమాం కృత్వా నామ గోత్రైశ్చ గర్భితమ్॥

సంపూజ్య గంధ పుష్పైశ్చ దాహయే త్ఖది రాగ్నినా।

సద్యో ఆకర్షయా నారీ సత్యం శంకర భాషితమ్॥

స్త్రీలు- స్నానమునకు పూర్వము వంటికి రాచుకోగా... రాలి పోయిన నలుగు బిండిని దెచ్చి. స్త్రీ రూపము గల ప్రతిమను జేసి, దాని గర్భమునం దా స్త్రీ యొక్క గోత్ర-నామములను వ్రాసి పెట్టి, గంధ-పుష్పాదులచే... పూజలను యొనర్చి. రాత్రి కాలము నందు ఆ ప్రతిమను చండ్ర కట్టె నిప్పులచే కాల్చిన యెడల... ఆ క్షణము నందే... ఆ స్త్రీ ఆకర్షితయై సాధకుని చెంతకు రాగలదు. ఇది సత్య మైన శంకరుని మాట!

శ్లో॥ సప్త పాద రజం గ్రాహ్యం మార్గ మధ్యే చ యోషితాః।

పారదం రోచనం చైవ స్వీయ రక్త సమన్వితమ్॥

గోత్ర నామ సమాయుక్తం ప్రతిమాం కారయే త్సుధీః।

ఉప చారైశ్చ సంపూజ్య స్థాపయే ద్వహ్ని గర్భిణా॥

సప్తాహం గమిష్యే త్పశ్చాత్ యా నార్యా ఉ కర్షతి ధ్రువమ్॥

మార్గ మధ్యము నందు నడచుచు యున్నప్పుడు... ఎడమ పాదము మొదలుకొని... స్త్రీయొక్క- ఏడు అడుగుల లోని మట్టిని గ్రహించ వలెను. తన రక్తము, పాదరసము, గోరోజనములలో ఆ 'మట్టి'ని చేర్చి; కలిపి, ప్రతిమగా జేసి, గోత్ర-నామములను వ్రాసి, వివిధోపచారములచే పూజించిన పిమ్మట... ఆ ప్రతిమను- ఎప్పుడునూ ఆరిపోక... మండు చుండెడి పొయ్యికి- అడుగు భాగము లోన పాతి పెట్టిన యెడల... 'ఏడు దినము'లు గతించిన పిమ్మట... సాధ్య స్త్రీ- తప్పక ఆకర్షితయై, సాధకుని వద్దకు రాగలదు.

శ్లో॥ అమార్కే మృత్తికాం గ్రాహ్యం నదీనా ముభయోరపి।

కేశవల్లీ రసే నైవ కారయేత్ ప్రతిమాం శుభామ్॥

గోత్ర నామ సమా యుక్తే పూజయే ద్భృగు పూర్ణిమా।

నిధాయ ప్రతిమాం పాత్రే స్థాపయేత్ రుద్ర భూమిషు॥

అర్కాహం గతన్నారీ చంచలాయే భవతి ధ్రువం।

పశ్చా దాకర్షితా బాలా సాధక స్థల సన్నిధిమ్॥

'అమార్క యోగము' నందు- నదికి ఇరువైపులను గల 'మట్టి'ని దెచ్చి, ఆ మట్టి యందు ఉత్తరేణి ఆకుల రసమును పోసి, కలిపి, 'ప్రతిమ'ను జేయ వలెను. ఆ 'ప్రతిమ'కు- 'సాధ్య స్త్రీ' యొక్క 'గోత్ర-నామము'లు లిఖించిన పత్రమును గ్రుచ్చి, 'పూర్ణిమా-శుక్ర వారము' నందు- రాత్రి వఱకు బూజించి, ఆ రాత్రి యందు ఆ ప్రతిమను రుద్ర భూమి యందు పాతి వేసిన యెడల... పన్నెండు దినములు జరుగు సరికి... సాధ్య స్త్రీ యందు- మనో చంచలత సంభవించి, క్రమముగా "సాధకుని చేర వలెన"ను కాంక్ష ఉధృతమై, సాధకు డున్న ప్రదేశమునకు ఆకర్షితయై రాగలదు.

శ్లో॥ రోచనా కుంకుమం చైవ అంగుష్ఠం రక్త మిశ్రితం।

తిలకం ధారయే న్నిత్యం సద్య దాకర్షణం భవేత్॥

గోరోజనము, కుంకుమ పువ్వులను- తన 'బొటన వ్రేలి రక్తము' తోటి నూఱి; తిలక మొనర్చి, ప్రతి దినము- నుదుట ధరించు చుండిన యెడల... సంఘమునం దద్భుత మైన ఆకర్షణ శక్తిని బడయ గలరు.

శ్లో॥ భౌమేవా అర్క వారేవ సంయుతే వాయుభే నిశి।

సమాదాయ నృక పాలం సాధ్య నామ లిఖై ర్సృధైః॥

ప్రత్యహం తాపయే ద్రాత్రౌ ఖది రాంగార వహ్నినా।

సప్త దినా త్పరో న్మర్త్యే ధ్రువ మాకర్షణం భవేత్॥

స్వాతీ నక్షత్రముతో కూడిన మంగళ వారము నందు గానీ, ఆది వారము నందు గానీ... నిశి రాత్రి యందు నరుని యొక్క కపాల భాగమును గ్రహించి, తెచ్చి, దానిపై తన అనామికా రక్తముతో సాధ్య నామమును లిఖించి, చంద్ర కట్టెల యొక్క బొగ్గులచే నేర్పడిన అగ్ని యందున- ఈ కపాలమును తాపన మొనర్చు చుండ వలెను. ఈ విధముగా... వరుసగా- 'ఏడు రాత్రులు' చేయు

సరికి... సాధ్య నామము గల వ్యక్తి- ఎంత దూరమునం దున్నప్పటికీ... తప్పక ఆకర్షితుడై, సాధకుని యొద్దకు చేర గలడు.

శ్లో॥ శోఫఘ్నీ భాను పుష్యేతు శపర్ణీ భృగ్వశ్వినా।
గ్రాహయేత్ తూర్పు మూలాని కర్షణం ధారయే ద్ధ్రువమ్॥

పుష్యార్క యోగము నందు- తెల్లటి గలిజేరు వేరును, అశ్వినీ నక్షత్రము గల శుక్ర వారము నందు...సోమింద చెట్టు వేరును- వీటిని... తూర్పు దిశగా పాకిన వాటిని తెచ్చి; పూజించిన పిదప... ఎవరిని ఉద్దేశించి ధరింపబడునో... అట్టి వారు- తప్పక ఆకర్షింప బడ గలరు.

శ్లో॥ ప్రథమా పుష్పిణీ వస్త్రం సూతికా తథై వ చ।
అర్క వారే సమాదాయ భస్మం కృత్యా శవాగ్నినా॥
రోచనా సప్తలా యుక్తే ధూపం దద్యాత్ స్త్రియా ముఖే।
వివ శాకర్షతా నారీ నిశ్చయం పరమాద్భుతమ్॥

ఆది (భాను) వారము నాడు- ప్రథమ రజస్వల ఐన కన్యక యొక్క రజో వస్త్రమును; అదే విధముగా... ఆది వారము రోజున- మొదటి సారిగా ప్రసవించిన స్త్రీ యొక్క వస్త్రమును గ్రహించి తెచ్చి; ఆ దిన మందే... రాత్రి వేళ- శవాగ్ని చేత ఆ రెండు వస్త్రములను భస్మము గావించి, ఆ భస్మము నందు- 'సంబరేణి చెట్టు యొక్క సమూల చూర్ణము', 'గోరోజనము'లను కలిపి; ఏ స్త్రీకి- ధూపము వేయ బడునో... ఆ స్త్రీ- వివశయై; 'అత్యద్భుతము'గా సాధకుని వెంట రాగలదు. ఇది నిశ్చయము!

శ్లో॥ కార్పాసీ అజ శృంగీ చ జటిలా చ వరాంగకమ్।
సమూల చూర్ణ ధూపం చ సద్య దాకర్షణం భవేత్॥

పుష్యార్క, హస్తార్క యోగముల యందు- ప్రత్తి చెట్టు, జుష్టపు చెట్టు, జటామాంసి, లవంగములను- సమూలముగా గొనితెచ్చి; నీడను ఎండించి, పిదప... చూర్ణమును గావించి, దీని తోటి- నెవ్వరికి ధూపము వేయ బడునో... అవ్వారు- ఆ క్షణ మందే ఆకర్షితులై రాగలరు.

శ్లో॥ కలశీ మూల మాదాయ ఈశాన్యా మర్క వాసరే।

ఉత్తమాంగే క్షిపే ద్రాత్రౌ సమాకర్షతి యోషితా॥

ఆది వారము నాడు... 'నక్క తోక పొన్న చెట్టు'ను- 'విధ్యుక్తము'గా పూజించి, ఈశాన్యముగా పాఱిన వేరును గ్రహించి దెచ్చి, రాత్రి యందు... ఏ స్త్రీ యొక్క శిరముపై నుంచ బడునో... ఆ స్త్రీ వెను వెంటనే ఆకర్షిత మగును.

శ్లో॥ అమార్కే ఖదిరా బ్రధ్నా గృహీత్వా మధ్య రాత్రిణా।

శయ్యాతలే వినిక్షిప్య ఆకర్షయే త్రిరాత్రకమ్॥

అమావాస్య-ఆది వారము నాడు- అర్ధ రాత్రి వేళ చంద్ర వృక్షము మీద నున్న బదనికను గొనివచ్చి, సాధ్య వ్యక్తి శయనించు- తల్పము యొక్క శిరో భాగమునం దుంచిన యెడల... మూడు రాత్రులు గడుచు సరికి- సాధ్యవ్యక్తి తప్పక ఆకర్షించబడును.

శ్లో॥ దశమ్యా మిందు యుక్తాయాం గృహీత్వా తింత్రిణీ వన్దా।

పూజాన్తే స్పర్శయే చ్చైవ స్పత్యా మాకర్షణం భవేత్॥

దశమీ-సోమ వారము రోజున- చింత చెట్టు పైనున్న బదనికను గొని వచ్చి, విధ్యుక్తముగా పూజించిన పిదప... ఆ 'బదనిక'ను- ఏ 'వ్యక్తి'కి తాకించ బడునో... ఆ వ్యక్తి ఆకర్షితు డగుట సత్యము!

శ్లో॥ కాకేందు పర్ణ మాదాయ భౌమే చతుర్దశి తిథి।

స్వరక్తేన లిఖే న్నామం ప్రవాహే చ విసర్జ యేత్॥

ప్రమదా ప్రతికూలో ఽపి సత్యా మాకర్షణం భవేత్॥

'మంగళ వారము'తో కూడిన చతుర్దశీ తిథి యందు- 'నల్లని తుమికి' చెట్టు యొక్క ఆకును గొని వచ్చి, దానిపై తన రక్తముచే సాధ్య వ్యక్తి గోత్ర-నామములను లిఖించి, నదీ ప్రవాహము నందు జాఱవిడిచి నపుడు... ప్రతి కూలముగా నున్న స్త్రీ యైె నప్పటికీ... ఆకర్షితయై సాధకుని దరి జేర గలదు.

శ్లో॥ శ్వేతార్క మూల మాదాయ సూర్యోపరాగ పర్వణి।
ప్రతిమాం కారయే ద్విప్ర గణేశం చ విధానతః॥
నామం మూలస్థ మాలిఖ్య పూజయే ద్విధి సమ్మతః।
చతుర్థీ భౌమ వారాంతే స్థాపయే త్తధి రాగ్నినా॥
సప్తాహం తాపయే ద్వహ్నిం ఖదిరేధ్మాని ప్రయత్నతః।
చతురంగ బలోపేతో స రాజాకర్షణం ధ్రువమ్॥

సూర్య గ్రహణ సమయము నందు- తెల్ల జిల్లేడు చెట్టును పూజించి, ఓషధీ దిగ్బంధన మొనర్చిన పిమ్మట... దాని యొక్క వేరును గ్రహించి, తెచ్చి, విధాన ప్రకారముగ 'గణపతి ప్రతిమ'ను జేయించి, దాని 'అడుగు భాగము' నందు- సాధ్య నామమును లిఖించి, విధి పురస్సరముగా పూజించిన పిమ్మట... చతుర్థీ తిథి కలిగి యున్నమంగళవారము నాలుగవ జామునం దా ప్రతిమను- కుండము మధ్యన స్థాపించి; అది మొదలుగా... ఏడు దినముల వఱకు- ఆ కుండము నందు... 'చంద్ర సమిధ'లను మండింపుచు యుండిన యెడల... దేశమును పరిపాలించు రాజు- 'చతురంగ బలము'లతో సహా... ఆకర్షితుడై; సాధకుని సమీపించ గలడు.

శ్లో॥ వల్మీక మృత్తు మాదాయ రక్తం కృకల మిశ్రితం।
కారయే త్సాధ్య ప్రతిమాం గోత్ర నామైశ్చ యోజితమ్॥
పూజయే దర్క పుష్పైశ్చ కుంకుమా చందనేన చ।
పృష్ఠతో స్థాపయే ద్దేవ్యాః సద్య దాకర్షణం భవేత్॥

సర్పములు నివసించెడు... పుట్టల యొక్క మట్టిని గొని వచ్చి, తొండ రక్తముచే తడిపి, సాధ్య ప్రతిమను చేసి, గోత్ర నామములు లిఖించిన పత్రము నా 'ప్రతిమా గర్భము'నం దిమడ్చ వలెను. ఆ తదుపరి... 'ప్రతిమ'కు- జిల్లేడు పువ్వుల చేతను, కుంకుమా-చందనాదుల చేతను- పూజలను యొనర్చి, దేవీ

ఆలయము నందు (గ్రామ దేవత అమ్మ వారికి వెనుక భాగములో)- స్థాపించిన యెడల... ఐదు దినములు యగు సరికి... సాధ్య వ్యక్తి ఆకర్షింప బడి, సాధకుని-యొద్దకు రాగలడు.

శ్లో॥ వల్కాలం సాల వృక్షస్య నిశాయాం జయ వాసరే।
పశు నామం విలిఖిత్వా ద్బంధయే ద్వార పట్టికే॥
సద్య మాకృష్య పశూనాం విలోమ బంధయే త్సుధీః॥

'మంగళ వారము' రాత్రి వేళ... 'నల్ల మద్ది చెట్టు' యొక్క పట్టను గొని వచ్చి, ఆ పట్ట యందు- పాఱి పోయినట్టి పశువు నామమును వ్రాసి, ఆ పశువు నివసించు శాల యొక్క 'ప్రధాన ద్వార బంధము'నకు- తల క్రిందులుగా కట్టి వేసినచో... ఆ పశువు యెచ్చట యున్నను శీఘ్రముగా తన శాలను తిరిగి జేర గలదు.

శ్లో॥ కాక జంఘౌ సమాదాయ విద్రుమా వర్ణ సంయుతం।
అమాయాం వాయు యుక్తేన పూజయే ద్ధన వేశ్మని॥
నిత్య మాకర్ష యా లక్ష్మీ కాక జంఘు ప్రభావతం।
సజీవంతి తస్య కాకా నిష్ఫలం తంత్ర కర్మణి॥

మిక్కిలి 'ఎఱ్ఱని వర్ణము' గల కాకి యొక్క 'ఱెక్క'ల యందలి ఈకలను గ్రహించి, స్వాతీ నక్షత్ర యుక్త మైన అమావాస్య నాడు ఆ ఈకలను- సంపత్ స్థానము నందుంచి, పూజించిన యెడల... ఆ ఈకలు- అందున్నంత కాలము నిత్యము... ఆ గృహము నందు- 'లక్ష్మీ ఆకర్షణము' జరిగి, విరివిగా ధన లబ్ధి చేకుఱు చుండ గలదు. (ఱెక్కలను గ్రహించిన తరువాత... ఆ కాకి జీవించని యెడల... ఈ తంత్రము నిష్ఫలమై సిద్ధింప నేఱదు.)

ఇత్యాకర్షణ విధి స్సమాప్తః॥

చతుర్థ పటలము
స్తంభన విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి తంత్రాణాం స్తంభనాని చ।
వివాదే వ్యవహారే చ అన్య కార్యే భవే ద్ధ్రువమ్॥
రోచనా భూర్జ పత్రేణ సంలేఖ్యం సువిచక్షణైః।
గోత్ర నామం ప్రకర్తవ్యం అచలా ఘృత సంస్థితమ్॥
ఏవం యః కురుతే మ్మర్త్యో ముఖ స్తంభన ముత్తమం।
ఇదం తంత్రం మహా గోప్యం నాన్యథా శంకరోదితమ్॥

పరమేశ్వరుడు- తన భక్తు డైనట్టి దత్తాత్రేయునికి... అతి 'రహస్యము' లైన స్తంభన తంత్రములను జెప్ప దొడగెను.

భూర్జర పత్రము నందు- గోరోచన కల్కము చేత సాధ్య గోత్ర-నామ ములను లిఖించి, పూజించిన పిదప... చలనము లేనట్టి నేతి పాత్ర యందు- నిక్షిప్త మొనర్చి, అతి రహస్యముగా నుంచిన యెడల... సాధ్య వ్యక్తి యొక్క ముఖ స్తంభన మగును. శంకరుని ఈ మాటకు అన్యథాత్వము కలుగదు.

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి శత్రో ర్వక్త్రస్య స్తంభనం।
యథా సంజాయతే వాదా శ్చత్రూణాం సహ సువ్రతే॥

శ్లో॥ ఘుట్టికా యాతు సంలేఖ్యం సాధ్య నామం సగోత్రతః।
తస్యో పరిస్థితా రేఖా వసు సంఖ్యాష్టదిక్ క్రమాత్॥
రేఖాంతే చ త్రిశూలాని తల్లిఖేచ్చ దిగష్టకే।
తత్రైవతు సు సంపూజ్యా శ్వేత పుష్పై ర్మలై శ్శుభైః॥

ఇఙ్గు దీ వృక్ష శాఖేన మార్జయే త్సంచ వారతః।
వాదేపి శునతాం యాం చ ముఖ స్తంభనం కరోత్యయమ్॥

శత్రువులు (ప్రత్యర్థులు)- వాదోపవాదము సలుపు సమయ మందు... సాధకుడు- తన ఇంటి గోడపైన మసి బొగ్గుతో... సాధ్య నామమును- గోత్ర సహితముగా వ్రాసి, దాని మీద ఎనిమిది దిక్కులకును వ్యాపించు విధముగా- త్రిశూల రేఖలను గీచి, తెల్లని గంధ-పుష్ప-ఫలాక్షతల తోటి పూజించి; అటు పిమ్మట... గార చెట్టు యొక్క కొమ్మచే... కుడి నుండి, ఎడమ ప్రక్కకు- ఐదు సార్లు తుడిచిన యెడల... శత్రువుల యొక్క ముఖము, వాక్కులు స్తంభనము కాగలవు.

శ్లో॥ సంగ్రాహ్యా శాల్మలీ మలం పుష్యార్కే గోపనీయతః।
మధూచ్ఛిష్టం చ సమ్మిశ్రా ప్రతిమాః కారయే ద్రిపుమ్॥
సంపూజ్యా సీత పుష్పైశ్చా గౌరీ చూర్ణం చ స్థాపయేత్।
స్తంభనం తత్ క్షణం యాంతి శత్రూణాం వక్ర చేష్టయోః॥

'పుష్యమీ నక్షత్రము' గలిగినట్టి 'ఆది వారము' నాడు... బూరుగు చెట్టు యొక్క జిగురును- రహస్యముగా గొనివచ్చి, తేనె మైనము నందు మిశ్రితము గావించి, దాని తోటి శత్రు రూపమైన 'ప్రతిమ'ను జేసి, పసుపు వర్ణము గలిగిన గంధ-పుష్పాక్షతలచే పూజించిన పిమ్మట... ఆ ప్రతిమను- పసుపు రాశి యందు స్థాపించిన యెడల... 'సాధ్య శత్రువు'ల యొక్క- ముఖము మరియు వివిధ చేష్టలు తక్షణ మందే స్తంభన మంద గలవు.

శ్లో॥ హరిద్రా మూల మాదాయ పౌర్ణమ్యా మిందు వాసరే।
ప్రతిమాం కరయే ద్విప్ర శత్రు రూపం తథైవ చ॥
గోత్ర నామ సమాయుక్తా పూజయేత్ మధ్య రాత్రిషు।
స్థాపయే ద్గ్రామ మధ్యే చ రిపు స్తంభన ముచ్యతే॥

'పూర్ణిమా-సోమ వారము' నందు... పసుపు చెట్టు యొక్క మూలమును గ్రహించి దెచ్చి, దాని తోటి... శత్రు రూప మైన ప్రతిమను జేసి, దానికి- సాధ్య

గోత్ర-నామములను జేర్చి, నిశి రాత్రుల యందు... 'విధ్యుక్తము'గా పూజించిన పిదప... అద్దానిని- గ్రామ మధ్యము నందు స్థాపించిన ఎడల... శత్రు స్తంభనము కాగలదు.

శ్లో॥ సమూలం కందరాలస్య ఛాయా శుష్కం చ చూర్ణయేత్।
ధూపం దద్యాన్ముఖే శత్రూన్ స్తంభనం తస్య చేష్టని॥

విధ్యుక్తముగా పూజించిన కొండగోగు చెట్టును- సమూలము(వేరు)తో గొనివచ్చి, నీడను ఎండించిన పిదప... చూర్ణము గావించి, ఎదుటను ధూపము వేయగా... శత్రు కృతమైన సర్వ చేష్టలు స్తంభించ గలవు.

శ్లో॥ సంకల్ప్యా గోత్ర నామైశ్చ బంధయే త్తులసీ శిరం।
తస్య బంధన మాత్రేణ శత్రూనాం స్తంభనం భవేత్॥

'సంకల్ప పూర్వకము'గా... సాధ్య గోత్ర-నామములను స్మరించి, తులసి చెట్టును పూజించి, ఆ తులసి శిరో భాగమును క్రిందకు వంచి, సూత్రముతో బంధింపగా... శత్రువులు బంధన మంద గలరు.

శ్లో॥ సుభిక్షా మూల మాదాయా నిశాయా మర్క వాసరే।
పూజయే ద్గంధ పుష్పైశ్చ జన స్తంభన కారకమ్॥

ఆది వారము-రాత్రి సమయము నందు... ఆరె చెట్టును పూజించి, దాని వేరును- విధ్యుక్తముగా తీసికొని వచ్చి, గంధ-పుష్పాదుల తోటి పూజించి, పిదప ధరించిన యెడల... నిశ్చయముగా జన స్తంభన గావించ గలదు.

శ్లో॥ సంగృహీత్వా కులీ మూల మాదాయా మర్క వాసరే।
గవా క్షీరేణ సంశోధ్య పూజయే త్పంచ రాత్రకమ్॥
హరిద్రా ఖండ యుక్తం చ పంచ లోహం చ వేష్టయేత్।
తస్య ధారణ మాత్రేణ సభా స్తంభన కారకమ్॥

అమావాస్య-ఆది వారము నందు... వాకుడు చెట్టును పూజించి, దాని వేరును- విధ్యుక్తముగా గ్రహించి దెచ్చి, ఆవు క్షీరముతో... శోధన జేసి, ఐదు దినములు శాస్త్రోక్తముగా పూజించిన పిదప... పసుపు కొమ్ముతో కలిపి, పంచ

లోహములతో జేయబడిన 'తాయెత్తు' నందు బెట్టి ధరించిన యెడల... సభల యందు ప్రత్యర్థు లెల్లరు స్తంభన మంద గలరు.

శ్లో॥ సంగృహ్య సోమవల్లీం చ అర్కే పరాగ పర్వణి।
సంపూజ్య పుష్ప గంధైశ్చ పీత వస్త్రేణ వేష్టయేత్॥
చక్రం ధారయతే నిత్యం దక్షిణే బాహు మూలతః॥
వివాదే విజయం చైవ ప్రత్యర్థి స్తంభనం భవేత్॥

సూర్య గ్రహణ సమయము నందు... తిప్ప చెట్టు తీగెను- విధ్యుక్తముగా గొని వచ్చి; గంధ, పుష్పాదుల చేత పూజించి; పసుపు పచ్చని పట్టు వస్త్రమును కూడ జత పఱచి, 'కడియము'గా జేసి, నిత్యము కుడి భుజమునకు ధరించిన యెడల... వాద, ప్రతి వాదముల యందున విజయము లభించుటయే గాక... ప్రత్యర్థులు స్తంభన మంద గలరు.

శ్లో॥ శిలాద్వయం సమాదాయ నిశాయా మర్క వాసరే।
స్వయ మేకేన సంగ్రాహ్యం ప్రేత వేశ్మని శ్వేతథా॥

శ్లో॥ గోత్ర నామం సమాలిఖ్య పూజయే చ్ఛిల యుగ్మకం।
స్థాపయే ద్మార్గ మధ్యే చ గమన స్తంభనం భవేత్॥

ఆది వారము- రాత్రి సమయము నందు... ఒంటరిగా... రుద్ర భూమిని జేరి, అట నుండి తెల్లని వర్ణము గల రెండు శిలలను స్వయముగా గ్రహించి దెచ్చి, వాటి మీద పసుపుతో- సాధ్య గోత్ర-నామములను లిఖించి, పూజించిన పిమ్మట... ఆ రెండు శిలలను- 'మార్గ మధ్యము'నం దిరు ప్రక్కల స్థాపించిన యెడల... సాధ్య వ్యక్తి ఆ మార్గము ద్వారా నడచుట కశక్తు డగును. ఇయ్యది గమన స్తంభన తంత్రము!

శ్లో॥ అశ్వత్థ వృక్ష మారుహ్య పుష్యమ్యాం రవి వాసరే।
సంగ్రాహ్య విధివత్ బ్రధ్నా పూజయే త్సిత కుసుమైః॥
ప్రేత వస్త్రేణ సంవేష్ట్య స్థాపయే ద్వాహ నాంతరే।
న చ రే ద్వాహనం తస్య స్తంభన తంత్ర మద్భుతమ్॥

పుష్యార్క యోగము నందు... రావి చెట్టు పైకెక్కి, దాని యొక్క బదనికను 'విధి పురస్సరము'గా తీసికొని వచ్చి, 'పసుపు వర్ణము' గల పుష్ప-గంధములతో. పూజించిన పిదప... ఏదేని శవమునకు ధరింప జేసిన వస్త్రమును- ఆ బదనికకు చుట్టి, ఏ వాహనమునం దైన పెట్టిన యెడల... ఆ వాహనము నడువ జాలక అద్భుతముగా స్తంభించి పోగలదు.

శ్లో॥ అస్థి కీలం సమాదాయ గార్ధభస్య త్రయాంగుళం।

నిక్షిప్య భౌమ వారేషు జ్వాలా స్తంభన ముచ్యతే॥

'మంగళ వారము' నందు 'గాడిద కళేబరము' నుండి- మూడు అంగుళ ములు గలిగిన ఎముకను గొని వచ్చి, బాగా మండెడు అగ్నియందు వైచినచో... ఆ అగ్నిని ఎంత ప్రజ్వలింప జేసినను... జ్వాలలు కలుగవు.

శ్లో॥ సూకరస్య వసా శ్రేష్ఠం కర్పూరేణ సమిశ్రితం।

కాయేన లేపయే ద్విప్రా అగ్ని స్తంభన కారణమ్॥

'సీమ పంది యొక్క క్రొవ్వు' నందు- తగినంత 'కర్పూరము'ను కలిపి, శరీరమునకు- లేపనము గావించు కొనిన పిదప... నిప్పుల యందు దిరుగాడి నను... అగ్ని కాలదు. ఇది అద్భుతమైన అగ్ని స్తంభన తంత్రము!

శ్లో॥ కర్పూరం పారదం మేఘం కలబందం రసం సమం।

కాయేన లేపయే ద్విద్యా ద్వహ్ని స్తంభన ముచ్యతే॥

కర్పూరము, పాదరసము, మేఘము (ఇది యొక రసాయన ద్రవ్యము! ప్రయోగ శాలలో లభించ గలదు. "క్వార్కరి" యని పేరు!) వీటిని- సమముగా కలబంద రసము తోటి గలిపి; మర్దించి, శరీరమునకు- లేపన మొనర్చిన... అద్భుతముగా అగ్ని స్తంభనము కాగలదు.

శ్లో॥ మండూకస్య వసా గ్రాహ్యం పుష్యమ్యా మర్క వాసరే।

సరస్వతీ రసై ర్యుక్తం వహ్ని స్తంభన మద్భుతమ్॥

పుష్యార్క యోగము నందు- కప్ప క్రొవ్వును గ్రహించి, సరస్వతీ ఆకుల రసము నందు కలిపి, దీనిని శరీరమునకు లేపన మొనర్చు కొనిన యెడల... అద్భుతముగా అగ్ని స్తంభనమై, శరీరము కాలదు.

శ్లో॥ గార్ధభస్య చ మూత్రాణి గృహీత్వా అర్క పర్వణి।
వహ్నినా ప్రోక్షయే న్మూత్రం వహ్ని స్తంభన కారకమ్॥

అమార్క యోగమున్న దినమందు- గాడిద యొక్క మూత్రమును పట్టి యుంచి, మంటలు కలిగి నప్పుడు ఆ మూత్రమును- 'దహన వహ్ని' యందు ప్రోక్షింపగా... తక్షణమే అగ్ని జ్వాల లుడిగి (అణగి) చల్ల బడ గలవు.

శ్లో॥ నాదేయీా మూల మాదాయ శ్రవిష్టా మిందు వాసరే।
బాహు మూలే దృఢం బద్ధ్వా అగ్ని స్తంభన కారణమ్॥

శ్రవణా నక్షత్రము కలిగిన సోమ వారము నాడు- నీరు బచ్చలి చెట్టును పూజించి, దాని వేరును తీసికొని వచ్చి, బాహు మూలముల యందు గట్టిగా కట్టు కొనిన యెడల... అగ్ని స్తంభనము కాగలదు.

శ్లో॥ గుంజా మూలం సమాదాయ పుష్యార్కే శ్వేత వర్ణని।
కవచే వేష్టయే ద్ధృత్వా శస్త్ర స్తంభన ముచ్యతే॥

పుష్యార్క యోగమున్నదినమందు- తెల్ల గురువెంద చెట్టును పూజించి, దాని యొక్క ఉత్తర దిశగా పాతీయున్న వేరును- విధ్యుక్తముగా గొని వచ్చి, పూజించిన పిదప... 'కడియము' నందు బెట్టి, ధరించిన యెడల... శత్రువులు ప్రయోగించు శస్త్రముల (కత్తులు మొ॥నవి) వలన భయ ముండదు.

శ్లో॥ గురు పుష్యే సమాదాయ శత వీర్యా సమూలకం।
ధృత్వా కంకణ వత్కృత్వా శస్త్ర స్తంభన మద్భుతమ్॥

గురు పుష్య యోగము నందు... నూఱు కణుపులు కలిగిన తెల్ల గఱిక తీగెను పూజించి, సమూలముగా తీసికొని వచ్చి, 'కంకణము' వలె ధరించిన... శస్త్ర స్తంభనము కాగలదు.

ఇతి స్తంభన విధి స్సమాప్తః॥

పంచమ పటలము
విద్వేషణ విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి తంత్రం ద్వేషణ కారకం।
కాక జంఘం సమాదాయ శత్రు నామ త్రయం లిఖేత్॥
అన్య స్యోలూక జంఘస్య పూర్వవత్ క్రమశో విధుః।
సూత్రేణ వేష్టయే ద్ధంఘే శ్మశానే స్థాపయే న్నిశి॥
అన్యోన్యం ద్వేషతే న్మర్త్యే నాన్యథా శంక రోదితమ్॥

సర్వ తంత్ర స్వతంత్రు డైన శంకరుడు- తన యందు అనురక్తు డైనట్టి భక్తుడు... 'దత్త దేవు'నికి- విద్వేషణ తంత్ర రహస్యములను జెప్ప దొడగెను. ఒక 'కాకి ఈక' యందు... తన శత్రువు యొక్క- 'గోత్ర-నామము'లను, అతని తల్లి నామమును వ్రాసి; అదే విధముగా... 'గుడ్ల గూబ ఈక' యందు- తన శత్రువునకు ఎవరితో ద్వేషము కలుగ వలెనో... అతని గోత్ర-నామములను, అతని 'తల్లి నామము'ను లిఖించి; ఈ రెండు 'ఈక'లను- ఎదు రెదురుగా నుంచి, సూత్రముచే కట్టి, రాత్రి వేళ యందు శ్మశానము నందు పాతి పైచిన యెడల... ఆ 'ఈక'లపై వ్రాసిన పేర్లు గల వా రిద్దఱు- ఎంత అన్యోన్యముగా యున్నప్పటికీ... 'నిష్కారణము'గా ద్వేషించు కొన గలరు. ఇది... నిశ్చయ మైన ఈశ్వరుని మాట! సత్యము!

శ్లో॥ గృధ్ర పక్ష మహి ఫేనం దద్యా ద్ధూపం సభాంతరే।
కలహం కారయే ద్విప్రా సభాయాం సర్వ పణ్డితాః॥

అమావాస్య యందు- పాము కుబుసమును, పూర్ణిమ యందు- గరుడ పక్షి ఈకను గ్రహించి; ధూప ద్రవ్యములగు- సాంబ్రాణి, గుగ్గిలము మొ॥గు వాటి యందు- కలిపి; పండిత సభల యందు- ధూపము వేసిన యెడల... అచ్చటి పండితు లందఱు పరస్పరము కలహించు కొన గలరు.

శ్లో॥ మార్జాలీ భృగు వారే చ పక్షి పాదం రవే ర్దినే।
ఉభయో శ్శత్రు శీర్షే చ పాతయే ద్రస బిందవః॥
ద్వేషయం త్యుభయో ర్మర్త్యే నిధనాంతం పునఃపునః॥

శుక్ర వారము నందు- "పిల్లి అడుగుచెట్టు" అను ఓషధిని, ఆది వారము నందు- "పిట్ట కాలు" అను ఓషధిని గొనివచ్చి; పరస్పర విరోధమును కలిగించ దలచిన వారిలో... ఒకరి శిరముపై- ఒక ఓషధీ రసమును, మరొకరి శిరముపై- రెండవ ఓషధీ రసమును పిండిన యెడల... వా రిరువురు ఆప్త మిత్రు లైనను, భార్య-భర్త లైనను... విద్వేషము నంది, మరణించు నంత వఱకు... కలహించు కొను చుండెదరు.

శ్లో॥ నింబ వృక్షం సమారుహ్య సూర్యోప రాగ పర్వణి।
తస్య బ్రధ్నా సమాకర్ష్య పూజయే త్పంచ రాత్రకమ్॥
కాలే బ్రధ్నా ద్విధాం కృత్వా నిక్షిప్తే చ్ఛత్రు వేశ్మని।
మిత్రో ఽపి శత్రు భావం చ ప్రత్యహం ద్వేషవా న్భవేత్॥

సూర్య గ్రహణము సంభవించి యున్నప్పుడు... ఊరి బయట గల వేప చెట్టు మీద కెక్కి, ఆ చెట్టునకు కలిగిన వేప బదనికను- విధ్యుక్తముగా గొని వచ్చి, 'ఐదు దినము'లు దానిని పూజించి యుంచ వలెను. సాధకుడు- తన కవసర మని తోచి నప్పుడు... ఆ బదనికను రెండు పార్శ్వములుగా నిలువునకు చీల్చి; కలహము కలిగింప దలచిన వారి ఇండ్లయం దా పార్శ్వముల నుంచిన యెడల... ఆ ఇండ్ల యజమానులు- ఆప్త మిత్రు లైనప్పటికీ... ఒకరి యందు దొకరు- శత్రు భావము కలిగిన వారై, ప్రతి దినమునూ ద్వేషించు కొనుచూ, కలహించు కొనుచూ నుండెదరు.

శ్లో॥ పుష్యార్కే నింబ మూలం చ అమార్కే వట మూలకం।
అర్కం భాను హస్తా చ ధుత్తూరం శని సప్తమీ॥
సంగ్రాహ్య సువహా మూలం మహీ పుత్రశ్చ షోడశే।
హవనం నామ ముచ్చార్య కారయే ద్వైర కారణమ్॥

పుష్యార్క యోగము నందు- వేప వేరును, అమార్క యోగము నందు- మఱ్ఱి చెట్టు వేరును, హస్తార్క యోగము నందు- తెల్ల జిల్లేడు వేరును, సప్తమీ-శని వారము నందు- నల్ల ఉమ్మెత్త వేరును, విశాఖ-మంగళ వారము నందు- నల్ల వావిలి వేరును- వీటిని విధ్యుక్తముగా గ్రహించి తెచ్చి; నీడలో- ఎండించిన పిదప... ఏ ఇరువురి గోత్ర-నామముల నుచ్చరింపుచూ... వాటిని 'హవనము' గావించెదరో... అట్టి వా రిరువురు- అన్యోన్య కలహ ప్రియులై, జీవితాంతము వైరము బూని యుండ గలరు.

శ్లో॥ రాజ్యాభ్యాం వైర జంతూనాం కారయేత్ పరివర్తనం।
తద్రాజ్యే కలహం కృత్వా సత్యం విద్వేషణం భవేత్॥

ఒక రాజ్యముతో- మఱొక రాజ్యమునకు వైరము కలిగింప వలె నన్న... ఒక రాజ్యము నందలి పిల్లిని- రెండవ రాజ్యము నందు విడచి, ఆ రెండవ రాజ్యము నందలి శునకమును- మొదటి రాజ్యము నందు వదలినచో... ఆ ఉభయ రాజ్యములకు వైరము గలిగి, పాలకులు- పరస్పర ద్వేష పూరితులై యుంత గలరు. ("వైర జంతువు ల"నగా... పిల్లి - శునకము; ఎలుక - పిల్లి; మేక - పులి; గోవు - పులి; పాము - ముంగిస; కాకి - గుడ్ల గూబ ఇత్యాదులుగా గ్రహించ వలెను.)

శ్లో॥ అశ్వత్థస్థ మూలూకం చ కాకానాం నింబ వృక్షకే।
గృహ కాష్ఠాని సంగృహ్య అమాయాం దిన మధ్యమే॥
కాష్ఠయో రుభయో రేకం కుర్యా ద్భస్మం చితాగ్నినా।
ఖానే పానే ప్రదాతవ్యం సైన్యానాం ద్వేషణం భవేత్॥

రావి చెట్టు పైనున్న- గుడ్ల గూబ గూడును, వేప చెట్టు పైనున్న- కాకి గూడును ఈ రెండింటిని అమావాస్య నాటి మధ్యాహ్నపు వేళ పడగొట్టి తెచ్చి; ఆ రెండు గూళ్ళ పుల్లలను కలిపి, చితి యందలి అగ్నిచే దహించి; భస్మము గావించి, ఆహార-పానీయములయం దుపయోగించిన... శత్రు సేనల లోని వారు- వారిలో వారు కలహించు కొను చుండెదరు.

శ్లో॥ శిరీష శింశుపా పుష్పౌ సంగ్రాహ్య భాను వద్భవేత్।
శిరశి నిక్షిప్తే న్మర్త్యే ద్వేషం కరోతి నిశ్చయమ్॥

'అమార్క యోగము' నందు- దిరిసెన పువ్వును, ఇరుగుడు పువ్వును గొని వచ్చి; 'ద్వేషము' కలిగింప దలచిన ఇరువురు మనుష్యులలో... ఒకరి శిరమునం దొకటి; మరొకరి శిరము నందు వేరొకటి నుంచగా... వా రిరువురు పరస్పరము ద్వేషమును కలిగి యుండ గలరు.

శ్లో॥ కాఞ్చనా కణికా మూలౌ సమాదాయ రవేర్దినే।

భానే పానే ప్రదాతవ్యం ద్వేషణం భవతి ధ్రువమ్॥

'ఆది వారము' నాడు- నాగ కేసర చెట్టు యొక్క వేరును, నెల్లి చెట్టు వేరును గొనివచ్చి; నీడను ఎండించి, విడి విడిగా చూర్ణము గావించిన పిదప... ఒకరికి- ఒక వేరు చూర్ణమును, మఱొకరికి- రెండవ వేరు చూర్ణమును అన్న పానముల యందు గలిపి సేవింప జేసిన యెడల... వా రిరువురునూ దేవ-దానవుల వలె... పరస్పరము విద్వేషణ కలిగి యుండెదరు.

శ్లో॥ పారీ కరీర వృక్షాభ్యాం మూలౌ సంగ్రాహ్య పర్వణి।

గృహౌ చ నిక్షిపే న్మూలౌ అన్యోన్యం ద్వేష కారణమ్॥

అమార్క యోగము నందు- చిత్ర మూల ఓషధీ చెట్టు యొక్క వేరును, వెణుతురు చెట్టు యొక్క వేరును విధ్యుక్తముగా గ్రహించి దెచ్చి; ఈ రెండినీ పూజించిన పిమ్మట... విద్వేషణ యొనర్ప దలచిన వారి గృహముల యందు ఒక రింటియం దొక వేరు, మరొకరి ఇంటి యందు- రెండవ వేరును బెట్టిన... ఆ వేరులు- ఆ ఇండ్ల యందు ఉన్నంత కాలము... ఆ ఇంటి యజమానులు- పరస్పరము ద్వేషమును కలిగి యుండ గలరు.

శ్లో॥ రుద్రేంద్రాగ్న్యు సురాణాం చ నింబారిష్ట ఫలీత్రయాః।

చతురంగుళ మానాంశ్చ గ్రహయే త్సమిథాం శతైః॥

గోత్ర నామ సముచ్చార్యా ధాత్రౌ హునే చ్చితాగ్నిషు।

ఏవం భౌమే చ కర్తవ్యం ద్వేషం జాయేత నిశ్చయమ్॥

ఆర్ద్రా నక్షత్రము ఉన్నరోజు- వేప చెట్టు పైకెక్కి, క్రింద పడని నాలు గంగుళముల పొడవు ఉన్న 33 ఎండు పుల్లలను తీసికొని రావలెను. అదే

విధముగా... విశాఖా నక్షత్రము నందు- కుంకుడు చెట్టుపై ఎండిన పుల్లలను 34న్ను, మూలా నక్షత్రము నందు- ప్రేంకణపు చెట్టు మీద ఎండిన పుల్లలు 33న్ను తీసికొని రావలెను. ఈ సమిధ లన్నియు- చెట్టునందే ఎండి, క్రింద రాలక యుండి, ఒక్కొక్కటి నాలుగు అంగుళముల పొడవు కలిగి, మొత్తము నూఱు సంఖ్యగా నుండ వలెను. ఆ తరువాత... ఏదో యొక మంగళ వారము రాత్రి సమయము నందు- 'ప్రేతను దహించు చితి' యందలి అగ్నిని దెచ్చి, ఊరి బయట జ్వాలను రగిల్చి, ద్వేషము కలిగింప దలచిన వారి గోత్ర-నామ ముల నుచ్చరించుచూ... అనులోమ, విలోమ వర్తనముగా... నీ సమిథలను- 'హవనము' గావించిన యెడల... ఎవరి గోత్ర-నామములు చెప్పి, హవనము గావింప బడునో... వా రిరువురు- అత్యంత ద్వేష పూరితులై, మరణాంతము వఱకు కలహించు కొను చుండ గలరు.

శ్లో॥ నామ మేకంతు సంకల్ప్యా సింహీ మూలే ధనిష్ఠభే।
పూషా చ దన్తికా మూలే సంకల్పం తదస్య నామ్నైః॥
ద్వయో ర్వ్యాజయే ద్విప్రా సమాకర్ష్య సమూలకం।
దశాహం శుష్క వత్కృత్వా రౌద్రే భస్మం చ కారయేత్॥
ఓషధీ అవస్థా మివ వైరిణౌ భవతి ధ్రువమ్॥

ధనిష్ఠా నక్షత్రము- పూర్ణ వ్యాపితమై యున్న సమయము నందు... అడ్డ సరపు చెట్టు యొద్ద- సాధ్య నామ పూర్వకముగా... 'సంకల్పము'ను గావించి, 'విధ్యుక్తము'గా పూజించి, దానిని 'వేరు'లతో సహా... పెళ్ళగించి తేవలెను. అదే విధముగా... పరిపూర్ణ వ్యాపితమై యున్న రేవతీ నక్షత్ర దినము నందు- దంతి చెట్టు మొదలు వద్ద- రెండవ వ్యక్తి యొక్క గోత్ర-నామములను సంకల్పించి, పూర్వము వలెనే... పూజించిన పిమ్మట... దానిని కూడా 'సమూలము'గా పెళ్ళ గించి తీసికొని వచ్చి, పిదప... ఈ 'రెండు ఓషధుల'ను- పది దినముల పాటు ఎండించిన పిదప... ఆర్ద్రా నక్షత్రము పూర్ణ వ్యాపితమై యున్న దినము నందు- రాత్రిపూట ఊరి బయట ఈ రెండు ఓషధులను కలిపి; గోత్ర-నామముల నుచ్చరించుచూ... శ్మశానాగ్ని చేత భస్మము గావించ వలెను.

పై విధి ప్రకారముగా... ఏ ఇరువురి-గోత్ర నామములు సంకల్పించబడి, ఈ ద్వేషణ క్రతువు జరుపబడు చున్నదో... అట్టివా రిరువురు- పరస్పర ద్వేష పూరితులై, ఈ ఓషధు లెటు వంటి అవస్థ నందునో... ఆ విధ మైన అవస్థలను పొంద గలరు. అనగా... ఆ ఓషధులను పెళ్ళగించిన తోడనే... పరస్పర క్రోధ-ద్వేషములు కలుగుట, అవి శుష్కించిన కొలదీ... వీరునూ జగడముల నాడు కొనుచూ, ఒకరి కొకరు- అపకారములను చేయు చుండుట, అవి భస్మ మైన వెంటనే... వా రిరువురు- ఒకరి నొకరు చంపుకొని, మరణించుట జరుగును.

శ్లో॥ అంగారాహ్నే చితా భస్మం గృహీత్వా సర్షపై ర్యుతం।

రాత్రౌ వికీర్య గేహేషు విద్వేషం భవతి ధ్రువమ్॥

మంగళ వారము నాడు- ప్రేతమును దహించిన చితి యందు... తెల్లని ఆవాలను జల్లి, అవి భస్మము ఐన పిదప... చితా భస్మ సహితముగా వానిని తీసికొని వచ్చి; రాత్రి వేళ గృహములపైన చల్లిన యెడల... ఆ గృహములలో నివసించెడి వారు- పరస్పర విద్వేషము గలవారై యుండెదరు.

శ్లో॥ వారాహీ మూల మాదాయ అమాయాం భౌమ వాసరే।

పశు కోష్ఠే క్షిపే న్మూలం పశూన్ ద్వేషతీ నిశ్చయమ్॥

'అమావాస్య-మంగళ వారము' నాడు- 'పాచి తీగె' యొక్క దుంపను... గ్రహించి దెచ్చి, విధ్యుక్తముగా పూజించిన పిదప... దానిని పశువుల శాలయం దుంచిన... అచ్చటి పశువు లన్నియు పరస్పరము ద్వేషము గలవై యుండును.

శ్లో॥ రాజ్య క్షేమే ప్రజా క్షేమే కర్తవ్యం ద్వేష కర్మణి।

అన్యత్ర కురుతే న్మర్త్యో వ్యతిరిక్తం భవిష్యతి॥

విద్వేషణ కర్మలను- రాజ్య క్షేమము, ప్రజా క్షేమముల కొఱకు మాత్రమే ప్రయోగించ వలెను. అట్లుగాక... స్వార్థమునకు ఆచరించిన యెడల... ఫలిత ములు- వ్యతిరిక్తములై, సాధకునికి కీడును చేయ గలవు.

ఇతి విద్వేషణ విధి స్సమాప్తః॥

షష్ఠమ పటలము
ఉచ్చాటన విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యా మ్యుచ్చాటనా తంత్ర కర్మణి।
గోపనీయ మిదం తంత్రం న దేయం దుష్ట వర్తనాః॥

సర్వ తంత్ర వ్యాఖ్యాత యగు పరమ శివుడు- తన భక్తుడు, యోగ్యుడు నగు సద్గురు దత్త దేవునికి ఉచ్చాటన తంత్రములను గురించి దెలుపుచూ... "రహస్య మైన ఈ తంత్రములను- దుష్ట వర్తను లైన వారి కెఱిగించ రాద"ని తెలిపి యున్నాడు.

శ్లో॥ చితా భస్మం సమాదాయ అమార్కేవా రవేర్దినే।
గోత్ర నామ సమాయుక్తం లేపయే ల్లింగ మూర్ధని॥
నిశాయా మేవ త్రిదినం కుర్యా దుచ్చాటనం భవేత్॥

'అమార్క యోగము' నందున గానీ, 'ఆది వారము' నాడు గానీ... చితి యందలి భస్మమును గొని దెచ్చి; 'గోత్ర-నామము'లను జెప్పుచూ... శివాల యము నందలి లింగమునకు లేపన మొనర్చ వలెను. ఈ ప్రకారము మూడు దినముల పాటు- రాత్రి వేళల యందు ఈ తంత్ర కర్మను నెఱపినచో... శీఘ్ర ముగా ఉచ్చాటనము కాగలరు.

శ్లో॥ పాషాణ ద్వయ మాదాయ శివాంతికే రవేర్దినే।
సుమంగళీ మృతా భౌమే దాహయేత్ తత్ చితాగ్నినా॥
రిపు గృహే ప్రతిష్ఠాప్య సద్యో ఉచ్చాటనం భవేత్॥

'ఆది వారము' నాడు- 'శివాలయము'నందలి... రెండు శిలలను గొని వచ్చి, 'మంగళ వారము' నాడు మరణించిన... 'సువాసినీ' మృత కళేబరముతో బాటుగా... ఆ రెండు శిలలను- 'రుద్ర భూమి'కి తరలించి, ఆ కళేబరముతో సహా... ఆ శిలలను కూడా 'దహింప' జేసిన పిమ్మటన... ఆ రెండు శిలలను-

శత్రు గృహము నందు రహస్యముగా నుంచిన యెడల... ఆ శత్రువు- అప్పటి కప్పుడే దేశములు పట్టి పోగలడు.

శ్లో॥ శాలీ చూర్ణ సమాయుక్తం పాషాణ త్రయ సంయుతం।
అమార్కే పుత్తళీం కృత్యా పూజయే దర్ధ రాత్రకమ్॥
గోత్ర నామ సమాయుక్తం ఖనయేత్ రుద్ర భూమిషు।
శత్రూణాం చిత్త చాంచల్యే శీఘ్ర ముచ్చాటనం భవేత్॥

అమార్క యోగము సంభవించిన నాడు- అర్ధ రాత్రి సమయములో... శాలీ చూర్ణము, పాషాణ త్రయములను (గౌరీ, శంకు, ఉల్లి పాషాణములను) కలిపి; దీనితో... శత్రు ప్రతి రూప మైన బొమ్మను జేసి, దానికి శత్రువు గోత్ర-నామములను జత జేసి, విధ్యుక్తముగా పూజించిన పిమ్మట... ఆ బొమ్మను- శ్మశాన భూమి యందున- పాతి వేసిన ఎడల... సాధకుని శత్రువునకు- చిత్త చాంచల్యము సంభవించి, అతి త్వరితముగా దేశములను బట్టి పోగలడు.

శ్లో॥ బ్రహ్మదండీ చితా భస్మం గృధ్రాండం చ సితార్కకం।
ప్రత్యేన సమాదాయ గ్రహణే పర్వణీ క్రమమ్॥
సర్వమేకం కుర్యాద్భస్మం భౌమవారే చ రాత్రకం।
తద్భస్మం ప్రక్షిపే దంగే దేశ భ్రమణ కారణమ్॥

'గ్రహణము పట్టిన సమయము' నందు... బ్రహ్మ దండి చెట్టు యొక్క సమూలమును, 'చితా భస్మము'ను గొని రావలెను. అదే విధముగా... 'అమావాస్య-ఆది వారము' నాడు- గ్రద్ద యొక్క గ్రుడ్డును, తెల్లని- జిల్లేడు చెట్టును సమూలముగా గొని రావలెను. ఆ తదుపరి... మంగళ వారము రాత్రి కాలము నందు- ఈ 'నాలుగు ఓషధుల'ను కలిపి, భస్మము గావించి యుంచు కోవాలి. అవసర సమయంబున... ఈ భస్మమును- శత్రువు యొక్క శిరము మీద జల్లిన యెడల... అతడు దేశములను బట్టి పోగలడు (భస్మమును- నిరంతరము తన యొద్ద నుంచు కొన కూడదు).

శ్లో॥ సర్వ మేకం హననే దర్కే దాహయే ద్బ్రహ్మ దండినా।
తద్భస్మం ప్రక్షిపే ద్గేహే కుటుంబై స్సహ గచ్ఛయేత్॥

'అమావాస్య-ఆది వారము' నాడు- 'త్రాచు పాము' నొకదానిని జంపి, ఎండిన బ్రహ్మ దండి సమిధలచే దానిని కాల్చి, భస్మము గావించి, ఆ భస్మము నెవరి ఇంటి మీద జల్ల బడునో... ఆ ఇంటి యజమాని- సకుటుంబముగా... ఇల్లు విడిచి వెళ్ళి పోగలడు.

శ్లో॥ పక్ష ద్వయం సమాదాయ గారుడ స్యార్క పర్వణీ।

శత్రు నామం లిఖే త్పశ్చాత్ శ్వేత సూత్రేణ వేష్టయేత్॥

నిశాయాం ప్రక్షిపే ద్భూమౌ నైరృత్యాం శత్రు వేశ్మని।

దేశాంతర గతం భవే ద్దారా పుత్ర సమన్వితమ్॥

అమార్క సమయము నందు... గరుడ పక్షి యొక్క- రెండు తెక్కలను (ఈకలను) గొని వచ్చి, వాటి యందున... శత్రు నామమును వ్రాసి, ఆ రెండు తెక్కలను గలిపి, తెల్లని సూత్రముచే జుట్టి, పూజించి; పిదప... రాత్రి వేళలో- 'శత్రు గృహము' నందలి నైరృతి మూల లోన- భూమి యందు పాతి పెట్టిన యెడల... ఆ శత్రువు- భార్యా-పిల్లలతో సహా దేశాంతర గతుడై పోగలడు.

శ్లో॥ సర్షపం శ్వేత వర్ణం చ రజస్వలా రక్త మిశ్రితం।

ప్రేతాగ్ని నా కుర్యా ద్భస్మం నిశాయా మర్క వాసరే॥

దేహే గేహే క్షిపే ద్భస్మం భ్రమణం చ జగత్రయమ్॥

తెల్ల ఆవాలను- రజస్వలా స్త్రీ యొక్క మైల రక్తముచే తడిపి, శ్మశానాగ్ని చేత- ఆది వారము నిశ రాత్రి వేళ భస్మము గావించి; పిదప... ఆ భస్మమును దేహము మీద గానీ, ఇంటి యందు గానీ జల్లిన యెడల... ఆ శత్రువు- ఇల్లు వదలి పోయి, నిలుకడ లేక... దిరుగు చుండ గలడు.

శ్లో॥ ఈశ్వరీ శుక్ల వర్ణాని మూలం సంగ్రాహ్య పర్వణీ।

తస్య ధారణ మాత్రేణ సర్పా న్యుచ్చాటనం భవేత్॥

అమార్క యోగము నందు- విధ్యుక్తముగా తెల్ల ఈశ్వరీ చెట్టు వేరును గ్రహించి దెచ్చి, పూజించిన పిమ్మట... దానిని- ధరించినను, ఇంటి యందున- వ్రేలాడ గట్టినను... సర్పము లన్నియూ దూరముగా తొలగి పోగలవు.

శ్లో॥ గారుత్మంతం చ మలాని పక్ష రోమ నఖాని చ।
గృహీత్వా భాను పర్వే చ ధూపం దద్యా త్సర్పస్థలే॥
శీఘ్ర ముచ్చాటనం సర్పం నాన్యథా శంకరోదితమ్॥

'అమార్క యోగము' నందున... గరుడ పక్షి యొక్క- మలమును, ఈకల యందలి వెంట్రుకలను, కాలి గోళ్ళను గ్రహించి యుంచి; సర్పము నివసించిన స్థలమునం దా మూడు వస్తువులను గలిపి, ధూపమును వేసినచో... ఆ సర్పము శీఘ్రముగా వెళ్ళి పోగలదు. ఇది... శంకరుని వాక్యము! దీనికి తిరుగు లేదు.

శ్లో॥ రుద్రేందు పర్వ యోగేన గృహీత్వా తన్త్రికా శుభా।
రుద్రాహం పూజయే న్నిత్యం బలిం దద్యాశ్చరే నిశి॥
కంఠేన ధారయే న్మర్త్యే సహస్రాయుత రూపవాన్।
పర సైన్య భయావహో, శత్రు సైన్య పలాయనమ్॥

అమావాస్య-సోమ వారము- ఆర్ద్రా నక్షత్రముతోటి కూడి యున్నప్పుడు... చక్కనైన శుభ లక్షణములు కలిగి యున్న తిప్ప తీగెను- విధ్యుక్తముగా గొని వచ్చి, పదునొకండు దినములు- పూజించి, చివరి నాటి రేయి- 'బలి' నొసంగి; ఆ తీగెను- హారము వలె కంఠమున ధరించి, యుద్ధమునకు వెళ్ళిన యెడల... శత్రు సైన్యముల కాతడు అనేక లక్షల రూపములుగా కనిపించి, భయము నొందించుటయే గాక... శత్రువులు, వారి సైన్యము కూడా... పలాయనమును చిత్తగించ గలరు.

శ్లో॥ నిర్జనే వట వృక్షస్య శాఖాగ్రే బ్రధ్నమా హరేత్।
అమార్కే నిశి రాత్రీ చ ఏకాకి చ దిగంబరః॥
సప్తాహం నిఖననే ద్భూమౌ శ్మశానస్య చిత్యంతరే।
పశ్చా ద్ధారయతే మర్త్యే రూపం భూత భయంకరమ్॥
తస్య దర్శన మాత్రేణ సత్యం శీఘ్ర పలాయనమ్॥

'అమార్క యోగము' నందు- నిశి రాత్రి వేళ... ఒంటరిగా- దిగంబరుడై, నిర్జన ప్రదేశము నందున్న మఱ్ఱి చెట్టు యొక్క చివరి కొమ్మకు గల బదనికను సంగ్రహించి తేవలెను. అటు పిమ్మట... దానిని శ్మశానము నందలి శవ దహన స్థానమున ఏడు దినముల వఱకు పాతి యుంచి, తరువాత... దానిని ధరించిన యెడల... అతనిని జూచిన- నర, పశు, పక్షి, మృగాదు లైన జీవ జాల మెల్లను అతి భయము నంది; శీఘ్రముగా పరుగిడి పారి పోగలవు. అతని రూప మెల్ల జీవులకు- మహా భయంకరముగా కానుపించ గలదు.

శ్లో॥ కటభీ మూల మాదాయ దివా మధ్యే ఉర్క పుష్యకే।
సప్తమీ విష్ణు క్రాంతా చ పౌర్ణమ్యాం తేజసీ తథా॥
మూల త్రయం గృహే బధ్వా తస్క రోచ్చాటనం భవేత్॥

'పుష్కార్క యోగము' నందు- మధ్యాహ్న సమయము లోన... మెఱపు తీగె యొక్క వేరును, 'శుక్ల పక్ష సప్తమి' యందున... దివా మధ్యములో- విష్ణు క్రాంత వేరును, 'పౌర్ణమి నాటి మధ్యాహ్న కాలము'లోన- చాగ చెట్టు వేరును వీటిని విద్యుక్తముగా గ్రహించి దెచ్చి, పూజించి, పిమ్మట... ఆ మూడు ఓషధీ మూలికలను కలిపి; గృహ 'సింహ ద్వారము'నకు గట్టిన యెడల... ఆ ఇంటిని సమీపించిన చోరులు పాఱి పోగలరు.

శ్లో॥ శ్వాన కపాల మాదాయ తిల బీజాని నిక్షిపేత్।
మేదినీ గర్భ సంస్థితే తిల వృక్ష మజాయత॥
అమాయా మర్క వారే చ వజ్రపుష్పం చ గ్రాహయేత్।
మాలాం కృత్వా గృహే బధ్వా తస్క రోచ్చాటనం భవేత్॥

కుక్క యొక్క కపాలము నందు- నువ్వులను పోసి, భూమి యందున పాతి వేయుగా జనించిన... నువ్వు చెట్ల పుష్పములను- ఒక అమార్క యోగము నందు గ్రహించి, మాలగా కట్టి, సింహ ద్వారమునకు తోరణము వలె కట్టిన యెడల... దొంగలు ఆ ఇంటిని జూచి పాఱి పోగలరు.

శ్లో॥ కైదర్య మూల మాదాయ ఉపరాగస్య పర్వణి।

గ్రామాదౌ స్థాపితే చైవ దుష్ట ముచ్చాటనం తథా॥

సూర్య గ్రహణ సమయము నందు... టేకు వృక్షమును- విధ్యుక్తముగా పూజించి, దాని సమూలమును గొని రావలెను. గ్రామ పొలి మేరల యందు- ఆ వేరును స్థాపించిన ఎడల... దుష్టులకు ఉచ్చాటనము కలుగును.

శ్లో॥ ఆమ్లికా బ్రధ్న మాదాయ అమాయా మర్క వాసరే।

సభాయాం స్థాపితే చైవ పండి తోచ్చాటనం భవేత్॥

అమార్క యోగసమయ మందు- చింత చెట్టుపై నుండు బదనికను- విధ్యుక్తముగా తీసికొని వచ్చి, పూజించి, పిదప... రహస్యముగా దానిని సభ స్థలి యందు యుంచిన యెడల... ఆ సభ యందు పాల్గొన బోవు- పండితు లెల్లరు కారణము లేకనే పాఱి పోగలరు.

శ్లో॥ శ్వేతార్క మూల మాదాయ అమాయా మర్క వాసరే।

ప్రతిమాం కారయే చ్ఛక్తిం గ్రామ మధ్యే చ స్థాపయేత్॥

పూజాం కృత్వా రవేర్దినే నిశాయాం బలిమా హరేత్।

మారీ మశూరికా దీనాం శీఘ్ర ముచ్చాటనం భవేత్॥

'అమార్క యోగము' నందు- తెల్ల జిల్లేడు చెట్టును... పూజించి, దాని వేరును గొని వచ్చి, దాని తోటి శక్తి రూప ప్రతిమను జేసి, గ్రామ మధ్యమున స్థాపించిన పిదప... ఆది వారము నాడు- పూజలు సలిపి, నిశ రాత్రి వేళ బలి నొసంగిన యెడల... ఆ గ్రామ ప్రజలను- బట్టి, పీడించు- మారి, మశూచి, బ్రహ్మ రాక్షసి మొదలుగా గల 'దుష్ట గ్రహము' లన్నియూ... ఆ గ్రామమును వదలి పోగలవు.

ఇతి ఉచ్చాటన విధి స్సమాప్తః॥

సప్తమ పటలము
మారణ విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి తంత్రం మారణ కారణం।

గోప్యా ద్గోప్యతరం గుహ్యం న దేయం జిత వర్జితః॥

భక్త సులభుడైన పరమేశ్వరుడు- భక్త వృద్ధుడైన దత్తాత్రేయునికి మారణ తంత్రములను చెప్ప దొడంగి, దానికి ముందుగా... "రహస్యములలో కెల్ల రహస్యముగా దాచబడిన ఈ తంత్ర విద్యను- 'జితేంద్రియులు' కాకున్న వారికి జెప్పరాద"ని శాసించు చున్నాడు. (అనగా... "ఇంద్రియములను జయించకనే ఈ తంత్ర కర్మల నాచరించు వారి కవి సిద్ధించవ"ని తెలియుట ముఖ్యము!)

శ్లో॥ అర్కాల కాష్ఠ మాదాయ నిశీథే భాను పర్వణి।

రంధ్రం త్రిభాగకం కృత్వా శత్రు మలం చ నిక్షిపేత్॥

రంధ్ర గర్భే క్షిపే త్సర్పం బహు పాద సమన్వితం।

రంధ్రాగ్రం దృఢయా బధ్వా శ్మశానే స్థాపయే ద్భువి॥

మూత్ర బంధ కృతే రోగో శత్రుణా మరణం ధ్రువమ్॥

'అమార్క యోగము' గల 'అర్ధ రాత్రి సమయము' నందున- ఊడుగ చెట్టు యొక్క కొమ్మ నొకటి నఱికి తెచ్చి, లోపల డొల్లగా నుండు విధముగా (గొట్టము వలె) మూడు భాగములు మాత్రమే తొలచి, ఆ రంధ్రము నందు తన శత్రువు యొక్క- 'మల త్రయము'లను (మూత్ర విసర్జన చేసిన స్థలము నందలి మట్టి, ఒంటికి బెట్టిన నలుగు మట్టి, ఉమ్మి వేసిన స్థలము నందలి- ఉమ్మి మట్టి) కూర్చిన పిదప... సజీవముగా నున్న కాళ్ళ జెఱ్ఱిని గూడ జేర్చి, రంధ్ర ద్వారమును గట్టిగా బంధించి, శత్రు నామోచ్చారణ పూర్వకముగా రాత్రి సమయ మందు శ్మశానములో పాతి వేసిన యెడల... శత్రువునకు- తక్షణమే

మూత్రము బంధింప బడి, మర్మాంగము నందు- పోట్లు గలిగి, నిశ్చయముగా మరణము నంద గలడు.

శ్లో॥ దినేశో రాహు గ్రస్తే చ దుర్మృతా రక్తమా హరేత్।
కార్పాసం మిశ్రితం చైవ ఛాయా శుష్కం చ కారయేత్॥
అథః పరం వర్తిం కృత్వా సర్షపా తైల దీపితం।
నిశాయాం భౌమ వారే చ శత్రు చిహ్న సమన్వితమ్॥
సమగ్రోఽపి వ ర్తిం దగ్ధ్వా శత్రుం గచ్ఛే ద్యమాలయమ్॥

'సూర్య గ్రహణ సమయము' నందు- దుర్మరణము జెందిన (ప్రమాద వశాత్) వ్యక్తి యొక్క శరీరము నుండి స్రవింప జేసిన రక్తమును గొని తెచ్చి; అందు దూదిని తడిపి, నీడనందు ఎండించ వలెను. ఏదేని... మంగళ వారము నాటి రాత్రి వేళ... రక్తముచే తడిపి ఎండించ బడిన దూది వత్తిని- మట్టి ప్రమిద ప్రమిదలో యందుంచి, ఆవ నూనెను బోసి, దాని యందు... శత్రు శరీరమునకు సంబంధించిన చిహ్నములను (గోళ్ళు, వెంట్రుకలు, నలుగు పిండి ఇత్యాదులు) వేసి; దక్షిణ ముఖముగా వత్తిని పెట్టి వెలిగించ వలెను (ఆ దీపము వెలుగు చుండు నంత వఱకు... సాధకుడు- నిదురించుట కూడదు). నూనె తగ్గి, వత్తి పూర్తిగా దగ్ధమగు సరికి... సదరు శత్రువు యమాలయమును జేర గలడు.

శ్లో॥ సర్షపం లశునం చైవ గౌరీ పాషాణ మేవ చ।
హరితాళం సమం జ్ఞేయం చితాభస్మ సమిశ్రితమ్॥
పుత్తలీం కారయే ద్విప్ర శత్రురూపం చిహ్నాన్వితం।
సప్తాహం పూజయే ద్రాత్రౌ చాగమాంస సమన్వితమ్॥
నిశాయాం భౌమ వారే చ స్థాపయే త్ప్రేత భూమిషు॥
శత్రువసా దిజ్ముఖే చ సద్యో మృత్యు ర్భవిషతి॥

తంత్ర కోవిదుడైన వాడు- గౌరీ పాషాణమును మరియు హరి తాళము, వెల్లుల్లి పాయలు, తెల్లావాలు వీటిని సమ భాగములుగా గొనివచ్చి; చూర్ణము చేసి, చితా భస్మము తోటి గలిపి, శత్రు రూపము గల బొమ్మను జేయ వలెను. ఆ బొమ్మకు- 'శత్రు చిహ్నము'ల నలంకరించి, ఏడు దినముల పాటు- రాత్రి వేళల యందు... మేక మాంసమును- ఆహారముగా నర్పించుచూ... పూజలను సలుప వలెను. ఎనిమిదవ దినమగు మంగళవారము రాత్రి వేళ (అర్ధ రాత్రి) ఆ బొమ్మను గొనిపోయి, శత్రువు నివసించు దిక్కునకు- 'ముఖము' గలుగు విధముగా... శ్మశానము నందు పాతి వేయ వలెను. దీని వలన... వెను వెంటనే మృత్యువు- శత్రు జీవములను హరించ గలదు.

శ్లో॥ శత్రుభే నైధనం ప్రాప్తం కారంభా మూలమా హరేత్।
ప్రేతేన సహ దగ్ధేన శత్రుజీవం హరే ద్ధ్రువమ్॥

మీ శత్రువు 'జన్మ నక్షత్రము'నకు (మరణ సంజ్ఞ గలిగిన)- నైధన తార ప్రాప్తించిన కాల మందు- విధ్యుక్తముగా 'ప్రేంకణపు చెట్టు' యొక్క వేరును గొని వచ్చి, 'శవ దహన సమయము'నందున- ఆ 'శవముతో బాటు'గా... ఈ వేరును గూడా దహించిన యెడల... శత్రు జీవములు హరించ బడ గలవు.

శ్లో॥ సమూల మున్మత్తం గ్రాహ్యం నిశాయాం భాను పర్వణి।
శత్రు నామ సమాయుక్తం భస్మం కృత్యా శల్యాగ్నినా॥
శిరస్యాం నిక్షిపే శ్చత్రో యమలోకం స గచ్ఛతి॥

అమార్క యోగము కలిగిన అర్ధరాత్రి యందు- పువ్వులు, కాయలతో గూడిన నల్ల ఉమ్మెత్త చెట్టును- వేరులతో సహా పెళ్ళగించి గొనివచ్చి; శత్రువు- గోత్ర-నామములు లిఖించబడిన శత్రు వస్త్రము నందు చుట్టి, మంగ చెట్టు కట్టెలచే చేయ బడిన అగ్ని యందు దహించి, భస్మమును గావించ వలెను. మరునా డా భస్మమును- శత్రు శిరము నందు జల్లగా... మృత్యు వా శత్రువును వరించి, గొని పోవును.

శ్లో॥ కాకేందు సురసా చైవ కటుమ్భరా చ దుష్టుపా।

మూలాహి యమ పైత్ర్యంచ యామ్యాయాం మూలమా హరేత్॥

భూమిజా రాత్రి కాలేతు నిక్షిపే త్పశు గేహకే।

పశు మేకం మృతో భూయా న్మాన మాసం చ నిశ్చితమ్॥

మూలా నక్షత్రము నందు- నల్ల తుమ్మచెట్టు వేరును, ఆశ్లేషా నక్షత్రము గల రోజు- సర్పాక్షి చెట్టు వేరును, భరణీ నక్షత్రము గల రోజు- కటుక రోహిణి చెట్టు యొక్క వేరును, మఘా నక్షత్రము గల దినము- దుష్టుప చెట్టు వేరును (ఇవి దక్షిణముగా పాటినవై యుండాలి) విధ్యుక్తముగా గొనివచ్చి; పూజించిన పిదప... పశు శాల యందు గల నాలుగు దిక్కుల లోను వరుస క్రమముగా 'నాలుగు వేరుల'ను బెట్టగా... ఆ చావడి యందున్న పశువులు- నెల కొక్కటి చొప్పున మృతి నొందు చుండ గలవు. ఇది నిశ్చయము!

శ్లో॥ బృహతీ మూల మాదాయ అష్టమ్యా మింద్ర భేదినే।

ప్రక్షిప్త్వా పక్షిస్థానే చ పక్షి నాశం భవే ద్ధ్రువమ్॥

జ్యేష్ఠా నక్షత్రముతో కూడిన అష్టమీ తిథి యందున... వాకుడు చెట్టును పూజించి, దాని యొక్క 'వేరు'ను గొని వచ్చి; పక్షి జాతులు (పెంపుడు కోళ్ళు, బాతులు, పావురములు మొ॥గా గలవి) నివసించు ప్రదేశము నందు- ప్రక్షిప్త మొనరించిన యెడల... అచటి పక్షి జాతు లన్నియు నశించి పోగలవు.

శ్లో॥ పారదం పంచ పలాని హరితాళం చ పంచకం।

సర్షపం దశపలం చ భల్లాతకి యథా క్రమమ్॥

సర్వ మేకం సమం చూర్ణం ప్రేతభస్మ సమనిత్వం।

మార్జయే ద్వృక్ష శాఖేషు శుష్కం శుష్కం చ నాశయేత్॥

ఐదు పలముల పాదరసము, అదే విధముగా... హరి తాళమును, పది పలముల తెల్లావాలు, వాటి తోటి సమాన మగు జీడి గింజలు వీటన్నింటినీ...

కలిపి; పొడిగా చేసి, దాని యందు- చితాభస్మమును గూడ కలిపి, ఈ చూర్ణము ఏ చెట్ల కొమ్మలపైన చల్ల బడునో... ఆయా చెట్లన్నియూ... క్రమ క్రమముగా ఎండిపోయి, నాశ మంద గలవు.

శ్లో॥ సమూలం బ్రహ్మ దండీం చ భస్మం కృత్వా శవాగ్నినా।

జలే నిమజ్జయే ద్భస్మం నాశం యాత్యంబు సంస్థితాః॥

'బ్రహ్మదండి చెట్టు'ను- సమూలముగా పెళ్ళగించి దెచ్చి, శవాగ్ని చేత గాల్చి, భస్మము గావించి; ఆ భస్మమును- జలముల నందు గలుపగా... ఆ నీటి యందున్న సమస్త జంతువులు నశించ గలవు.

శ్లో॥ అశ్వత్థే కాక గేహం చ న్యగ్రోధే గృధ్ర గేహకం।

పాతయే దర్క వాసరే గ్రామ మధ్యేఽగ్నినా దహ్య॥

క్షిపే ద్భస్మం సురా గేహే శిథిలం భవతి ధ్రువమ్॥

రావి చెట్టుపై నున్న కాకి గూడును, మఱ్ఱి చెట్టుపై నున్న గ్రద్ద గూడును- 'ఆది వారము' నాటి- మధ్యాహ్న సమయము నందు... క్రిందకు పడ గొట్టి; ఆ గూడుపుల్ల లన్నింటిని- గ్రామ మధ్యము నందు గాల్చి, భస్మము గావించి, ఆ భస్మమును- దేవతా గృహముల పై చల్లగా... అవి శిథిలములై పాడుపడును.

శ్లో॥ సస్యానాం చాలయే ద్భస్మం పూర్వోక్త విధినా క్రమైః॥

సస్య నాశం భవే ద్విప్ర నాన్యథా శంక రోదితమ్॥

పై 'తంత్రము' నందు చెప్పబడిన విధముగా సంపాదించ బడిన పై భస్మమును- పంటలపై జల్లిన యెడల... ఆ పంట లన్నియు నాశన మంద గలవు. ఈ శంకర వచనములకు అన్యథాత్వము లేదు.

శ్లో॥ భూతాంకుశం చ శ్వేతార్కం ఇఙ్గుదీ భూర్జ పత్రకం।

చిత్ర మూలం త్వపా మార్గం గుడూచీ చ పునర్నవ॥

ఖరాశ్వా ముద్గ పర్ణీ చ గండాలీ చ దశాజ్ఞకం।

ఓషధీ ద్వాదశో ధూపం సర్వ గ్రహ వినాశనమ్॥

అటులే "భూతాంకుశము, తెల్ల జిల్లేడు, గార, భూర్జర పత్రము, చిత్ర మూలము, ఉత్త రేణి; తిప్ప తీగె, తెల్ల గలిజేరు, ఓమము, పిల్లి పెసర, తెల్ల గలిక, దశాంగము" అను పన్నెండు ఓషధులను కలిపి; ధూపము వేయగా... సర్వ దుష్ట గ్రహములు నాశ మంద గలవు.

శ్లో॥ న్యగ్రోధ బ్రధ్న మాదాయ నిశాయా మర్క వాసరే।

ధారయే ద్గ్రహ గ్రస్తే చ బ్రహ్మ రాక్షస నాశనమ్॥

రవి వారము నందలి అర్ధ రాత్రి వేళ- మఱ్ఱి చెట్టు యందున్న బదనికను గొని వచ్చి, పూజించిన పిదప... 'గ్రహ పీడితుని కంఠము' నందున- గట్టిగా... అతని నావహించి యున్న బ్రహ్మ రాక్షస గ్రహము నశించ గలదు.

శ్లో॥ శ్రవణే శనివారే చ అశ్వత్థ బ్రధ్నమా హరేత్।

పూజాన్తే ధారయే త్కంఠే పీడితా గణ నాశనమ్॥

'శ్రవణా నక్షత్ర యుక్త మైన శని వారము' నాడు- రావి చెట్టు యొక్క ఒక బదనికను గొనివచ్చి, పూజించిన పిమ్మట... కంఠము నందు ధరించిన యెడల... యక్ష, పన్నగ, కిన్నెర, గరుడ, గంధర్వ, భూత, ప్రేత, పిశాచ, శాకినీ, డాకినీ, కామినీ, మోహినీ, బద్ధ, కూష్మాండ, బేతాళ, యమ దూతాది సకల గణములు నశించ గలవు.

శ్లో॥ అజా మధ్యే ద్విజా మధ్యే దంపత్యో ర్గురు శిష్యయోః॥

నందీ శంకరయో ర్మధ్యే గచ్ఛేతాం పుణ్య నాశనమ్॥

మేకల గుంపు మధ్య గానూ, 'బ్రహ్మ జ్ఞాను'లకు మధ్య గానూ, భార్యా భర్తలకు మధ్య గానూ, గురు-శిష్యులకు మధ్యగానూ, నందీ శంకరుల మధ్య గాను నడిచి వెళ్ళిన... వాని పుణ్యము- నశించి పోగలదు.

ఇతి మారణ విధి స్సమాప్తః

అష్టమ పటలము
కౌతుక విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అత: పరం ప్రవక్ష్యామి తంత్రం కౌతుక సాధనమ్।
దర్శనాత్ హర్షమాణేన పరమాశ్చర్య మద్భుతమ్॥

అద్భుతము, ఆశ్చర్యము నగు ఇంద్ర జాలాది కౌతుక తంత్రములను- పరమేశ్వరుడు... దత్తాత్రేయుని కెఱిగింప దొడగెను.

శ్లో॥ అంకోల బీజ మాదాయ రుద్ర ఖేచరి తే రవౌ।
ఉద్భృతా ద్గ్రాహయే ద్విప్ర తైలం కౌతుక కారణమ్॥

ఆర్ద్ర కార్తె యందు... క్రింద రాలిన ఊడుగ ఫలములు- తిరిగి చెట్టు కొమ్మలకు జేరు చుండ గలవు. అట్లు పైకి లేచిన... ఆ ఊడుగ ఫలములను గొని వచ్చి, వాటి లోని గింజల నుండి- 'నూనె'ను దీసి యుంచిన యెడల... అన్ని కౌతుకములు శీఘ్రముగా ఫలించ గలవు.

శ్లో॥ శవ ముఖే బిందు మాత్రం తత్తైలం నిక్షిపేద్యది।
ఏకైకః సభవేత్ జీవా నాన్యథా శంకరోదితమ్॥

చనిపోయిన మనుష్యుని ముఖము (నోటి యందున) నందున- ఒక చుక్క ఊడుగ తైలమును వేసిన యెడల... అపు డా శవము బ్రతికి, కొన్ని నిమిషములు మాట్లాడ గలదు.

శ్లో॥ ఉత్తైల మామ్ర బీజంతు నిక్షిపే ద్బిందు మాత్రతా।
జాయతే సఫలా వృక్షా నాన్యథా శంక రోదితమ్॥

ఊడుగ గింజల తైలము నందు- మామిడి టెంకను కొన్ని దినముల వఱకు నాన బెట్టిన పిమ్మట... ఆ టెంకను- త్రవ్విన భూమి యందున పాతి

మెత్తని మట్టిచే కప్పి, బాగా నీరు జల్లిన యెడల... ఆ క్షణ మందే "పువ్వులు, కాయలతో కూడిన మామిడి చెట్టు మొలచున"ని శంకర వాక్యము!

శ్లో॥ పద్మ బీజం క్షిపే త్తైలే విక్షిపే చ్చ తటాకమే।

తత్క్షణా జ్జాయతే పత్రం తత్క్షణం కమలోద్భవమ్॥

తామర విత్తులను- 'ఊడుగ తైలము'నందు... బాగుగా నాన బెట్టి, ఆ తరువాత... ఆ విత్తులను- చెఱువు లేదా కోనేటి యందు జల్లగా... ఆ క్షణమే తామర చెట్లు- ఆకులు, పూవులతో జన్మించ గలవు.

శ్లో॥ యానికాని చ బీజాని అంకోల తైల మిశ్రితాత్।

సఫలో జాయతే వృక్షాః సిద్ధ తంత్ర ముదాహృతాః॥

ఊడుగ విత్తుల నుండి తీసిన- నూనెయందు... ఏ యే వృక్ష, లతాదుల యొక్క గింజలను- నాన బెట్టి యుంచి; సాగు భూమి యందు పాతి, నీరు పోసెదమో... ఆయా విత్తులకు సంబంధించిన వృక్షములు, లతలు- అప్పటి కప్పుడే పుట్టి; పుష్పించి, ఫలించ గలవు.

శ్లో॥ బ్రహ్మ వృక్షస్య పుష్పంతు శ్వేతం గ్రాహ్యం ప్రయత్నతః।

మర్దయే న్నవనీతేన అశ్వ గంధా మన శ్శిలామ్॥

యే భిస్తు తిలకం కృత్యా యథా సాక్షా త్పితామహః॥

తెల్లని పువ్వులు గల... పెద్ద గొలుగు చెట్టు పువ్వులను దెచ్చి;, పెన్నేరు గడ్డలు, మనశ్శిలా (మణిశిల) యుక్తముగా... వెన్నతో మర్దన గావించి; నుదుట తిలకముగా ధరించిన యెడల... బ్రహ్మ దేవుని వలె గనిపించ గలడు.

శ్లో॥ మాతులుంగస్య బీజేన తైలం గ్రాహ్యం ప్రయత్నతః।

లేపయే త్తామ్ర పాత్రేణ మధ్యాహ్నే చ విలోక యేత్॥

రథ సహిత మాకారో భాస్కర స్యైహి దృశ్యతే।

వినా మంత్రేణ సిద్ధి స్యాత్ సిద్ధ తంత్ర ముదాహృతా॥

మాదీ ఫలము యొక్క గింజల నుండి తీయ బడిన నూనెను- చిలుము లేని రాగి పాత్రకు బాగా లేపన మొనరించి, మధ్యాహ్న సమయము నందు- ఎండలో బెట్టి, నిదానించి చూచిన యెడల... అందు రథ సహితముగా నున్న సూర్య భగవానుడు కనిపించును.

శ్లో॥ కోద్రవ తృణ మాదాయ కార్పాసం ధవళం తథా।

వర్తిం కృత్యా జ్వాలయే త్కజ్జలం పాతయే న్నిశి॥

కజ్జలం చాంజనం నేత్రే దృశ్యతే చైవ తారకాన్।

గోమూత్రే నైవ ప్రక్షాళ్య న పశ్యతి తత్తారకామ్॥

"అళ్ళు (కోద్రవము)" అనబడు ధాన్యము నందలి పై పొట్టును- తెల్లని ప్రత్తి యందు గలిపి, వత్తిని జేసి, రాత్రి వేళ యం దీ వత్తిని- నువ్వుల నూనెచే వెలిగించి, కాటుక బట్టి యుంచి, ఆ కాటుకను- కన్నులకు బెట్టుకొని చూచిన యెడల... పగటి వేళనే నక్షత్రములు కనిపించ గలవు. తిరిగి గోమూత్రముచే కనులను తుడుచు కొనిన... యథా ప్రకారముగా నుండును.

శ్లో॥ గృహీత్వా గంధకం శుద్ధం కదళీ రస సంయుతం।

తామ్ర పాత్రే ప్రలిప్తేతూ జాయతే రౌప్య భాజనమ్॥

శుద్ధమైన గంధకమును- అరటి రసముచేత... మర్దించి, చిలుము లేని రాగి పాత్రకు బాగా లేపన మొనర్చిన యెడల... ఆ పాత్ర- వెండి పాత్ర వలె కనిపించ గలదు.

శ్లో॥ పద్మ బీజం సమాదాయ అజా దుగ్ధేన పేషయేత్।

సాధ్యం తత్పాయసం కృత్యా న క్షుధా ద్వాదశం దినమ్॥

తామర చెట్టు గింజలను దెచ్చి, మేక పాలతో- బాగా మర్దన గావించిన పిమ్మట... ఆవు పాలను, నెయ్యిని కలిపి; పాయసముగా వండి, భుజించిన యెడల... పన్నెండు దినముల వఱకు ఆహారము లేకుండ గడుప వచ్చును. ఆకలి వేయదు.

శ్లో॥ అపామార్గస్య బీజాని అజా దుగ్ధేన పేషయేత్।

పాయసం పటికా క్షీరై ర్భుక్త్వా మాసం క్షుధాపహా॥

ఉత్తరేణి చెట్టు విత్తులను- మేక పాల తోటి- మర్దన గావించి, మేక పాల తోనే వండి; ఆవు నెయ్యి, పటిక బెల్లము కలిపి; పాయస మొండి; భుజించిన యెడల... మాసము దినముల వఱకు ఆకలి యుండదు.

శ్లో॥ కోకిలాక్షి బీజ యుక్త విజయా బీజ సంయుత।

తులసీ బీజ సంయుక్త తాంబూల మూల సంయుతమ్॥

ఛాగే దుగ్ధేన సంపీష్యా వటికా కారతే నరః।

భక్షయే త్ప్రాతరుత్థాయ క్షుత్పిపాసా న బాధతే॥

గొలిమిడి విత్తులు, గంజాయి గింజలు, 'తులసి బీజము'లు, తమల పాకు చెట్టు వేరులను కలిపి; మేక పాలతోటి నూఱి, బాగా మర్దించిన పిదప... రేగు గింజల పరిమాణములో మాత్రలను కట్టి వుంచి, ప్రతి దినము- నిదుర లేవగనే... ప్రాతఃకాలములో పర గడుపున- ఒక మాత్రను సేవింపుచు నున్న... అట్టి వారికి- ఆకలి-దప్పిక లుండవు.

శ్లో॥ సంధ్యాయాం పుష్ప వృక్షస్య కర్తవ్యా మభి మంత్రితం।

ప్రాతః పుష్పాణి సంగ్రాహ్య మాలా శిరసి ధార్యతే॥

కౌపీనం సం పరిత్యజ్య భోజనే భీమ సేనవత్।

యస్మై తస్మై నదాతవ్యం సిద్ధ తంత్ర ముదాహృతః॥

పుష్పములచే నిండి యున్న ఏ వృక్షమున కైనను... శని వారము నాడు సాయంత్రము రక్షా క్రియలచే నభి మంత్రిత మొనర్చి, ఆది వారము నా డా పుష్పములను గొని వచ్చి, మాలగా గట్టి, ఆ మాలను- శిరము నందు ధరించి, గోచీ పెట్టకుండా.... వస్త్రమును ధరించి, భుజించిన యెడల... భీమ సేనుని వలె- అధికాహారమును భుజించ గలుగును.

శ్లో॥ గృహిత్వా మంత్రితం విప్రా విభీత తరు పల్లవం।

ధారయే ద్దక్షిణే హస్తే విషమాహార భుక్ భవేత్॥

భరణిక (తాంద్ర) చెట్టును- సాయం సమయము నందు... 'రక్షా తంత్ర ము'లచే నభి మంత్రిత మొనర్చి, మరునాడు 'సూర్యోదయాని'కి పూర్వమే... దాని యొక్క లేత చిగుళ్ళను (పల్లవములు) గొని వచ్చి, దక్షిణ (కుడి) దండ చేతికి కట్టుకొనిన యెడల... అధికాహారమును భుజించ గలుగు శక్తి యొన గూడును.

శ్లో॥ అంకోల తైల సంపిష్య శ్వేత సర్షప లేపితం।

పాదుకా ముష్ట్ర చర్మోత్థం సమారుహ్య శతం వ్రజేత్॥

ఒంటె చర్మముచే- పాదుకలను (చెప్పులను) చేయించు కొని, వాటికి- ఊడుగ విత్తుల తైలముచే బాగా మర్దనము గావించిన తెల్ల ఆవాల పిండిని మందముగా రాచిన పిదప... ఆ పాదుకలను ధరించిన యెడల... నూఱు యోజనముల దూరము నైనను- సునాయాసముగా పయనించ వచ్చును.

శ్లో॥ కాక తుండస్య మూలాని తిల తైలేన పాచయేత్।

పాదాంత జాను పర్యంతం లిప్త్వా దూరా ధ్వగో భవేత్॥

కాకి దొండ చెట్టు యొక్క, పూసల గురు వింద చెట్టు యొక్క వేరులను కలిపి; నలుగ గొట్టి, నువ్వుల నూనె యందు వైచి, బాగా కాచిన పిదప... ఆ తైలమును- పాదములు మొదలు, తొడల వఱకునూ రాచు కొనిన యెడల... అట్టివారు బహు దూరము సునాయాసముగా నడువ గలరు.

శ్లో॥ ప్రతీచీ దిగ్గతం మూలం దేవ దారుస్య సంగృహేత్।

తత్పిష్టాంకోల తైలే పాద లేపాచ్ఛ తం వ్రజేత్॥

పశ్చిమ దిశగా పాఱి యున్న దేవ దారు చెట్టు యొక్క వేరును గొనివచ్చి, అంకోల తైలముచే బాగా మర్దన గావించిన పిమ్మట... పాదములకు- లేపన మొనర్చిన ఎడల... సునాయాసముగా వంద మైళ్ళ దూరము నైనను నడచు సామర్థ్యము కలుగును.

శ్లో॥ అలాబు మూలికా పుష్యే తథా సర్పాక్షీ మూలికా।
సంగ్రాహ్య పూజయే ద్విప్రా రక్త సూత్రేణ వేష్టయేత్॥
ప్రత్యహం మూర్ధ్ని బద్ధంతు పదత్యేవ శుభాశుభమ్॥

పుష్యార్క యోగము నందు- ఆనప చెట్టు (సొరచెట్టు) వేరును, సర్పాక్షి చెట్టు వేరును- విధ్యుక్తముగా గొనివచ్చి,; పూజించిన పిమ్మట... వాటిని ఎఱ్ఱని సూత్రముచే గట్టి, ప్రతి దినము... శిరము నందు- ధరించు చుండిన యెడల (క్రింద పడకుండా)... ఇతరులను గురించిన సమస్త శుభాశుభ విషయ ములను జెప్పు శక్తి లభించును.

శ్లో॥ పలాశ బీజ చూర్ణాని ధాత్రీ రసం చ క్షీరేణ।
ఏకైకం సప్త దినాంతం పునః పునం చ భావయేత్॥
సప్తాహం సేవనాత్తస్య దూర దృష్టి ర్భవే న్నరః॥

మోదుగ చెట్టు యొక్క గింజలను గొనివచ్చి, నూతి, మెత్తగా చూర్ణము గావించిన పిదప... ఏడు దినములు- ఉసిరిక రసము నందు, మరొక ఏడు దినములు- ఆవు పాల యందును బాగా నాన బెట్టి; ఆ తరువాత... దానిని- ఏడు దినముల పాటు క్రమముగా సేవించిన యెడల... 'దూర దృష్టి' కలిగి స్థలాంతరము నందలి విషయములు కనిపించును.

శ్లో॥ బ్రహ్మ వృక్షస్య బీజాని విదుషీ కృత్య బుద్ధిమాన్।
అథ ధాత్రీ రసే నైవ అజా క్షీరేణ భావయేత్॥
సప్తాహం శోషయిత్వా చ యోజయిత్వా విచక్షణః।
బీజం యంత్రే తతః క్షిప్త్వా తైలం సంగృహ్య యత్నతః॥
తైలాజ్య మధు సంగృహ్య మధ్వాజ్య కుడపం పిబేత్।
అగ్నినా నోదకే నాపి తస్య మృత్యు ర్నజాయతే॥

మోదుగ గింజలకు గల పై'పొట్టు'ను దీసి; ఏడు దినములు- ఉసిరిక రసము నందు, మరొక ఏడు దినములు- మేక పాల యందు... వాటిని నాన

బెట్టి (భావన చేసి); ఆ తరువాత... ఏడు దినములు- ఎండించి, యంత్రము ద్వారా... ఆ గింజల నుండి- నూనెను దీయ వలెను. ఈ నూనె, ఆవు నెయ్యి, తేనె- సమముగా ఒక్కొక్కటి పదునాలు తులములు ఉండు నట్లుగ తీసికొని; నిత్యము సేవించ వలెను. ఈ ప్రకారము క్రమము దప్పక బ్రహ్మచర్య వ్రతము కలిగి; ఆచరించిన వానిని- అగ్ని గానీ, జలము గానీ బాధింప జాలవు. అతడు బహు కాలము జీవించ గలడు.

శ్లో॥ సితాసిత హరి ద్రక్తై ర్వర్ణై రేవ చతుర్విధైః।
అంకోలస్య చ వృక్షస్య మూలం పూర్వ దిగాశ్రితమ్॥
కర్పూర మధునాలోఢ్య నేత్రయో రంజనం యది।
దివావసాన సమయే నష్ట ద్రవ్యావ లోకనమ్॥

"తెలుపు, నలుపు, పసుపు, ఎఱుపు" అను నాలుగు రంగులు కలిగిన- ఊడుగ చెట్టు యొక్క తూర్పుదిశగా పాఱిన వేరులను గొని వచ్చి, వాటి పై బెరడు నందు- తేనె, కర్పూరములను కలిపి; మర్దించి, సంధ్యా సమయము నందు- దానిని నేత్రములకు కాటుక వలె ధరింపు చుండిన యెడల... నష్ట ద్రవ్యములు, తప్పిపోయిన మనుష్యులు, పశువులు ఎచట నున్నది కనిపించ గలవు. మరియు ఈ తంత్రము వలన... సాధకుడు- రహస్యముగా యున్న వస్తువు లాదిగా గల వానిని గ్రహించ గల శక్తిని పొందును.

శ్లో॥ కృష్ణాంకోలోత్థ బీజాని తైలం కృత్యా విధానతః।
తేన ప్రస్థారితం తైల మాదాయాంబుజ తంతుభిః॥
లుప్త వర్త్యాయతం చైవ దీపేన ధ్రుత కజ్జలం।
తత్ కజ్జలాంజనం నేత్రే అదృశ్య కరణం భవేత్॥

నల్ల ఊడుగ గింజలచే... విధి పురస్సరముగా తైలమును దీసి, తామర తూడుల యందలి దారముల సముదాయముచే వత్తిని జేసి; ఆ తైలమును- ప్రమిద నందున బోసి, ఈ ప్రమిద యందున- తామర తూడుల వత్తిని వేసి, దీపమును వెలిగించి, దీని మంట నుండి జనించు పొగ నుండి వచ్చు మసిని-

ఒక పాత్రకు పట్టించి, ఈ మసితో- కాటుకను చేయవలెను. అట్టి కాటుకను- నేత్రములకు బెట్టుకొనిన వ్యక్తికి... అదృశ్యకరణ శక్తి లభించును. ఇతరులకు ఆతడు కనిపించడు.

శ్లో॥ సితాసిత హరి ద్రక్తై ర్వర్ణాని చ చతుర్విధం।
కృష్ణ వర్ణ శుభం శ్రేష్ఠం తంత్రాణాం శాల్మలీ స్మృతమ్॥
తద్వృక్ష రంధ్రే నిక్షిప్య సరంధ్రా లోహ నాళికాం।
విన్యస్య భాండే తస్యాథో దహే త్పుట గతాగ్నినా॥
తన్ని స్సృతం రసం యస్తు జనోఽపి మధునా పిబేత్।
అనేక కామ రూపస్స్యా దేవానా మదృశ్యం భవేత్॥

నల్ల బూరుగ చెట్టునకు- లోతుగా... రంధ్రమును గావించి, ఒక లోహ గొట్టమును- ఆ రంధ్రములో సగ భాగము వఱకు జొనిపి; చెట్టు రంధ్రమును గట్టిగా మూసి, ఆ చెట్టుకు చుట్టూరా... అతి వేడి జనించు విధముగా గాఢమైన గజ పుటమును బెట్టిన యెడల... గొట్టము యొక్క రెండవ రంధ్రము ద్వారా రసము స్రవింప గలదు. ఆ రసమును పాత్ర యందు బట్టి, చల్లాఱిన పిదప... వడ బోసి, దాని యందు- తేనెను కలిపి, ద్రావిన యెడల... అట్టివాడు అనేక రూపములను ధరించు శక్తి కల వా డగును. 'కామ రూప విద్య' సిద్ధించును. (అంతేగాక.... దేవతలకు కూడ కనిపించకుండా తిరుగ గల అదృశ్యకరణము సిద్ధించును.)

శ్లో॥ కాకజంఘాం సమూలాగ్రా మర్క పుష్యే సమా హరేత్।
పీత్వాశ్వ గంధ మూలేన సఘృతం తద్రసం రజః॥
షణ్మాస సేవితం కర్షం సర్వ శస్త్ర నివారణమ్॥

'పుష్యార్క యోగము' నందు... వెలమ సంధి చెట్టును- సమూలముగా గొని వచ్చి, కొంత రసము దీసి, మరికొంత చూర్ణమును గావించి; ఆ మొత్తము నందు... పెన్నేరు గడ్డ రసమును, చూర్ణమును; పంచదారను, ఆవు నెయ్యిని- కలిపి; లేహ్యముగా తయారు గావించి, ప్రతి నిత్యము ప్రాతః కాలము నందొక

తులము ప్రమాణము గల లేహ్యమును- ఆఱు మాసములు సేవించినచో... అట్టి వానికి శస్త్రముల వలన బాధ యుండదు. అనగా... అతని శరీరమునకు కత్తుల వలన నఱకులు పడవు.

శ్లో॥ పుష్యార్కేణ సముద్ధృత్యా విష్ణు క్రాంతా సమూలకం।
శిరస్యాం బాహు మూలే చ ధారయేత్ శ్శస్త్ర రక్షణమ్॥

పుష్యార్క యోగము నందు... విధ్యుక్తముగా తెల్ల విష్ణు క్రాంత వేరును గొని వచ్చి, పూజించిన పిదప... శిరము నందు మరియు బాహు మూలముల యందు ధరించిన యెడల... ఎలాంటి ఆయుధములును- అతని శరీరమును బాధించ నేఱవు.

శ్లో॥ జీవన్తికా శిరీషస్య గృహీత్వా భాను పర్వణి।
బ్రధ్నా ధారయతే న్మర్త్యో చింతి తాకర్షణం భవేత్॥

అమార్క యోగము నందు... దిరిసెన చెట్టు మీద నుండు బదనికను- విధ్యుక్తముగా గొని వచ్చి, పూజించిన పిమ్మట... కుడి దండ చేతికి గానీ లేదా కంఠము నందు గానీ ధరించిన యెడల.... కోరిన వస్తువులు ఆకర్షించ బడ గలవు.

శ్లో॥ సితాయాం రోహిణీ యుక్తే పౌర్ణ మాసీ చ సంయుతం।
జీవన్తీ బ్రహ్మ దారుస్య గృహీత్వా పుష్ప సంయుతమ్॥

పంచాహం పూజ యిష్యామి కవచే నావృతాన్ పుమాన్।
తస్య ధారణ మాత్రేణ ప్రతి సృష్టి కరం భవేత్॥

రోహిణీ నక్షత్రమును కలిగియున్న... పూర్ణిమా శుక్ర వారము నందు... గంగ రావి చెట్టుపై నుండు- పుష్ప సహితమైన 'బదనిక'ను, విధ్యుక్తముగా గొని వచ్చి, ఐదు దినములు పూజించిన పిమ్మట... దానిని కవచము నందు బెట్టి, ధరించిన యెడల... ఎవరి కేది కావలె నన్న... దానిని లేదా తన కిష్ట మైన వాటిని అప్పటి కప్పుడే సృష్టించ గల శక్తి కలుగును.

ఇతి కౌతుక విధి స్సమాప్తః

నవమ పటలము
రసవాద విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతః పరం ప్రవక్ష్యామి తంత్రాణాం హేమ కారకం।
యోగోయం గోపనీయం చ సద్య స్సిద్ధిప్రదం శుభమ్॥
జితేంద్రియ స్సత్య వాదీ దైవ భక్తి పరాయణః।
యోగ్యతా సిద్ధి మాప్నోతి గృహస్థస్య న కదాచన॥

పరమ శివుడు- దత్త దేవుని గురించి చెప్పు చున్నాడు... "మహా భక్తా! మనుష్యులకు కర్మ త్రయముల చేత ప్రాప్తించు దరిద్ర దుఃఖమును బాపు కొనుటకు... నీకు 'రసవాద విద్య' నెఱింగించెదను- వినుము...! ఈ శుభ ప్రద మైన 'హేమ విద్య' చాల రహస్య మైనది. మర్మములను గ్రహించి ఆచరించిన యెడల... కేవలము ఆ ఓషధుల పరస్పర ప్రభావము వలన... వెను వెంటనే సిద్ధించ గలదు. ఈ విద్యను జితేంద్రియులు అనగా... ఇంద్రియములను జయించిన 'యోగి' పుంగవులు, సత్య వ్రతము కలిగి యున్న వారు, దైవ భక్తి పరాయణులగు వారికి మాత్రమే నీవు యెఱింగించ వలెను. అట్టి వారికే ఈ తంత్రములు సిద్ధించ గలవు. గృహస్థు లైన వారు- వీటిని ఆచరించ రాదు.

శ్లో॥ పారదం పల మేకంతు త్రిధారా వృక్ష గర్భితం।
షణ్మాసాధి వసే ద్భూమ్యాం నవనీత సమం భవేత్॥
శమ్పాక పుష్ప రసేన మర్దయే త్పంచ రాత్రకం।
ఛాయా శుష్కం పుటం కృత్వా భస్మీ భవతి పారదం।
మాష మాత్రం క్షిపే త్తామ్రే తత్తామ్రం కాంచనం భవేత్॥

మూడు పలకలు కలిగి యున్న... 'జెముడు చెట్టు' యొక్క మట్టకు-రంధ్రమును గావించి, అందులో... మూడు తులముల స్వచ్ఛమైన పాదరసమును పోసి; ఆవు పేడ, ఎఱ్ఱ మన్ను మొదలగు వాటిచే... రంధ్ర ద్వారమును గట్టిగా బంధించి యుంచ వలెను. ఈ ప్రకారముగా... ఓ ఆఱు మాసములు గడుచు సరి కా పాద రసము వెన్న పూస వలె నగును. అట్టి నవనీత రసమును గొనివచ్చి, రేల పువ్వుల రసము పోసి, ఐదు దినముల వఱకు మర్దన గావించిన పిమ్మట... ముద్దగా చేసి, నీడ లోన ఎండించి; తరువాత... ఆ రస గుళికను-బాగుగా నలుగగొట్టబడిన పాయలాకు మధ్య యందుంచి, ఎఱ్ఱ మట్టి చేత సంధి బంధము గావించి, ఆటీన పిదప... గాఢాగ్నిచే పుటము వేసిన యెడల... ఆ రస గుళిక- భస్మము కాగలదు. అటు పిమ్మట... స్వచ్ఛమైన రాగిని- తుల ప్రమాణము కరిగించి, మినప గింజ ప్రమాణము రస భస్మ మందు వైచిన... ఆ రాగి- బంగారము కాగలదు.

శ్లో॥ లవణా పూరిత భాండే ఇంగిలీకం క్షిపే ద్భుధ్వా।
అగ్నినా దహ్యతే రాత్రం తింత్రిణీ కాష్ఠకే న చ॥
సిందూరం జాయతే భాండే గృహీత్వా శుచిమా న్నరః।
తత్సిందూరం క్షిపే త్తామ్రే హేమం భవతి నిశ్చయమ్॥

మూతి వెడల్పు గల క్రొత్త కుండ యందు... అంచుల లోపలి వఱకు-సముద్ర లవణమును బోసి, దాని మధ్య యందున- ఇంగిలీకము నుంచి, పైన మూకుడు బోర్లించి, ఎఱ్ఱ మన్ను మొదలగు వాని ద్వారా... గట్టిగా సంధి బంధము గావించి; దీనిని ఒక పొయ్యి మీద పెట్టి, చింత కట్టెలచే ఒక రాత్రి యంతయు... 'మంద, మధ్యమ, తీవ్రాగ్నుల'చే సెగను బెట్టి; ఆ తరువాత... సాంగ శీతలముగా దించి; బహు జాగ్రత్తగా మూకుడును పైకి దీసిన... ఆ మూకుడునకు- ఇంగిలీకము సిందూరముగా పట్టి యుండ గలదు.

ఆ ప్రకారము... మూకుడునకు గల సిందూరమును- శుచి గలవారై గ్రహించి యుంచి; ఒక తులము స్వచ్ఛమైన రాగిని కరిగించి, అందు నాలుగు

చిన్నముల సిందూరమును మేళవింప జేసిన యెడల... ఆ రాగి మొత్తము మేలిమి బంగారము కాగలదు.

శ్లో॥ అరుణాంకోల బీజస్య తైలం విధి వదాహృతం।
తేన ప్రలిప్త తామ్రస్య పత్రాణి పుట పాకకే॥
ధ్రుత్వాగ్నే చైవ క్షిప్తవ్యా నిష్క మాత్ర మితాసుతా।
త్రినిష్క మాత్ర స్వర్ణేన స్వయం కనకతాం వ్రజేత్॥

ఎఱ్ఱ ఊడుగ గింజల నుండి విధ్యుక్తముగా దీయ బడిన తైలమును- స్వచ్ఛమైన రాగి రేకులకు దట్టముగా బట్టించి, వాటిని... పుట పాక యంత్రము నందుంచి, అగ్నిని రగుల్కొల్పి, నిష్క మాత్రము (4 మాషల పరిమాణము)... 'తెల్ల వావిలి రసము'ను వేసి, ఆ తరువాత... మూడు నిష్కముల ప్రమాణము గల మేలిమిని కూడా చేర్చిన యెడల... ఆ తామ్ర మంతయు కనక మగును.

శ్లో॥ పలాశ పుష్ప మాదాయ శోషయిత్వా ప్రయత్నతః।
చూర్ణం చ కారయే త్పశ్చాత్ క్షీరేణ విన్యసే త్సుధీః॥
ఏకవింశ ద్దినా దూర్ధ్వం సుముహూర్తే శివాంతికే।
తద్భక్షే త్పయసాహారం కాంజి కామ్లాది వర్జితమ్॥
చతుఃపలేన దుగ్ధేన మాస మాత్రం న సంశయః।
తన్మాత్రేణ ప్రశాంతోష్ణం తామ్రం స్వర్ణత్వ మవాప్నుయాత్॥

'మోదుగ చెట్టు యొక్క పుష్పము'లను గొని వచ్చి, బాగా ఎండించిన పిదప... చూర్ణమును గావించి, లోపల నునుపుగా నున్న పాత్ర (జాడీ మొ॥వి) యందు సగము వఱకు ఆవు పాలను పోసి, ఆ పాల యందు ఈ చూర్ణమును కలిపి, మూత బెట్టి, ఇరువ దొక్క దినముల వఱకు- భావన చేయ వలెను.

ఆ తరువాత... నొక శుభ ముహూర్తము నందు- 'శివ సన్నిధానము'లో... పాలలో నాని యున్న చూర్ణమును గైకొని, దినమునకు పన్నెండు తులముల వంతున- 'ముప్పది దినములు' సేవించ వలెను. ఈ సమయములో... ఉప్పు, పులుపు, కారము మొదలగు ఆహార పదార్థములను విడచి; కేవలము... ఆవు పాలనే 'ఆహారము'గా ఉపయోగిస్తుండాలి. నెల రోజులు గడచిన పిమ్మట... అతని మూత్రమును గైకొని, దాని యందున... పలుచని రాగి రేకులను వేసి, బాగా కాచిన యెడల... ఆ రేకులు బంగారపు రేకులుగా మారి పోగలవు.

శ్లో॥ శ్వేత పలాశ పుష్పాణి రసం కృత్వా ప్రయత్నతః।

తద్రసే తాళకం క్షిప్త్వా భావయేత్ సప్త రాత్రిషు॥

తేన తాళస్య కల్కేన ద్వాత్రింశాంశేన వేధితః।

వంగం భవతి తత్తారం కుంద పుష్పస్య సన్నిభమ్॥

'తెల్ల మోదుగ పుష్పము'ల నుండి- ప్రయత్న పూర్వకముగా రసమును దీసి, ఆ రసము యందు తాళకమును వేసి, ఏడు దినముల వఱకు నుంచిన పిదప... కొద్దిగ తగరమును కరగించి, ఆ రసము నందు పోయ వలెను. ఈ ప్రకారముగా... ముప్పది రెండు పర్యాయములు తాళక కల్క రసము నందు స్పర్శించ బడినచో... తగరము- చక్కని వెండిగా మార గలదు.

శ్లో॥ తస్య పుష్ప రసం చైవ గంధకం బహు భావితం।

లిప్తాని తామ్ర పత్రాణి పుట పాకేన కాంచనమ్॥

శ్వేత పలాశ పుష్పముల రసము నందు- గంధకము ననేక పర్యాయములు భావన చేసిన పిమ్మట... ఆ గంధకమును రాగి రేకులకు పూత పూసి, పుట పాకము బెట్టిన యెడల... ఆ రేకులు బంగారము కాగలవు.

శ్లో॥ తస్య బీజస్య యత్తైలం గంధకేన సుమర్దితం।

పారదం తేన కల్కేన ద్వాత్రింశ త్కాంచనం భవేత్॥

తెల్ల మోదుగ చెట్టు విత్తుల నుండి తీయ బడిన ఈ తైలము నందు... గంధకమును, పాదరసమును కలిపి; ముప్పది రెండు దినముల వఱకునూ... బాగుగా మర్దనను గావించిన పిదప... ఆ కజ్జలమును- రాగి రేకులకు పూసి, గాఢాగ్ని యందు గాల్చిన యెడల... అవి బంగారు రేకు లగును.

శ్లో॥ తంత్రాణా ముత్తమం తంత్రం బ్రహ్మ తైల ముదాహృతం।

అహం సమ్యక్ ప్రవక్ష్యామి తవ స్నేహేన పండితా॥

"ఓయీ దత్తాత్రేయా! నీ యందు గల వాత్సల్య విశేషము చేత... తంత్ర విద్యలలో కెల్ల- నుత్తమ మైన... 'బ్రహ్మతైల తంత్రము' నెఱింగింపు చున్నాను. శ్రద్ధాసక్తుడవై వినుము. ఇది నిశ్చయముగా సిద్ధి నొనగూర్చునదై యున్నది.

శ్లో॥ పీత వర్ణం చ పలాశం బ్రహ్మ వృక్షం విచింత యేత్।

ప్రశస్తం హేమ తంత్రేషు సర్వ విద్యేషు గోపితమ్॥

"బ్రహ్మ వృక్ష మ"ని ప్రసిద్ధి గాంచిన పసుపు వర్ణము గలిగిన మోదుగ చెట్టు- అన్ని విద్యల యందు... రహస్యముగా నుంచ బడినది. ఇది... హేమ తంత్రము లందు ప్రశస్తమై యున్నది.

శ్లో॥ తత్పలాశస్య బీజాని విదుషీ కృత్య పండితా।

అథాఽమృతా రసే నైవ ఛాగ క్షీరేణ భావయేత్॥

శోషయిత్వా నగాహ్నాని యోజయిత్వా విచక్షణః।

విధ్యుక్తం తైల మాదాయ మధునా సహ యఃపిబేత్॥

'పసిమి మోదుగ విత్తు'లను సేకరించి, పైన గల పొట్టును దీసి, నలుగ గొట్టి, 'పెద్ద ఉసిరిగ పండ్ల రసము' నందు... వారము దినములు నాన బెట్టి యుంచిన తరువాత... వాటిని ఎండించి, తిరిగి మేక పాలయం దొక... ఏడు దినములు నాన బెట్టి, మరొక ఏడు దినముల వఱకు వాటిని బాగా ఎండించి; పిదప... యంత్రాదులచే గానీ, మఱొక విధముగా గానీ విధ్యుక్తముగా వాటి

నుండి నూనెను తీయ వలెను. ఆ నూనెను- మూడు తులముల ప్రమాణ ముగా తేనె యందు గలిపి, ప్రతి దినము సేవించుట ఉత్తమము!

శ్లో॥ మండలాని చ దినాని బ్రహ్మ తైలం పిబే న్నరః।

తస్య మూత్ర పురీషాభ్యాం లోహం భవతి కాంచనమ్॥

పైన పేర్కొనబడిన బ్రహ్మతైలమును- బ్రహ్మ చర్యాది యమ-నియమ యుక్తుడై, నలుబది దినములు సేవించిన... వాని యొక్క మల-మూత్రముల వలన లోహము (ఇనుము)- బంగారము కాగలదు.

శ్లో॥ వర్షం మేకం పిబే త్తైలం దేహే హేమ ప్రజాయత॥

ఈ బ్రహ్మ తైలము నొక సంవత్సర కాలము వఱకు... క్రమము తప్పక ప్రతి దినము సేవించు చున్న యెడల... వత్సరాంతమున అతని శరీరమునకు తగిలిన ఇనుము- హేమము కాగలదు.

శ్లో॥ బ్రహ్మ వృక్షస్య పుష్పాణి చూర్ణం కృత్వా చ సూక్ష్మకం।

వల్కలేన చ చూర్ణాని సమ్యగ్రాహ్యం విధానతః॥

పయసా సహభుంజీ ల్లఘ్వాహారో జితేంద్రియః।

సంవత్సర ప్రయోగేణ చైవం భవతి లక్షణమ్॥

'పసుపు వర్ణము' గల- మోదుగ చెట్టు పుష్పములను, ఆ చెట్టు యొక్క- 'బెరడు(పట్ట)'ను గొని వచ్చి; ఎండిన తరువాత... మెత్తని 'చూర్ణము'గా జేసి, తేలిక యైన అహారమును- కొలది మాత్రముగా... పాలతో సహా భుజింపుచూ... ఈ చూర్ణమును ఒక సంవత్సర కాలము- దినమునకు ఒక పల ప్రమాణముగా సేవింపుచున్న... రోగ రహితమైన శతాధి కాయుర్దాయమును పొందుటే కాక...

శ్లో॥ తస్య మూత్రేణ షాణ్మాస ల్లోహం భవతి కాంచనమ్॥

అతని మూత్రము నందు... లోహపు ముక్కలను వైచి, భూమి యందు పాతి వేసిన యెడల... ఆఱు మాసముల కవి బంగారు ముక్కలు కాగలవు.

శ్లో॥ బ్రహ్మ పుష్ప రసేనేవ మర్దయే ద్గంధకం శుభం।
తథా చ పారదం చైవ భూత కాశీ రసై ర్యుతమ్॥
తద్ద్వయో ర్గులికాం కృత్వా ఛాయా శుష్కంచ కారయేత్।
రక్త పాఠీ పర్ణ మధ్యే స్థితా సంధిం చ బంధయేత్॥
గజ పుటేఽగ్నినా దహ్యా భస్మీ భవతి నిర్మలం।
మాష మాత్రం క్షిపే ద్భస్మం తామ్రం భవతి కాంచనమ్॥

'పసుపు వర్ణము' గల మోదుగ పుష్పముల రసము నందున... స్వచ్ఛ మైన 'గంధకము'ను వేసి, బాగుగా మర్దించ వలెను. అదే విధముగా... 'తెల్ల వావిలి పూవుల రసము' నందు... పాదరసమును మర్దించి, ఈ రెంటినీ కలిపి, గుళికగా జేసి, నీడ లోన బాగుగా ఎండించిన పిదప... 'ఎఱ్ఱ చిత్ర మూలము' యొక్క ఆకుల మధ్య యందుంచి, సంధి బంధము గావించి, గజ పుటము నందు- 'అగ్ని'చే దహింప జేయగా... నిర్మల మైన 'భస్మము' సిద్ధించ గలదు. రాగిని కరిగించి, మాష ప్రమాణము గల పై భస్మము నందు వేసిన యెడల... ఆ రాగి- కాంచనము కాగలదు.

శ్లో॥ కదళ్యాం మణిశిలా చ భృంగ రాజస్య గంధకం।
స్నుహీ అలర్క క్షీరేణ ప్రత్యేకం పారదం స్మృతమ్॥
మర్దయే త్పంచ రాత్రాణి పిండీకృతం చ కారయేత్।
చిత్రికా రక్త పర్ణాని వేష్టయే త్పిండ పార్శ్వయోః॥
పుటే స్థిత్వా దహే దగ్నిం భస్మీ భవతి నిశ్చయం।
రుదంతీ మిశ్రితే నైవ వటికాం కారయే ద్బుధః॥
పల మేకంతు తామ్రేణ ప్రక్షిపే ద్వటికాం శుభం।
తత్తామ్రం కాంచనం భవే త్సత్య మేవ న సంశయః॥

అరటి చెట్టు దుంపల రసము చేత- మణి శిలను, నల్ల గుంట కలగర ఆకు రసము చేత- గంధకమును, ప్రత్యేకముగా ఐదు దినములు మర్దించ వలెను. 'జెముడు' పాల చేత- ఐదు దినములు, 'తెల్ల జిల్లేడు' పాల చేత- ఐదు దినములు- పాద రసమును మర్దించాలి. అటు పిమ్మట... ఈ మూడు ఓషధులను కలిపి; ముద్దగా జేసి, ఎండిన తరువాత... మెత్తగ నలుగ గొట్టబడిన ఎఱ్ఱ చిత్ర మూలము యొక్క ఆకుల మధ్యయం దుంచి; సంధి బంధనము గావించి, గజ పుటము చేత దహించగా... ఆ ముద్ద- స్వచ్ఛమైన భస్మము కాగలదు. అట్టి భస్మము నందు- 'అడవి సెనగ పులుసు'ను కలిపి, మినుప గింజ లంత మాత్రలుగా జేసి, యుంచు కొని; 'మూడు తులముల రాగి'ని కరిగించి, అందులో... పై మాత్ర నొక దానిని మిశ్రిత మొనర్చిన యెడల... ఆ రాగి హేమించ గలదు. సందేహము లేదు.

శ్లో॥ ధరా శూన్యం వియల్లతా మధ్యే శూన్యం చ ఓషధీం।
సర్వాంగం హేమ వర్ణం చ భూగర్భే మూల కందకమ్॥
అమార్కే కంద మాదాయ ఛాయా శుష్కం చ కారయేత్।
తచ్చూర్ణం మాష మాత్రంతు క్షిపే త్తామ్రం చ కాంచనమ్॥

భూమి యందు గానీ, మధ్య యందు గానీ... ఏ ఆధారమూ లేకుండా కేవలము... ఆకాశము నందు మాత్రమే (వృక్షముల నాశ్రయించి) ఓ తీగెగా నుండు 'ఓషధి' సర్వాంగములు- 'హేమ (పసిమి) వర్ణము'ను కలిగి యుండ గలవు. ఆ తీగె వ్యాపించిన ప్రదేశమునం దెక్క డైనను... భూగర్భము నందు దాని యొక్క జీవ రూపమైన దుంప యుండ గలదు. దీనినే కొందఱు- "భూచక్ర గడ్డ" అని సంబోధిస్తుంటారు. కొందఱు బజారులో ఒక పెద్ద దుంప నుంచి, దానిని ముక్కలుగా కోసి, విక్రయింపుచూ... "అదే భూచక్ర గడ్డ"యని చెబు తుంటారు. కానీ... అది పూర్తిగా అసత్యము! ఎందు వల్ల ననగా... ఈ ఓషధి యొక్క సర్వాంగములు- హేమ వర్ణమును కలిగి యుండ వలెను. కాబట్టి... భూమియం దుండు దుంప సైతము... పసుపు రంగు గలది గానే ఉంటుంది.

అమార్క యోగము నందు ఈ దుంపను- భూమి నుండి త్రవ్వి, తెచ్చి, నీడలో బాగుగా ఎండించి పిదప... మెత్తగా చూర్ణమును గావించి, తిరిగి వస్త్ర గాళిత మొనర్చి, భద్ర పఱచు కోవాలి. ఒక తులము రాగిని కరగించి, అందీ చూర్ణమును మినుప గింజ ప్రమాణముగా కలిపిన యెడల... ఆ రాగి మేలిమి కాగలదు. ఇది సిద్ధ యోగము!

శ్లో॥ బిల్వ ఫలం సమాదాయ హేమంతే చ సుపక్వకం।
ఫల గర్భే రసం క్షిప్త్వా రుదంతీ సహ మర్దితా॥
లేపయే ద్ధురు మృత్తికాం గజ పుటం చ కారయేత్।
సంగ్రాహ్య ధవళై ర్భస్మం అర్పయేత్ శివ సన్నిధౌ॥
మాష మాత్రం క్షిపే త్తామ్రే నిశ్చయం కాంచనం భవేత్॥

పచ్చగా ముదర పండిన... మారేడు ఫలములను- హేమంత ఋతువు నందు... చెట్టు నుండి గొని తెచ్చి, ఆ పండ్ల గర్భము నందు... అడవి సెనగ పులుసుతో- బాగా మర్దించబడి యున్న పాదరసమును పోసి, సీలు వేసి, ఆ ఫలములకు- 'ఎఱ్ఱ మన్ను'ను మందముగా పట్టించి, ఆఱిన తరువాత... గజ పుటము నందు ఉంచి, దహించి, సాంగ శీతల మైన పిదప... పుటాంతరము తయారు ఐన తెల్లని రస భస్మమును గ్రహించి, కరిగించిన రాగి యందు మినుప గింజ ప్రమాణము గల భస్మము వేసిన యెడల... అది నిశ్చయముగా బంగారము కాగలదు.

ఇతి రస వాద విధి స్సమాప్తః॥

దశమ పటలము
శాంతిక విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి తంత్రాణాం కామికైః స్మృతం।
సర్వలోక హితార్థాయ సద్యోసిద్ధి ప్రదం శుభమ్॥

లోక హితమును గోరిన శంకరుడు- 'కామిక తంత్రము'లను గుఱించి దత్త దేవునికి చెప్ప దొడగెను.

భవ- బంధ లంపటు లైన జనులకు జన్మార్జిత కర్మ సంచయములచే నేర్పడు- రోగ-శోక-దారిద్ర్య-దుఃఖాదులచే గలుగు బాధల కీ తంత్రములచే సులభ నివారణ లభించుట సత్యము!

శ్లో॥ గురు ద్రోహీ భవే ద్రోగీ ప్రత్యహం దుఃఖ పీడితా।
ద్విజ దేవ గవాన్నత్వా వ్యాధి దుఃఖం చ నాశనమ్॥

జన్మాంతరము నందు... గురు ద్రోహమును యొనర్చిన వాడు- రోగియై జన్మించి, ఆ వ్యాధి పీడనముచే... నిత్యమును దుఃఖము జెందు చుండును. అట్టి వాడు- దేవతలకు, బ్రాహ్మణులకు, గోవులకు... నిత్యము నమస్కరించి; పూజించు చున్న యెడల... వ్యాధి, దుఃఖముల నుండి- విముక్తుడై; సుఖించ గలడు.

శ్లో॥ శ్రీ దేవీ జయ ప్రదా చ సావిత్రీ గాయత్రీ స్తథా।
జ్యోతి ర్లక్ష్మీ ప్రభా చైవ సప్తైతే క్షేమ కారిణః॥

"మారేడు, జమ్మి, మోదుగ, చంద్ర, మెఱపు తీగె, ప్రేంకణము అరటి" యను ఏడు ఓషధులు- మానవులకు గలుగు 'సర్వారిష్టము'లను నివారించి; క్షేమముల నొసంగ గలవు. అనగా... ఇలాంటి ఓషధీ మూలికలను తిథి-వార-నక్షత్ర-సారూప్యత కలిగిన దిన మందు గొని వచ్చి, పూజించి, పిదప... తాయెత్తు నందు బెట్టి, ధరించ వలెను.

శ్లో॥ లోమశీ వాలుకా చిత్రా గ్రాహయే ద్రవి వాసరే।

సమూలం చూర్ణయే ధృక్త్వా మార్జయేత్ సస్య వర్ధనమ్॥

జటామాంసి, బుడమ, కూతురు బుడమ చెట్లను ఆది వారము నాడు- 'సమూలము'గా గొని తెచ్చి; వాటిని ఎండించిన పిదప.... చూర్ణము గావించి; పంట పొలములపై చల్లిన యెడల... పైరులు- పుష్టి కరములై, అధికముగా ఫలించ గలవు. (అంతియే గాక... పైరులకు కీడు నొసంగు ఎలుకలు, క్రిమి- కీటకాదులు నశించ గలవు.)

శ్లో॥ నవాయం చతురశ్రం చ పలకం పిప్పలే న చ।

మాయా బీజం లిఖే న్మధ్యే స్థాపయే త్పశు గేహకే॥

కృత్రి మారిష్ట నాశం చ సువృద్ధి ర్పశు సంపదా॥

తొమ్మిది సంఖ్యతో కూడిన సమ చతురశ్రాకార రావి చెక్కను- పలకగా దీర్చి; దాని మధ్యము యందు- మాయా బీజమును లిఖించి, విధ్యుక్తముగా పూజించిన పిదప... పశు కోష్ఠము యొక్క మధ్య భాగము నందు- స్థాపించిన యెడల... కృత్రిమ ప్రయోగములచే- ఆ పశువులకు గలిగిన సర్వారిష్టములు తొలగి పోయి, పశు సంపద- దిన దిన ప్రవర్ధితమై, క్షేమము నంద గలదు.

శ్లో॥ శ్వేతార్క మూల మాదాయ నిశాయాం భాను పర్వణి।

ఉదగగ్రం ధృఢం జ్ఞేయం కారయేత్ ప్రతిమాం శివమ్॥

పూజాంతే స్థాపయే ద్ద్వారే ప్రయోగోప హరం శుభమ్॥

అమార్క యోగమునం దర్ధ రాత్రి వేళ- తెల్ల జిల్లేడు చెట్టును పూజించి, ఉత్తరముగా పాఱీ యున్న ముదురగు లావు వేరును గ్రహించి తెచ్చి, దానిపై ఈశ్వర ప్రతి రూప మైన ప్రతిమను చెక్కి, విధ్యుక్తముగా పూజించిన పిదప... గృహ 'సింహ ద్వారము' నందు- పాతి వేయగా... శత్రువులచే జరుప బడిన- అభిచారిక, ప్రయోగాది బాధలు తొలగి; ఆ గృహ మందు నివసించు వారు- సుఖించ గలరు.

శ్లో॥ సమూలం ఇజ్జ దీం గ్రాహ్యం బంధయే ద్వార తోరణే।

సర్వోపద్రవ నాశాని సూతికా రక్షణం శుభమ్॥

గార చెట్టును- సమూలముగా గొని వచ్చి, ప్రసవించిన స్త్రీ నివసించు చున్న గృహము మందలి ద్వారమునకు- 'తోరణము' వలె గట్టిన యెడల... సర్వోపద్రవములు- నివారింప బడి, బాలెంతరాలు- 'శిశువు'తో సహా... రక్షింప బడ గలదు.

శ్లో॥ అశ్వ క్రాంతా రథ క్రాంతా విష్ణు క్రాంతా చ మూలికాః।
శివ బ్రహ్మ హరిర్ద్రారే గృహీత్వా విధివత్ క్రమా॥
మూర్తి త్రయాత్మకం జ్ఞేయం పూజయే ద్భాగ్య వర్ధనమ్॥

'ఆరుద్ర నక్షత్రము' నందు- "అశ్వ క్రాంతము"యను వేరును, రోహిణీ నక్షత్రము నందు- "రథ క్రాంత మ"ను వేరును, శ్రవణా నక్షత్రమున- "విష్ణు క్రాంతము"యను వేరును- విధ్యుక్తముగా గొని వచ్చి; ధన స్థానమునం దుంచి, నిత్యము- పూజించు చున్న యెడల... ధనాభి వృద్ధి కలుగుటయే గాక... లక్ష్మి చాంచల్య రహితయై నిలిచి యుండ గలదు.

శ్లో॥ జీమూత వృక్ష మారుహ్యా నిశాయా ముప రాగకే।
వందా తటిల్లతా భాసం గృహీత్వా జిత మానసః॥
నిత్యం పూజయతే న్మర్త్యో శతకోటి ధనం లభేత్॥

'చంద్ర గ్రహణము' గలిగినట్టి 'అర్ధ రాత్రి సమయము' నందు... దేవ తాళ వృక్షముపై కెక్కి, ఆ వృక్ష శాఖలపైన ఏర్పడి యున్న- మెఱపు తీగె వలె ప్రకాశించెడు 'బదనిక'ను- 'మనోజయము' గలిగిన వాడై, విధ్యుక్తముగా గొని వచ్చి; ప్రతి నిత్యమూ నర్చించుచున్న... అట్టి వా డెట్టి దారిద్ర్య బాధల నందు చున్నను... అనతి కాలము నందే- గొప్ప 'భాగ్య వంతు'డై, క్రమ క్రమముగా శత కోటి సంపదలను బడయ గలడు.

శ్లో॥ లాక్షా పత్రం చ పటీకం క్షౌద్ర సూత్రేణ వేష్టయేత్।
ద్వార మధ్యే దృఢం బద్వా నర దృష్టి ర్నజాయతే॥

'లక్క రేకు' నందు... 'పటిక గడ్డ'ను బెట్టి, గొఱ్ఱె బొచ్చుతోటి తయారు జేసిన తాడుతో గట్టి, ద్వార మధ్యమము నందు వ్రేలాడ దీయగా... నర దృష్టి సంభవించదు. (వ్యాపార స్థలములు మున్నగు వాటికి ఉపయోగము!)

శ్లో॥ సిందూరం శుభదం గంధం మహా శక్తి ప్రియా సహ,
తిలకం ధారయే న్నిత్యం దృష్టి దోషం న జాయతే॥

గంగ సిందూరము, పసుపు, గంధము, పాదరసము వీటిని కల కలిపి; మర్దన గావించి యుంచుకొని, ప్రతి దినమునూ... 'తిలకము'గా ధరింపు చున్న యెడల... దృష్టి దోషము లంట నేఱవు.

శ్లో॥ సర్షపం లవణం చైవ పిప్పలీ చ హరిద్రకం।
శిరస్యా త్రిభిరావృత్యా అనులోమ విలోమతః॥
జలేవా వహ్ని ర్వాత్యాజం ఘోర దృష్టి వినాశనమ్॥

తెల్లావాలు, సముద్ర లవణము, పిప్పలములు లేదా మిరియములు, పసుపు వీటిని కలిపి; హస్తము నిండుగ గ్రహించి (పిడికిలి నిండుగా), ఘోర మైన దృష్టి దోషము తో బాధ పడుతున్న వారి 'శిరము' చుట్టూ మూడు పార్లు సవ్యాపసవ్యములుగా దుడిచి; నీటి యందున గానీ, నిప్పుల యందున గాని వేసిన యెడల... తక్షణమే ఆ దోషము హరించ బడి, బాధ తొలగి పోగలదు.

శ్లో॥ భూనాగ సత్వ మాదాయ అమాయాం కవచై ర్యుతాం।
కంఠే బధ్నామి శిశూనాం న రోదయతి సౌఖ్యదా॥

అమావాస్య నాడు- వాన పాము (ఎఱ) లను దహించగా... లభించిన సత్వమును తాయెత్తులో పెట్టి, ఎద తెఱపి లేకుండా ఏడ్చు శిశువుల కంఠము లకు గట్టగా... ఆ శిశువులు- ఏడ్పును మాని, ఉల్లాసముగా నుండ గలరు.

శ్లో॥ రథద్రూ మూల మాదాయ హస్తాయా మర్క వాసరే,
శుష్కే శిశు గణే బధ్వా పక్షి దోష వినాశనమ్॥

'హస్తార్క యోగము' నందున... 'నెమ్మి చెట్టు వేరు'ను- విధ్యుక్తముగా గొని వచ్చి, పూజించి, ఎండి పోతున్న శిశువుల యొక్క కంఠమునకు గట్టగా... పక్షి దోషము'లు ('పిట్ట పాలు దోషము'లు) అంతరించి, శిశువులు- పుష్టిగా నుండ గలరు.

శ్లో॥ సాయంకాలే అన్నం దద్యాత్ రంభా పర్ణే సుకోమలే,
కుక్కుటాండం సమాయుక్తం రక్త వర్ణం చ కారయేత్॥

శిరస్యాం భ్రమణై ర్వ్యక్తం చతుష్పథే విసర్జయేత్।

అద్వాదశ వర్షాద్బాధా గ్రహా న్నస్యంతి రక్షణాత్॥

సంధ్యా సమయము నందు... పచ్చని అరటి ఆకునందు- అన్నమును బెట్టి; పసుపు, సున్నములను కలిపి; ఎఱుపు అన్నముగా జేసి; దానిపై నా కోడి గ్రుడ్డును, పిండి తోటి- దీపమును బెట్టి; శిరము చుట్టూ... మూడు మార్లు దిగ దుడిచి, దీనిని నాలుగు మార్గములు కలియు చోట పడ వేసిన ఎడల... పసి బాలురను- పన్నెండు సంవత్సరముల వఱకును పట్టి పీడించు... పూతన మొదలుగా గల బాల గ్రహ దోషము లన్నియు విడిచి పోగలవు.

శ్లో॥ సమూలం వాయసీం గ్రాహ్యం యోగోయం భాను పుష్యకే।

ఓషధీం ఖండ ఖండం చ మాలాం కృత్వా తిథి స్మృతా॥

గళే చ ధారయే న్నిత్యం బాల కాసం వినస్యతి॥

'పుష్యార్క యోగము' నందు- 'సమూలము'గా 'కాచి' చెట్టును దెచ్చి చిన్న చిన్న ముక్కలుగా నఱికి యుంచి, ముప్పది ముక్కలను మాలగా గట్టి పసుపును రాచి, ధూపము వేసి, బాలుర కంఠము నందు వేయగా... వారిని పీడించు కోరింత దగ్గు లుపశమించ గలవు.

శ్లో॥ ఝుటా మూలం సమాదాయ ఖండ ఖండం చ కారయేత్।

ఖండాని షోడశై ర్యుతం మాలాం కృత్వా రవేర్దినే॥

కంఠేన ధారయే న్మాలా కామిలా తస్య నస్యతి॥

నేల ఉసిరిగ చెట్టు వేరును గొని వచ్చి, ముక్కలుగా జేసి, పదు నాలు ముక్కలచే.. నొక మాలను గట్టి, పసుపు రాచి, ధూప మిడి; కంఠము నంద ధరించగా... స్త్రీ, పురుష, బాలుర కెల్లరకు- కామిలా రోగము (కామెర్ల వ్యాధి నశించి పోగలదు.

శ్లో॥ పంచాజ్గం దాడిమీ జ్ఞేయం మర్దయే న్మధునా సహా।

జలేన మిశ్రితం చైవ పిబే ద్గ్రహణీ శాంతిదమ్॥

'దానిమ్మ చెట్టు' యొక్క పంచాంగములను (పువ్వు, కాయ, ఆకులు బెరడు, వేరు)- తేనె లేదా పటిక బెల్లముతో సహా మర్దించి; నీటియందు గలిపి

పర గడుపున త్రాగిన యెడల... గ్రహణీ రోగము (అతిసార వ్యాధి) అంతరించి ఆరోగ్యమును పొంద గలరు.

శ్లో॥ గ్రాహయే శ్వత వీర్యా చ ధారయేత్ స్వప్న నాశనమ్॥

తెల్ల గలిక తీగెను- విధ్యుక్తముగా గొని వచ్చి; ధూప, దీపమ్ము లిచ్చిన; పిదప... కంకణము వలె చేతికి ధరించిన యెడల... సర్వ దుస్స్వప్నములును నశించి, సుఖ నిద్ర చేకుఱ గలదు.

శ్లో॥ మార్గశీర్షే చ పూర్ణాయాం శిఖీ మూలంతు బంధయేత్।
బాహౌ శిరశితా ధార్యం వివాదే విజయీ భవేత్॥

'మార్గశిర మాసము' నందలి 'పౌర్ణమి' నాడు- మయూర శిఖి (కునుకు కూర) చెట్టు యొక్క 'వేరు'ను- విధి యుక్తముగా గ్రహించి దెచ్చి, పూజించిన పిదప... కుడిచేతి దండ యందు గానీ, శిరమునందు గానీ ధరించిన యెడల... వివాదము నందు జయము కలుగును.

శ్లో॥ గృహీత్వా పుష్య నక్షత్రే శ్వేత గుంజీయ మూలకం।
ధారయే ద్దక్షిణే హస్తే కృతం కార్యే జయం భవేత్॥

'పుష్యమీ నక్షత్ర సమయము' నందు- తెల్ల గురివెంద చెట్టు యొక్క వేరును- 'విధ్యుక్తము'గా గొని వచ్చి, పూజించి; పిదప... కుడి చేతికి- ధరించి, ఏ కార్యజయమును గుఱించి ప్రయత్నించినను... ఆ కార్యము విజయ ప్రద మగును.

శ్లో॥ కరే సుదర్శనా మూలం జయాయాం ముఖ మేవచ।
రాజాధి రాజ సభేషు వివాదే విజయీ భవేత్॥

'శుభ ముహూర్తము' నందున- విధ్యుక్తముగా గొని రాబడిన సుదర్శన చెట్టు యొక్క వేరును- చేతికి ధరించిననూ లేదా 'గంజాయి చెట్టు వేరు'ను- నోటి యందు బెట్టుకొన్ననూ... మహా రాజుల సభలలో- 'వివాదము' నందు విజయము లభించ గలదు.

శ్లో॥ దుత్తూరం కరవీరం చ అపా మార్గస్య మూలకం।
హరితాళ సమాయుక్తం తిలకం సుదినే కృతమ్॥

అజా క్షీరేణ సంప్రేష్య రణే రాజ కులే జయీ।
వివాదే ద్యూత కార్యే చ నాన్యథా శంకరోదితమ్॥

'తంత్రము'లకు దెలుప బడిన... ఏదైనా యొక యోగము నందు- నల్ల ఉమ్మెత్త, తెల్ల గన్నేరు, ఉత్తరేణి చెట్ల యొక్క వేరులను- 'విధ్యుక్తము'గా గొని వచ్చి; వాటికి సమానముగా హరి తాళమును గలిపి, మేక పాల తోటి- మర్దన గావించి; పిదప... తిలకముగా ధరించిన యెడల... సభా, యుద్ధ వివాదముల యందే గాక... జూదముల యందు కూడ విజయము నంద గలరు.

శ్లో॥ ఆర్ద్రాయాం వట వన్దాకం హస్తే బద్ధ్వాఽరి నిర్జితః॥
తథా చ చూత వన్దాకం శత్రు నాశన మద్భుతమ్॥

ఆర్ద్రా నక్షత్రము నందు- మర్రి చెట్టు మీద నుండి బదనికను విధ్యుక్త ముగా గొని వచ్చి, పూజించి, చేతికి ధరించిన యెడల... శత్రువులను జయించ గలుగు శక్తి లభించ గలదు. అదే విధముగా... మామిడి బదనికను ధరించిన ఎడల... శత్రువులను నశింప జేయును.

శ్లో॥ వ్యాఘ్ర దంతం సమాదాయ పౌర్ణమ్యా మిందు వాసరే।
అశ్వ కట్యాం దృఢే బధ్వా వాయు వేగేన వర్తతే॥

పూర్ణిమ నాటి సోమ వారము నాడు- ప్రయత్న పూర్వకముగా... పెద్ద పులి యొక్క కోఱను (దంతమును) తీసికొని వచ్చి, గుఱ్ఱము యొక్క నడుమునకు గట్టిన యెడల... ఆ గుఱ్ఱము- వాయు వేగముగా పరుగెత్త గలదు.

శ్లో॥ ధాత్రీంతు బ్రధ్న సంగ్రాహ్య మాశ్లేషాయాం ప్రయత్నతః।
హస్తే బద్ధం భయం నాస్తి చోర వ్యాఘ్రాది రాజకమ్॥

ఆశ్లేషా నక్షత్ర మున్న దిన మందు- విధ్యుక్తముగా పెద్ద ఉసిరిక చెట్టు యొక్క... 'బదనిక'ను గొని దెచ్చి, పూజించి; కుడి చేతికి- ధరించిన యెడల.... చోరుల వలన, పెద్ద పులుల వలన భయము (ప్రమాదము) లుండవు.

శ్లో॥ శ్వేతా పరాజితా మూలం హస్తస్థం ధారయే ద్గజాన్।
శ్వేత బృహతీ మూలం చ హస్తస్థం వ్యాఘ్ర భీతికృత్॥

తెల్ల విష్ణు క్రాంత (తెల్ల శంఖు పూల చెట్టు) వేరును- చేతికి ధరించిన వారిని జూచిన... ఏనుగులు భయము నంద గలవు. అదే విధముగా... తెల్ల వాకుడు చెట్టు వేరును ధరించిన వారిని జూచిన... పులులునూ భయము నంద గలవు.

శ్లో॥ గృహీత్వా శుభే చ తారా అపా మార్గస్య మూలకం।
ధారయే ద్దక్షిణే హస్తే వృశ్చికానాం భయం నహి॥

శుభ ప్రదమైన ఏదేని నక్షత్రము నందు... ఉత్తరేణి వేరును గొని వచ్చి, పూజించిన పిదప... కుడి చేతికి ధరించిన యెడల... వృశ్చికము (తేలు) వలన బాధ లుండవు.

శ్లో॥ గుడ శ్రీవాస భల్లాత విడంగా త్రిఫలా యుతం।
లాక్షా రసాఽర్క పత్రం చ ధూపే మశక మత్కృణామ్॥
నాశయే న్నాత్ర సందేహః సర్ప మూషిక వృశ్చికామ్॥

బెల్లము, సాంబ్రాణి, నల్ల జీడిగింజలు, విడంగములు, ఉసిరి కాయలు, కరక్కాయలు, తాని కాయలు, లక్క, జిల్లేడాకులు వీటిని బాగా యెండించిన పిదప... చూర్ణమును గావించి, గృహము నందు ధూపము వేసిన యెడల... ఆ ఇంటి యందుండు- 'దోమలు, నల్లులు, ఎలుకలు, తేళ్ళు, పాములు' నశించ గలవు. అంతేగాక... పై ప్రకారము ప్రతిదినము ధూపము వేయు చుండిన... మరి ఎన్నడునూ ప్రవేశింప జాలవు.

శ్లో॥ గృహీత్వా పుష్య నక్షత్రే అమృతా మూలకం హరేత్।
తన్మూలం ధారయే త్కంఠే సర్ప బాధా భయం నహి॥

'పుష్యమీ నక్షత్రము' గల దినము నందు... తిప్ప తీగె యొక్క వేరును- విధ్యుక్తముగా గొని వచ్చి; ధూప, దీప, నైవేద్యము లొసంగి; మాలగా కూర్చి, కంఠము నందు ధరించిన యెడల... పాముల వలన- బాధలు గానీ, భయము గానీ యుండదు.

శ్లో॥ హరిద్రా మిశ్రితం మూత్రం పిబే త్సర్ప హతా శుభా॥

పాము కాటు నంది, విషము ఎక్కి ఉన్న వానిచేత... పసుపు కలిపిన నర మూత్రమును త్రాగించిన యెడల... సర్ప విషము నిర్వీర్యమై, శుభము చేకుఱ గలదు.

ఇతి శాంతిక విధి స్సమాప్తిః॥

ఏకాదశ పటలము
తంత్రాంగ విధానములు

ఈశ్వ రోవాచ :-

శ్లో॥ అతఃపరం ప్రవక్ష్యామి శ్రుణుధ్వం ముని సత్తమ।

తంత్రాణా మంగ భూతాని మంత్ర పూజా విధి స్తథా॥

ముని వరేణ్యు డైన దత్తాత్రేయునికి... ఈశ్వరుడు- తంత్రాంగ భూతము లైన- మంత్ర-పూజా-విధులను గురించి తెలియ జెప్ప చున్నాడు.

శ్లో॥ విధినా గ్రహణం పూర్వే ఓషధీనాం చ సర్వదా।

ఉపవాసం ఖనే ద్భూమిం ఉపచారం చ సంగ్రహమ్॥

మును ముందుగా... ఓషధులను, మూలికలను గ్రహించుటకు తగినట్టి- "ఉపవాసము, భూఖననము, పంచోపచారము, పరిగ్రహణము" లను విధుల దెలుపు చుండెను.

శ్లో॥ ఉక్త యోగాశ్చ పూర్వాహ్నే సంధ్యాయాం సూత్ర వేష్టనం।

దిగ్బంధనం తతః కుర్యాత్ ఉపవాస ఇహోచ్యతే॥

ఏ యోగము నందు ఏ ఓషధిని గ్రహించ వలె నన్నను... ఆ చెప్ప బడిన దినమునకు ముందు దినము- సాయంకాలము నందే... ఆ ఓషధి యొద్దకు వెళ్ళి, దానిని పవిత్ర జలములచే- పరిశుద్ధ మొనర్చి; పసుపు-కుంకుమలచే- అలంకరించి, ఈ క్రింది విధముగా అనుజ్ఞను కోర వలెను.

శ్లో॥ వృక్ష రాజ నమస్తేఽస్తు అభీష్ట వర దాయినీ।

అనుజ్ఞాం దేహిమే దత్తం అభీష్ట సిద్ధి కారణమ్॥

ఆ తరువాత... తొమ్మిది సూత్రముల (పోగుల) కలయిక గల- కార్పాస సూత్రము (దారము) నకు- పసుపును రాచి, ఆ ఓషధిని- బంధించుటకు... ఈ క్రింది దిగ్బంధన మంత్రము నుచ్చరించ వలెను.

మంత్రము: ఓం నమో భగవతీః వృక్షాశ్రితే శక్తి:॥ ఆం హ్రీం క్రోం॥ వర వరద సర్వ తేజో ఓజో బలై స్వహ॥ అస్య వృక్షే గ్లాం గ్లీం గ్లూం గ్లైం గ్లౌం గ్లః॥ స్తంభయ ఠః ఠః స్వాహా॥

(ఈ మంత్రమును- గురు ముఖముగా గ్రహించి, ముందుగా... పదివేల పర్యాయములు జపించి యుండ వలెను).

ఆ తరువాత... ఓషధి మీద నీటిని జల్లి, తన కుడి చేయిని (హస్తమును) దాని మీద నుంచి; ఈ క్రింది విధముగా నుచ్ఛరించి రావలెను.

శ్లో॥ యథా యథాహి కామ్యానాం తథా తథా చ వర్తితా।
అస్మ త్కార్య హితార్థాయ నిశ్చలా శంక రాజ్ఞయా॥

ఆ ఓషధికి- ప్రదక్షిణ-నమస్కారము లొనర్చి, గృహమునకు దిరిగివచ్చి, ఉపవాసము జేయ వలెను. ఈ ప్రకారముగా జేయునదే "ఉపవాసము"యను క్రమణము!

శ్లో॥ ఉక్త యోగం సమాసన్నే ప్రదక్షిణం త్రిభిః కృత్వా।
సంకల్పోచ్చార సహితం ఓషధీం చ ప్రణామయేత్॥
పశ్చాద్భూమిం ఖనేత్ ధీమాన్ మూలికా గ్రహణే న చ।
అన్యత్ర ప్రార్థయే ద్భూమిం గృహీత్వా ఓషధీం శుభామ్॥

'తంత్రము' నందు దెలుప బడిన యోగము- ప్రాప్తించిన కాలములో... ముందుగా... 'సంకల్పము'ను గావించి; పిమ్మట... ఆ 'వృక్షఓషధి'కి- మూడు పర్యాయములు- ప్రదక్షిణ-నమస్కారము లొనర్చి, ఆ 'ఓషధి' యొక్క మూలి కను గ్రహించే సమయములో... ఈ క్రింది విధముగా నుచ్ఛరింపుచూ భూమిని త్రవ్వ వలెను.

శ్లో॥ యేనాహః ఖనతే బ్రహ్మ తథా శక్ర సిద్ధాదయః॥
తథాహం ఖనతే దేవీ మంత్ర పూతేన పాణినా॥
మాతే పాతే మానిపాతే మాతే తేజోన్యథా భవేత్॥

చెట్టు మూలికను గాక... వేఱొక విధముగా ఓషధీ విశేషమును- గ్రహించ వలసి వచ్చి నప్పుడు... భూమిని- ఈ విధముగా ప్రార్థించ వలెను.

శ్లో॥ సర్వ సస్యాత్మకో భూమి వరాహేణ సముద్భవ।
త్వయైవా ఓషధీ మాతా అస్మత్కార్య కరీభవ॥

అటుపిమ్మట... ఏదేని మూలికను గానీ, 'ఓషధి విశేషము'లను గానీ గ్రహించుటకు ముందుగా... అర్ఘానిని పంచోపచారములచే పూజించ వలెను.

శ్లో॥ ధూపం దీపం చ నైవేద్యం హరిద్రా కుంకుమై ర్యుతం।
గంధ పుష్ప సమాయుక్తం ఉపచారా న్విధీయతే॥

'ఓషధీ' మూలికల మీద- ముందుగా... నీళ్ళను జల్లి; పిమ్మట.... పసుపు, కుంకుమ, గంధము, పుష్పములను- సమర్పించి; ధూపము, దీపముల- నిచ్చి; నైవేద్యమును- సమర్పించి, నమస్కరించిన పిమ్మట... దానిని ముందుగా- కుడి హస్తముతో తాకి, తరువాత... ఓషధిని ఎడమ చేతితో పట్టుకొని; కుడి చేతి నుపయోగించి, 'రెండు హస్తము'ల ద్వారా- దానిని గ్రహింపుచూ... ఈ క్రింది మంత్రమును జదువ వలెను.

మంత్రము: ఓం హ్రీం శ్రీం క్లీం అజితే। అపరాజితే స్వశక్తి వీర్య సమన్వితే॥ ఆం హ్రీం క్రోం క్లాం క్లీం క్లూం క్లైం క్లౌం క్లః॥ దివ్యౌషధీం వషట్ శీఘ్రం మమ వశ్యం కురు కురు స్వాహా॥

(ముందుగా... పది వేల పర్యాయములు జపించి యుండ వలెను.)

గ్రహించిన 'ఓషధి'ని- క్రింద నిడక... 'శిరము' మీద బెట్టు కొని, భూమికి తగలని విధముగా... భద్ర పఱచు కొని, ఆ 'ఓషధీ వృక్షము'నకు... ప్రదక్షిణ- నమస్కారముల నానర్చి, దానికి... పూర్వ దివము నందు గట్టిన 'సూత్రము'ను- విప్పుచూ... ఈ క్రింది విధముగా పఠించ వలెను.

శ్లో॥ గచ్ఛ గచ్ఛ మహా దేవీ గచ్ఛేతాం సర్వ జీవిషు।
ఇందు రూప్య మృతాసారా యథేచ్ఛం వర్తతే త్వయా॥

ఓషధీ విధి

శ్లో॥ అష్టాదశాంగుళం దీర్ఘం విస్తారం దశభిః స్మృతం।
అర్కాంగు శోన్నతం శుభ్రం ఖల్వం కృష్ణ శిలై ర్యుతమ్॥

ఆయా ఓషధులను - మర్దన గావించుటకు, నలుగగొట్టుటకు, చూర్ణము యొనర్చుటకు దగిన కల్వము - నల్ల జాతి తోటి తయారు చేయ బడి; లోపలి భాగములో... గొగ్గులు, గుంటలు లేనిదై; 'పద్దెనిమిది అంగుళము'ల పొడవును, 'పది అంగుళముల వెడల్పును, 'పన్నెండు అంగుళముల ఎత్తును కలిగి యుండ వలెను. దానికి తగిన విధముగా... అదే శిలతో 'మర్దనా శిల'ను కూడ చేయించ వలెను.

శ్లో॥ జితేంద్రియో సదాచారః వీతరాగ సుబుద్ధి మాన్।
మన మేవ మనుం జప్త్వా మర్దయే ద్యోషధీం క్రమః॥

ఆచార పరుడై, ఇంద్రియములను జయించి, రాగ-ద్వేషములను పాఱ ద్రోలిన బుద్ధి మంతు డైన మనుజుడు మాత్రమే... మనస్సునందు కర్మ పల్లవ మంత్రమును జపించుచూ... నిశ్చలుడై, క్రమము తప్పక ఓషధులను మర్దించ వలెను.

కర్మ పల్లవ మంత్రములు

1] వశ్య కర్మల యందు జపించ వలసినది :
వషట్ క్లీం క్లీం। వషట్ స్వాహా॥

2] ఆకర్షణ కర్మల యందు జపించ వలసినది :
వౌషట్ క్రోం క్రోం। వౌషట్ స్వాహా॥

3] స్తంభన కర్మల యందు జపించ వలసినది :
ఠం ఠః స్తంభయ స్తంభయ ఠం ఠః॥

4] విద్వేషణ కర్మల యందు జపించ వలసినది:
క్రీం క్రీం ఫట్ ఫట్। క్రీం క్రీం నమః॥

5] ఉచ్చాటన కర్మల యందు జపించ వలసినది :

హుం యం యం ఫట్। యం యం హుం ఓమ్॥

6] మారణ కర్మల యందు జపించ వలసినది :

రం రం ఖేం ఖేం హుం ఫట్।

ఖేం ఖేం రం రం హుం ఫట్ స్వాహా॥

7] శాంతి కర్మల యందు జపించ వలసినది :

శ్రీం హ్రీం క్లీం ఐం హ్రీం శ్రీం హ్రీం శ్రీం సౌః॥

ఆయా మూలికలు, ఓషధులను- చూర్ణించుటకును, మర్దించుటకును; పుటములు వేయుటకును, కాల్చుటకును; కవచముల యందు బెట్టుటకును; ఇంకను... ఇతర విధములుగా- వాటిని ఉపయోగించు చున్నప్పుడు... అది- ఏ యే కర్మల కొఱకు ఉద్దేశింప బడినదో... ఆయా కర్మలకు సంబంధించిన- పల్లవ మంత్రమును తన మనము నందు జపించుచూనే.... ఆ యా కార్యములను నిర్వర్తించ వలెను. శాస్త్ర వ్యతిరిక్త మైన ఆచరణ వలన... ఫలసిద్ధి యుండదు. ఈ పల్లవ మంత్రములను- 'గురు ముఖము'గా గ్రహించి, ముందుగా... 1008 మార్లు జపించి; సిద్ధుడై యుండ వలెను.

ఓషధి స్థానములు

శ్లో॥ నిర్జనేషు మహారణ్యే నదీనాం పర్వతాగ్రణీ।

సిద్ధ క్షేత్రే గుహా గర్భే ఓషధీ ఉత్తమా భవేత్॥

'జన సంచారము లేని ప్రదేశము'ల యందునూ, 'గొప్ప వైన అడవు'ల యందు, 'జీవ నదీ గర్భము'ల యందు, 'పర్వత పై భాగము'ల యందు; 'సిద్ధ పురుషులు, యోగులు' సంచరించు... భూముల యందు, 'గుహ'ల యొక్క... లోపలి భాగముల యందునూ గల 'ఓషధీ మూలిక'లు- 'ఉత్తమ'మై యుండి; శీఘ్రముగా ఫలితము నివ్వ గలవు.

శ్లో॥ దేవాలయే శ్మశానే చ వల్మీక ముఖ సంభవాః।

జీర్ణ స్థలే చ గేహే చ ఋష్యాశ్రమ సమీపగే।

కూప తటాక భిత్తిశ్చ మరు భూమిషు మధ్యమమ్॥

'దేవాలయము'ల యందు, శ్మశానముల యందు, పుట్టల పైన, పాడు పడిపోయిన స్థలములు, గృహములు మొదలగు వాని యందు; ఋషులు నివసించు... 'ఆశ్రమ ప్రాంతము'ల యందును; బావులు, దిగుడు బావులు, చెఱువులు, మొండిగోడల యందును; 'ఎడారి ప్రదేశము'ల యందును గల ఓషధులు- మధ్యమ మైనవి. ఇవి... వెను వెంటనే ఫలితముల నొసంగుటకు సమర్థవంత మైనవి కావు.

శ్లో॥ జనాకీర్ణే గృహే మార్గే మఠ సత్ర మండపయోః।
ఉద్యానే సస్య క్షేత్రే చ క్రూరాః చరతి దేశకే॥
సాగరే గ్రామ సంధిశ్చ పఙ్కజశ్చ పరిత్యజేత్॥

జనము దిరుగు స్థలముల యందు, గృహ ప్రాంగణముల యందు, మార్గమున కిరు ప్రక్కల యందు; మఠములు, సత్రములు, మంటపములు మున్నగు ఆవరణల యందు; ఉద్యానవనముల (పార్కుల) యందు, పంట చేల యందు; క్రూరమగు- మనుష్య లేద జంతు జాలములు దిరుగు తావుల యందు, 'సముద్రము' నందు, 'గ్రామ పొలి మేర'ల యందు; బురద యందు యున్న ఓషధులను- వదలి వేయ వలెను. అవి... ఏ విధమైన ఫలితములను కలిగింప జాలవు.

శ్లో॥ ఓషధీ ఏకశ్చ జాతా అన్యేషు బహవ స్థితాః।
సిద్ధౌషధీ మితిజ్ఞేయం న దృశ్యేత్ క్రోశ పంచకమ్॥

ఇతరము లైన అనేక ఓషధుల మధ్యలో... 'ఒకే ఒక్క ఓషధి' యుండి, ఎటు చూచిననూ... ఐదు క్రోసుల (పది మైళ్ళు) దూరములోన- అట్టి ఓషధి మరెక్కడను కనిపించక యున్నచో... అట్టి ఓషధి "సిద్ధ ఓషధి" యని తెలియ దగును. అనగా... ఆ 'ఓషధి' వలన- 'అతి శీఘ్రము'గా... నిర్దేశిత కార్యములు- సానుకూల పడ గలవు.

బదనిక లక్షణము

శ్లో॥ అన్య చిహ్నా ల్లతా చైవ చతుర్వింశతి సంధిషు।
సుకోమలం సదా గ్రాహ్యం శాఖా సంధి సముద్భవమ్॥

ఏ వృక్షమున కైనను... ఆ వృక్షము యొక్క- 'కొమ్మల సంధి' యందు (పంగయందు) బుట్టి నట్టిది; ఆ వృక్షము యొక్క- లక్షణములు గాక (రంగు, రుచి మొదలగునవి)... వేఱొక లక్షణములను గలిగి, తీగవలె నుండి, ఇరువది నాలుగు 'కణుపు'లతో కూడి, ప్రతి కణుపు నందునూ... ఒక 'ఆకు'ను గలిగి, 'కోమలము'గా నున్నట్టి దానిని... "బదనిక" యని యందురు. ఇట్టిది... శ్రేష్ఠమై యున్నది.

మూలికా లక్షణము

శ్లో॥ సుదీర్ఘం సుదృఢం చైవ ప్రాగుత్తర దిగ్వ్యాపినీ।
సంస్కారి త్వ్యగ్ర యుక్తా చ మూలికా తంత్ర శోభనా॥

ఏ 'ఓషధి' నుండి యైనను... గైకొన బడు 'మూలిక'- బాగుగా పొడవు, లావు గలిగి; 'తూర్పు, ఉత్తర' దిశలుగా ప్రాకి యుండి; సంస్కరించ బడినదై; 'అగ్రము (చివరి భాగము)' కలిగి యున్న దానిని గ్రహించి దెచ్చినచో... తంత్ర కర్మలు ఫలించ గలవు.

పత్ర లక్షణము

శ్లో॥ సాగ్రణీ రంధ్ర హీనా చ ఉచ్ఛిష్టా న తు కీటకాః।
కోమలం రస యుక్తానాం స్వీయ లక్షణ లక్షితమ్॥

తంత్ర యోగముల యందు నుపయోగించుటకై గొని రాబడు ఓషధీ పత్రములు (ఆకులు)- వాటి చివర భాగములను కలిగి యుండి, బెజ్జములు లేదా పురుగులు మొదలగు వాటిచే ఆస్వాదించబడక; అతి కోమలము గాను, రస యుక్తము గాను ఉండి; ఆ ఓషధికి చెప్పబడిన లక్షణము లన్నిటినీ కలిగి యుండుటే శ్రేష్ఠము!

బీజ లక్షణము

శ్లో॥ నోచ్ఛిష్టం కీర జాలానాం సుపక్వం ఫల సంయుతం।
భూమ్యాం న పతితే శ్రేష్ఠం యథా కాలశ్చ సంభవాః॥

రామ చిలుకలు మొదలగు పక్షుల చేత గ్రహించ బడక... బాగుగా పండి యున్న పండు నందు యుండునవి; వాటికి చెప్ప బడిన కాలము (ఋతువు) నందే సంభవించునవి నగు ఓషధీ బీజములను (గింజలను)- భూమి యందు రాలక మునుపే... వాటిని గ్రహించి, తెచ్చినచో... అవి- తంత్ర కర్మల యందు ఉపయోగార్హములై యుండ గలవు.

ఓషధీ ఉపయోగ విధి

శ్లో॥ పూర్వ సంకల్పితం గ్రాహ్యం ఓషధీ తస్య కర్మణి।
ఉపయోగా న నర్హాణి అన్యత్ర సర్వ కర్మసు॥

ముందుగా ఏక్రియ కొఱకు సంకల్పించబడి ఓషధిని గ్రహింతురో... ఆ 'ఓషధి'- అందు కొఱకే ఉపయోగ పడ గలదు. దానిని... 'వేఱొక కార్యము'నకు ఉపయోగించిన... అది ఫలించుట దుర్లభము! ఒక కర్మ కొఱకు గొనిరా బడిన ఓషధి- మరొక కర్మ కొఱకు అనర్హము!

షట్కర్మ ప్రయోగ నిషేధము

శ్లో॥ సమానా భగినీ మాతా భ్రాతృ జాయా గురుః సతీ।
సద్గుణాశ్చ య స్త్రీః పుంసాం స్వగురు ర్మాతృ పిత్రయోః॥

స్వధర్మ నిరతా శ్రేష్టాః వ్రత దీక్షా చ మిత్రమాః।
ధర్మ హీనో యది కార్యే న వశ్యే త్సర్వ మానవాః॥

తల్లి తోను, సోదరి తోడను సమాన మైన వారి యందు; తన సోదరుల భార్యల యందు; గురువు నందు, గురు పత్ని యందు; 'తల్లి-తండ్రు'ల యందు; 'మంచి గుణములు గల ఉత్తము'ల యందు, తన స్వధర్మములను- తప్పక పాటించు శ్రేష్ఠుల యందును, వ్రత-యజ్ఞాది దీక్షల యందున్న వారి యందు; ప్రాణ స్నేహితుల యందు, 'ధర్మ రహిత' మైన కార్యముల యందు- 'వశీకరణ తంత్రము'లను- ప్రయోగించ రాదు. అట్లు ప్రయోగించినచో... అవి ఫలించవు.

శ్లో॥ అకృత్యా ఉపలబ్ధాంశ్చ దేశ ద్రోహ స్తథై వ చ।
జీవ హింసా నిమిత్తే చాకర్షణ న తు సిద్ధయేత్॥

చేయకూడని పనులను చేయుట కొఱకు, 'దేశ ద్రోహాది క్రియాదుల'ను నెఱపుట కొఱకు, 'జీవ హింస' యొనర్చుట కొఱకు... ఏ వ్యక్తినీ- ఆకర్షించుట తగదు. అట్లు గావించిన... ఆ తంత్ర కర్మ సిద్ధించదు.

శ్లో॥ స్వార్థ యుక్తో నరో హీనో ఈర్ష్యా ద్వేష సమన్వితః।
ద్వేషణం న కరిష్యామి తత్ర తత్ర గుణేషు చ॥

'హీనతర మైన తలంపు'లను కలిగి గానీ, 'స్వార్థ ప్రయోజనము'ల కొఱకు గానీ, ఈర్ష్యా-ద్వేషము లాదిగ జనించుట వలన గానీ... ఎవ్వరి యందుననూ... 'విద్వేషణ కర్మ'ల నాచరింప రాదు. 'ధర్మ బద్ధ' మైన- మంచి పనులను నెఱ వేర్చుటకు మాత్రమే... విద్వేషణము సిద్ధింప గలదు.

శ్లో॥ ఏవం కృత్వా తథా మర్త్యే స్తంభనం న చ సిద్ధిదమ్॥

పై 'విద్వేషణ కర్మ'ల యందు- చెప్ప బడిన ప్రకారము గానే... ఎవడైనను... ధర్మ రహితముగా స్తంభన కర్మలను కూడ జరుప రాదు. జరిపినను అవి... ధర్మ వ్యతిరిక్త కార్యముల యందు సిద్ధింపవు.

శ్లో॥ స్వార్థమేకం కృతే కర్మ ధర్మ లుప్త ముచ్చాటనం।
రౌరవం నరకం తథ్యం నాన్యథా శంకరోదితమ్॥

స్వార్థమే ప్రధానము గాను, ధర్మ రహితము గాను... ఉచ్చాటన కర్మల నాచరించు వాడు... "రౌరవ మ"ను నరకమును పొంద గలడు. ఇది... శంకర వాక్యము! దీని కన్యథాత్వము లేదు.

శ్లో॥ ప్రాణాంతకో శత్రు శ్చైవ ధన మానాప హారిణః।
స్వదేశ శాంతి విచ్ఛిన్నో గో దేవ బ్రాహ్మణాపహా॥
నిధనాని చ తంత్రాణి కుర్యా దన్యత్ర వర్జయేత్॥

తన 'ప్రాణము'లను దీయ దలచిన 'శత్రువు' నందునూ మరియు తన ధనము'ను, 'మానము'ను హరించిన వారి యందునూ; తన దేశము యొక్క

శాంతి-సౌభాగ్యములను విచ్ఛిన్న మొనర్చు దేశద్రోహి యందునూ; గోవులకు, దేవతలకు, బ్రాహ్మణులకు నిత్యమును అపకార మొనర్చు వాని యందునూ మాత్రమే... మారణ కర్మలకు సంబంధించిన తంత్రముల నాచరించ వలెను. మిగిలినవారు అనగా... పైన పేర్కొనబడిన 'దోషము'లు గాక... ఇంకను ఎన్ని దోషము లున్నను... అట్టి వారి యందు- 'మారణ తంత్రము'ల నుపయోగించ రాదు.

శ్లో॥ గో దేవ ద్విజ ద్వేషీ చ ప్రజా హాని కరో నింద్యః।
విశ్వాస రహితో మర్త్యే న కుర్యా చ్ఛాంతికం బుధః॥

గోవులను, దేవతలను, ద్విజులను- ద్వేషించి; 'హాని' యొనర్చు వానికి; ప్రజలకు హానిని జేయు వానికి, ఇతరులచే (సంఘ పెద్దలచే)- నిందించ బడిన వానికి, విశ్వాసము లేని వానికీ- శాంతి కర్మలకు సంబంధించిన తంత్ర క్రియ లను బుద్ధి మంతులు నేర్పకూడదు.

తంత్రార్హత యందు స్త్రీ-పురుష భేదము

శ్లో॥ ఉక్త లక్షణ సంపన్నో పరోప హిత కాంక్షిణః।
మర్త్యే కుర్వీత తంత్రాణి లింగ భేదం వ జాయతే॥

'తంత్ర శాస్త్రము' నందు అర్హత కొఱకై చెప్ప బడిన- లక్షణములను కలిగి; ఇతరుల యొక్క 'హితము'ను, 'శ్రేయము'ను ఆకాంక్షించుచున్న స్త్రీలు గానీ, పురుషులు గానీ... ఈ తంత్ర కర్మలు నెఱపుటకు అర్హులై యున్నారు. ఇందు లింగ భేదము లేదు.

దత్తోవాచ :

శ్లో॥ మన్మనా ద్గుహితం తంత్ర మద్భక్తా ధర్మ చారిణః।
సద్య స్సిద్ధి ప్రదం విద్యా శంకరేణ చ భాషితమ్॥

తన శిష్యులకు దత్తాత్రేయుల వారు చెప్పు చున్నారు- "ధర్మము దప్పక ప్రజా హిత కాముకు లైన నా భక్తులకు... శ్రీ శంకరునిచే- స్వయముగా చెప్ప

బడిన... ఈ తంత్ర విద్య- నా మనస్సు నందు పదిల పఱుప బడినది, ఇప్పుడు బోధించ బడినది. ఇది... వెను వెంటనే ఫలితముల నివ్వ గలదు.

శ్లో॥ ఐహికేషు చ లోకేషు చతుర్వర్గ ఫల ప్రదా।

ఇహైన సాధితం విద్యా పరే నైవోఽ త్తమో గతిః॥

తాత్కాలికము లైన 'కోరిక'ల తోటి నిండి యున్న లోకముల యందు- "ధర్మార్థ-కామ-మోక్షము ల"నెడు పురుషార్థ చతుష్టయముల నొసంగ దగిన ఈ 'తంత్ర విద్య'... ఈ జీవితమునం దా యా 'కోరిక'లను- నెఱవేర్చుటే గాక... ధర్మబద్ధు లైన ఉత్తములకు- పర లోకమందు... 'ఉత్తమ మైన స్థితి'ని కూడ కలిగింప గలదు.

శ్లో॥ ఇత్యేతే కథితం శిష్యాః మయా నామ్నైవ విస్తరమ్॥

ఈ ప్రకారముగా దెలుప బడిన ఈ తంత్ర రహస్యము-

నా పేరున ఈ ప్రపంచము నందు మీచే విస్తరించ బడ గలదు.

ఇతి తంత్రాంగ విధి స్సమాప్తిః

ద్వాదశ పటలము
గ్రంథోప సంహారము

"దత్తాత్రేయ తంత్ర విద్య" యను ఈ చిఱు గ్రంథమునకు మూలము పరమేశ్వర ప్రోక్త మైన... "దత్త తంత్రమ్" అను సంస్కృత గ్రంథము! ఈ 'దత్త తంత్రము' నందు- అనేక 'విషయము'లు సూచించ బడినవి. అవి ఎల్లను... నేటి కాలమునకు- సాధనానుభవ శూన్యములై యుండుట వలన... అందలి 'ముఖ్య మైన కొన్ని విషయము'లను మాత్రమే విపులీకరించి; ఈ 'గ్రంథము' నందు సమ కూర్చబడ మైనది. అదియును గాక... 'దత్త దేవు'ని యొక్క శిష్యులు, వారి ప్రశిష్యులు- పరంపరాగతముగా... మూల గ్రంథమునం దనేక మార్పులు గావించి; సద్గురు దత్త భగవానుని పేరున- బహు గ్రంథములను వెలువరించి యున్నారు. ఈనాడు- 'దేవ నాగరము' నందున్న దత్త తంత్రము కూడ "అసలు

మూల గ్రంథ మేనా?" అను 'సంశయము' జనింపక మానదు. ఎందు వలన అనగా... అనేకములైన తంత్రాంగములు ఆ గ్రంథమునందు బోధించియు... వాటి 'వివరణ'లను దెలుప కుండుట- గమనార్హము...! అట్టి వానిలో... కొన్ని 'ముఖ్యాంశము'లను- 'పాఠకుల సౌలభ్యము'నకై... తత్ సమానమైన- ఇతర 'గ్రంథము'ల నుండిగ్రహించి, ఇందులో... సూచించ బడినవి. అట్టి యందున... 'ముఖ్యము'లుగా పరిగణించ బడు కొన్ని 'మంత్రము'లు- ఈ క్రిందన తెలుప బడు చున్నవి.

1] అధిష్ఠాన మంత్రము

ఇది... 'బహు రూపము'లతో యున్నది. ఒక్కొక్క 'ఓషధీ శక్తి'కి- ఒక్కొక్క విధ మైన మంత్రము కలదు. అవి అన్నియునూ "వ్రాయ వలె న"న్న... "గ్రంథ విస్తర మగుటయే గాక... పాఠకులకు (సాధకులకు) కడు శ్రమకరముగా నుండ గలద"ని దలంచి, 'సర్వ దేవతా సారూప్యత' గల 'సర్వోపరి మంత్రము'లను దెలుపు చున్నాము.

మంత్రము : ఓం ఆం హ్రీం క్రోం ఐం క్లీం సౌః శ్రీం గ్లౌం అనంత విశ్వామృత వర్షిణీ! హం యం రం వం లం ప్రకృతే ఓషధీ రూపిణీ, మహా మాయే ప్రసీద ప్రసీద ఓం సౌః క్లీం ఐం హ్రీం స్వాహా॥

2] ఉచ్చాటన మంత్రము

ఓం యం యం ధూం ధూం ప్రచండ వేగినీ మహా భైరవీ ప్రసన్నం కురు కురు। అత్ర ఓషధీస్థ సర్వ దుష్ట గ్రహాన్ శోషయ శోషయ। ఫట్ ఫట్ ఉచ్చాట యోచ్చాటయ। హ్రీం హ్రీం మమ రక్షాం దేహి దేహి। ధూం ధూం బ్రైం ఓం స్వాహా॥

3] దిగ్బంధన మంత్రము

ఓం హ్రీం ఠం ఠః జ్వలినీ జ్వలినీ। హ్రీం పీతాంబరీ దేవి। అత్రస్థ ఓషధీనాం సర్వ శక్తిం స్తంభయ స్తంభయ। హ్రీం ఠం ఠః స్వాహా॥

4] జీవికా మంత్రము

ఓం హ్రీం శ్రీం క్లీం సూర్య చంద్రోద్భవే సువర్చలే మహా శక్తి యం రం లం వం శం షం సం హం ళం క్షం అత్రస్థ ఓషధీనాం జీవ ఇహ జీవై స్పృహ సర్వ చైతన్యానాం వర్ధయ వర్ధయ। అం హ్రీం క్రోం ప్రకాశయ ప్రకాశయ సర్వ సత్వాన్నమః స్వాహా॥.

5] రక్షా మంత్రము

ఓం హ్రీం దుం జ్వల జ్వల ప్రజ్వల ప్రజ్వల క్లీం క్లీం మహా మాలినీ। లం లం సర్వ దిశాం బంధ బంధ। హ్రాం హ్రాం సర్వ దుర్నిమిత్త దుష్ట గ్రహోచ్చాటనం కురు కురు ఏహ్యేహి పరమేశ్వరీ। క్రాం క్రీం క్రూం మహా దుర్గే మమ సర్వత్ర సర్వతో రక్షణం కురు కురు। శ్రీం హ్రీం క్లీం పుత్రాః మే పాలయ। పాలయ। దుం హ్రీం హుం ఫట్ స్వాహా॥

షట్కర్మలకు ఋతు ధర్మము

వశ్య-మోహన కర్మలు-	వసంత ఋతువు నందు	ఫల ప్రదము
ఆకర్షణ కర్మలు-	గ్రీష్మ ఋతువు నందు	ఫల ప్రదము
విద్వేషణ కర్మలు-	వర్ష ఋతువు నందు	ఫల ప్రదము
స్తంభన కర్మలు-	శరదృతువు నందు	ఫల ప్రదము
ఉచ్చాటన కర్మలు-	హేమంత ఋతువు నందు	ఫల ప్రదము
మారణ కర్మలు-	శిశిర ఋతువు నందు	ఫల ప్రదము

శాంతిక-పౌష్టిక కర్మలు- యెల్ల వేళల యందునూ ఫలించగలవు.

జాగ్రత్తగా నుండ దగిన ఓషధులు

"భూతాంకుశము, శ్వేతార్కము, పిశాచ వల్లరి (పొర్లు గాదు), మరుల మాతంగి, నల్ల తుమ్మ, పెను మర్రి, వేప, దేవ తాళము, రావి, బ్రహ్మ జెముడు

బ్రహ్మదండి, కోల జెముడు, అత్తి, వెదురు, తెల్ల గలిజ, ఊడుగ, మద్ది, నల్లని తుమికి, జీడి, పలాశ, వావిలి, బిల్వ, జమ్మి, విష్ణు క్రాంత" యను ఓషధులు- కొన్నియోగములు సంభవించిన సమయము నందు... అత్యద్భుత మైన శక్తిని కలిగి యుండ గలవు. కావుననే... 'సాధకులు'- తగు జాగ రూకులై, ప్రవర్తించ వలెను. లేకున్న... ఇందు కొన్ని ఓషధులు- ప్రాణాపాయమును కూడ కలిగించ గలవు.

తంత్ర శాస్త్ర పారిభాషిక పదములు

పారిభాషిక పదము:	వివరణ:
తంత్రము	తెలుప బడిన విషయము
యోగము	కొన్నింటి కలయికచే ఏర్పడిన కాలము లేదా ఫలము
మేళనము	కలుపుట
పుటము	చుట్టూ పిడకలచే నేర్పఱచిన అగ్ని
భస్మము	అతి తెల్లని బూడిద
సిందూరము	కుంకుమ వలె నుండు పొడి
సముద్ర లవణము	వంటలలో వాడు కల్లు(రాతి) ఉప్పు
బదనిక	వృక్ష శాఖా సంధిలో జనించిన- వేఱొక లత
మూలము	చెట్టు యొక్క వేరు
పత్రములు	ఆకులు
సర్వాంగము	వేరులతో సహా చెట్టు మొత్తము
పంచాంగము	కాయ, పువ్వు, వేరు, బెరడు, ఆకు
తిలకము	బొట్టు
లేహ్యము	గుజ్జు
అంజనము	కాటుక
కవచము	కడియము లేదా తాయెత్తు (తావీజు)
కంకణము	ముంజేతికి ధరించు గాజు వంటిది

పారిభాషిక పదము :	వివరణ :
అంగుళీయకము	ఉంగరము
హారము	మెడలో ధరించు మాల వంటిది
సంధి	రెండు స్థానములు కలియు ప్రదేశము
బంధనము	కట్టుట, అతికించుట లేదా మూయుట
క్షీరము	పాలు
తైలము	నూనె లేదా నువ్వుల నూనె
బీజములు	విత్తులు (గింజలు)
గర్భము	మధ్య భాగము
ఖననము	త్రవ్వుట, పాతుట
పుత్తళి	బొమ్మ
గోత్రము-నామము	పూర్తి పేరు, వారి వంశ ఋషి
లిఖించు	వ్రాయుట
సేవించు	లోపలికి పుచ్చు కొనుట
సంకల్పము	తాను చేయ బోవు పనిని నిర్ధారించుట
సంగ్రహించుట	తీసి కొని వచ్చుట
విధ్యుక్తముగా	శాస్త్రము నందు చెప్పిన ప్రకారము
విహితము	అనువైన విధముగా
జితేంద్రియత్వము	శరీరావయములు, మనస్సు మొదలగు వానిని- తన అధీనమునం దుంచు కొనుట
మర్దనము	గుజ్జుగా నూఱుట లేదా రుబ్బుట
చూర్ణము గావించి	పిండివలె జేసి
కంఠము	మెడ
దక్షిణము	కుడి భాగము మరియు ఒక దిశ
వామము	ఎడమ భాగము
పార్శ్వము	ప్రక్కన
లలాటము	కను బొమల పై గల మధ్య ప్రదేశము
అమార్క యోగము	అమావాస్య-ఆది వారము

పారిభాషిక పదము :	వివరణ :
పుష్యార్క యోగము	పుష్యమీ నక్షత్రయుక్త ఆది వారము
హస్తార్క యోగము	హస్తా నక్షత్రయుక్త ఆది వారము
పర్వము	పండుగ, అమావాస్య
రాహు పర్వము	రాహు గ్రస్త మైన సూర్య గ్రహణము
ఉప రాగము	సూర్య-చంద్ర గ్రహణములు
అధి వాసము	ఒక రోజంతయు మూసి ఉంచుట
విమలీ కరణము లేదా మార్జన	కడుగుట
ప్రోక్షించుట	చల్లుట
అంగుష్ఠము	బొటన వ్రేలు
తర్జని	చూపుడు వ్రేలు
మధ్యమి	నడిమి వ్రేలు
అనామిక	ఉంగరము వ్రేలు
కనిష్ఠిక	చిటికెన వ్రేలు
కరతల కర పృష్ఠము	రెండు హస్తముల వెనుక భాగము
స్థిర చిత్తము	ఏకాగ్రత, చలించని మనస్సు
నిశీథి	అర్థరాత్రి
అగ్ని	నిప్పు లేదా మంట
సాంగ శీతలము	బాగా చల్ల బడుట
సాధ్య నామము	ఎవరి కొఱకు చేయబడునో వాని పేరు
సాధకుడు	చేయువాడు
సాధించుట	పనిని పూర్తి చేయుట
రక్తము	నెత్తురు
బలి	ఆహారము
మద్యము లేదా మధువు	తేనె, కల్లు (మత్తు పానీయము)
గూడు	పుల్లలచే ఏర్పఱచిన పక్షి నివాసము
రక్త వర్ణము	ఎఱుపు రంగు
ప్రేత వస్త్రము	శవమునకు కట్టిన గుడ్డ

పారిభాషిక పదము :	వివరణ :
చితా భస్మము	శవమును దహించిగా వచ్చిన బూడిద
ప్రేత కాష్ఠము	శవమును దహించగా మిగిలిన కట్టెలు లేదా పాడె యొక్క పుల్లలు
ప్రేతాగ్ని	శవము నుంచి దహించు మంట
శ్మశానము	శవములను దహించు ప్రదేశము
శ్మశానాగ్ని	శవ దహనానంతరము చితియందు గల నిప్పు
వాసన	గంధము, పనియం దేక ధ్యాస
అహో రాత్రము	ఒక పగలు-రాత్రి
దినము	24 గంటలు లేదా 60 ఘడియలు
ఏకీకృతము	ఒకటిగా చేసినది
వశ్యము	తన చెప్పు-చేతలయం దుంచుట
మోహనము	తనను జూచి భ్రమించుట లేదా తనయం దనురాగము గలుగుట
ఆకర్షణము	తన వద్దకు వచ్చుట
విద్వేషణము	పగగొని కలహించుట
స్తంభనము	కదలిక లేక నిలచి పోవుట
ఉచ్చాటనము	వెళ్ళి పోవుట
మారణము	చనిపోవుట-నశించుట
శాంతి	నివారణము
దృష్టి	చూపు వలన కలుగు దోషము
ఘోష	వాక్ వలన కలుగు దోషము
ప్రయోగము	విధానము మరియు శక్తిని పంపుట
అదృశ్యము	కనులకు కనిపించ కుండుట
పాదుకలు	పావ కోళ్ళు (చెప్పులు)
బాల గ్రహములు	పిల్లలను 12సం॥ వఱకు- పట్టి, పీడించు దుష్ట గ్రహములు

పారిభాషిక పదము :	వివరణ :
యంత్రాదులు	కార్యసాధనకు నియుక్తమైన వస్తు-పరికరములు
పూజించి	గంధ, పుష్ప, ధూప, దీప, నైవేద్యముల ద్వారా తృప్తి కలిగించుట
ప్రార్థించి	పొగడ బడుట
చతుర్వర్గములు లేదా చతుర్విధ పురుషార్థములు	1] శాస్త్ర విహిత మైన ధర్మాచరణము, 2] న్యాయార్జిత మైన ధనము, 3] ధర్మ వృద్ధికి వలయు కోరిక, 4] పర లోక మందలి ఉత్తమ గతి.

ఓషధులను పూజించు విధము

మమ సంకల్పిత కార్య శీఘ్ర ఫల సిద్ధ్యర్థం। యథోక్త విధినా అస్మత్పరి గృహీత................ (ఇచ్చట ఓషది పేరును చెప్ప వలెను.) దివ్యౌషధీ పూజాం కరిష్యే॥ (ఈ ప్రకారము... సంకల్పము చేసి, దీపారాధన గావించి; గణపతికిని, గురువునకు నమస్కరించి; ఆ పిమ్మట... ఈ క్రింది విధముగా... దత్తమంత్ర సంపుటితో ఆ యా ద్రవ్యములను ఓషధికి సమర్పించ వలయును.

ఓం హ్రీం పరబ్రహ్మణే నమః-	ధ్యానం సమర్పయామి
ఓం శ్రీం పరమాత్మనే నమః-	ఆవాహనం సమర్పయామి
ఓం క్లీం ఉత్పత్తి కారిణే నమః-	ఆసనం సమర్పయామి
ఓం అం స్థితి ప్రదాయ నమః-	పాద్యం సమర్పయామి
ఓం హ్రీం ప్రళయ కరాయ నమః-	అర్ఘ్యం సమర్పయామి
ఓం క్రోం బ్రహ్మ రూపాయ నమః-	ఆచమనీయం సమర్పయామి
ఓం ఐం హరి సదృశాయ నమః-	స్నానం సమర్పయామి

ఓం క్లీం హర మూర్తయే నమః-	వస్త్రం సమర్పయామి
ఓం సౌః త్రిగుణాత్మనే నమః-	యజ్ఞోపవీతం సమర్పయామి
ఓం సౌః సర్వకౌతుక ప్రదాయ నమః-	గంధం సమర్పయామి
ఓం క్లీం సర్వదర్శితాయ నమః-	పుష్పం సమర్పయామి
ఓం ఐం దత్తాత్రేయాయ నమః-	ధూపం సమర్పయామి
ఓం క్రోం హ్రీం అం తంత్ర సిద్ధాయ నమః-	దీపం సమర్పయామి
ఓం శ్రీం హ్రీం క్లీం సర్వ స్వతంత్రాయ నమః-	నైవేద్యం సమర్పయామి
ఓం క్లీం హ్రీం శ్రీం షట్కర్మ సాధనాయ నమః-	తాంబూలం సమర్పయామి
ఓం శ్రీం క్లీం హ్రీం మహా యోగినే నమః-	నీరాజనం సమర్పయామి
ఓం క్లీం స్త్రీం హ్రీం వషట్ కారాయ నమః-	మంత్ర పుష్పం సమర్పయామి
ఓం అం హ్రీం క్రోం వౌషట్ రూపాయ నమః-	ప్రదక్షిణం సమర్పయామి
ఓం క్రోం హ్రీం అం శంకర భక్తాయ నమః-	నమస్కారం సమర్పయామి

"అనేక మయా చరిత దత్త మంత్ర సంపుటి విధానేన ఓషధీ పూజనేన అస్య ఓషధీం బల వీర్య సిద్ధిరస్తు॥" (అని అక్షతలను, నీటిని-ఓషధిపై వదల వలయును.)

ఈ గ్రంథస్థ వి ... ౩ రూపముగా...
హైందవ సంస్కృతి-ఁ ... ంయ జెప్పుటయే
ప్రధానాంశముగా ప్ర ... నుః" అను గీతా
వాక్యము ననుసరించి ... ౦ దెచ్చు కొనక...
ఎవరి ధర్మముల య

ఇతి దత్తాత్రేయ తంత్ర విద్యాయాం సర్వం సమాప్తః॥

★ ★ ★ ★ ★

